# దూతలయొక్క సేవ [భాగము - I]

**I. <u>కంఠత వాక్యము</u>:**

**<u>కీర్తనలు 8:4-6 </u>:-** నీవు మనుష్యుని జ్ఞాపకము చేసికొనుటకును వాడేపాటివాడు ? నీవు నరపుత్రుని దర్శించుటకు వాడేపాటివాడు. దేవునికంటె వాడిని కొంచెము తక్కువవానిగా చేసియున్నావు, మహిమా ప్రభావములతో వానికి కిరీటము ధరింపజేసియున్నావు. నీ చేతి పనులమీద వానికి అధికారమిచ్చియున్నావు.

**II. <u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము</u>:**

1. దూతలయొక్క ప్రభుత్వములో ఎన్ని తరగతులున్నవి ? అవి ఏవి ?

   దూతలయొక్క ప్రభుత్వములో నాలుగు తరగతులున్నవి. అవేవనగా :-

   1. సింహాసనములు 2. ప్రభుత్వములు 3. ప్రధానులు 4. అధికారములు [కొలొస్స, 1:16]

2. దూతలు ఏవిధముగా సృష్టించబడిరి ?

   దూతలు తమ సంపూర్ణతలో సృష్టింపబడుటవలన, అంతకు మించిన ఎదుగుదల లేక ఘనతను పొందవలసిన ఆవశ్యకత వారికి లేకుండెను [సిలబస్]

3. దేవదూతలు తొంగి చూచుటకు ఆశతోయున్న మనుష్యుని కొరకు ఉంచబడిన గొప్ప రక్షణ ఏమి ?

   క్రీస్తుయొక్క సంపూర్ణతను పొందగలవాడైన మనుష్యుని యొక్క గొప్ప రక్షణను చూచుటకు దేవదూతలు ఆశతో తొంగి చూడగోరుచున్నారు. [I పేతురు 1:10-12]

4. దూతల మహిమకు, క్రొత్త నిబంధన పరిశుద్ధుల మహిమకు గల బేదములు వ్రాయుము ?

   [i] దూతల మహిమ బాహ్యమైనది.అతని మహిమ చేత భూమి ప్రకాశించెను [ప్రక 18:1].

   [ii] క్రొత్త నిబంధన పరిశుద్ధులు దూతల కంటే శ్రేష్టమైన అంతరంగ మహిమగలవాడై యున్నాడు. [కొలొస్స 1:27]

5. పరిశుధ గ్రంథములో మనము చూచుచున్న దూతల పేర్లను వ్రాయుము ?

   [i] కెరూబులు [ఆది 3:24; యెహే 28:14]

   [ii[ సెరాపులు [ యెషయా 6:2-7]

   [iii] గబ్రియేలు [దాని 8:16; 9:21-23]

[iv] మికాయేలు [దాని 10:13; యూదా 9]

6. కెరూబులను గురించి వ్రాయుము ?

**కెరూబులు** - వీరియొక్క పని కావలికాయుట.

[ఎ] దేవుడు నరుని ఏదోను తోటనుండి వెళ్లగొట్టినప్పుడు,ఏదోను తోట తూర్పు దిక్కున కెబుబులను, జీవ వృక్షమునకు పోవు మార్గమును కాచుటకు ఇటు అటు తిరుగుచున్న ఖడ్గజ్వాలను నిలువబెట్టెను [ఆది 3:24].

[బి] దేవుడు, వీరిని తనకు ప్రతిష్టింపబడిన, కాలుచున్న రాళ్లమధ్యను వుంచెను [యెహె 28:14].

7. సెరాపులను గురించి వ్రాయుము ?

**సెరాపులు** :- దేవుని సన్నిధిలో నిలిచియుండి ఆయనను మహిమ పరచుట వీరియొక్క పని. యెషయా, తాను అపవిత్రమైన పెదవులుగలవాడనని విలపించినప్పుడు, సెరాపులలో నోకడు బలిపీఠముమీదనుండి తీసిన నిప్పును అతని నోటికి తగిలించి అతనిని పవిత్రపరచెను [యెషయా 6:2-7].

8, గబ్రియేలు గురించి వ్రాయుము ?

**గబ్రియేలు** - ఇతడు దేవుని జనులకు సువర్తమానమును ప్రకటించి, దర్శన భావములను తెలియజేయుటకై నియమింపబడినవాడు. [దాని 8:16;9:21-23].

9. మిఖాయేలును గురించి వ్రాయుము ?

**మిఖాయేలు** - ఇతడు ప్రధాన దూతలలో ఒకడు. దేవుని జనుల కొరకు యుద్ధము చేయువాడు [దాని 10:13;

యూదా 9 ].

10. యెహోవా దూతలు ఎటువంటివారు ? వారు నెరవేర్చు కార్యములు ఏవి ?

యెహోవా దూతలు బలశూరులైయుండి, యెహోవా ఆజ్ఞకులోబడి ఆయన వాక్యము నెరవేర్చువారు [కీర్త 103:20].

11. మనలను గురించి దేవుని పధకము [సంకల్పము] ఏమి ?

మనము ఆయనతోపాటు నిత్యములో ఏలుబడి చేయవలెననునదే మనలను గూర్చిన దేవుని పధకమైయున్నది.[నీతిబోధ].

## III. <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u>:

1. దేవదూతలను గురించి సహజమైన కార్యములను వ్రాయుము ?

1. దూతలయొక్క ప్రభుత్వములో నాలుగు తరగతులున్నవి. అవేవనగా :-

1. సింహాసనములు 2. ప్రభుత్వములు 3. ప్రధానులు 4. అధికారములు [కొలొస్స, 1:16]

2. దూతలు తమ సంపూర్ణతలో సృష్టింపబడుటవలన, అంతకు మించిన ఎదుగుదల లేక ఘనతను పొందవలసిన ఆవశ్యకత వారికి లేకుండెను. అయినప్పటికిని, దేవదూతలకంటె కొంచెము తక్కువగా సృష్టింపబడిన మను ష్యుడు ఎదిగి, క్రీస్తుయొక్క సంపూర్ణతను పొందగలవాడైయున్నాడు. కాబట్టి, మనుష్యునికొరకు ఉంచబడిన ఈ గొప్ప రక్షణను దేవదూతలు తొంగిచూడగోరుచున్నారు [I పేతురు 1:10-12].

3. దూతలకు బాహ్యమైన మహిమ యున్నది. [ప్రక 18:1]

4. యెహోవా దూతలు బలశూరులైయుండి, యెహోవా ఆజ్ఞకులోబడి ఆయన వాక్యము నెరవేర్చువారు [కీర్త 103:20].

5. వారు దూతలుగా మన శరీర ప్రకారమైన నేత్రములకు కనబడకపోయినను, అనేక సందర్భములలో, మనుష్యరూపములో కనబడియున్నారు.[ఉదా : ఆది18:2, 22; 19: 1,5]

2. పాత నిబంధనలో మనము చూచు పలు విధములైన దూతల ఉద్యోగములు [లేక] పనులు వ్రాయుము ?

1. **కెరూబులు** - వీరియొక్క పని కావలికాయుట

[ఎ] దేవుడు నరుని ఏదోను తోటనుండి వెళ్లగొట్టినప్పుడు,ఏదోను తోట తూర్పు దిక్కున కెబూబులను, జీవ వృక్షమునకు పోవు మార్గమును కాచుటకు ఇటు అటు తిరుగుచున్న ఖడ్గజ్వాలను నిలువబెట్టెను [ఆది 3:24].

[బి] దేవుడు, వీరిని తనకు ప్రతిష్టింపబడిన, కాలుచున్న రాళ్లమధ్యను ఉంచెను [యెహె 28:14].

సెరాపులను గురించి వ్రాయుము ?

2. **సెరాపులు** :- దేవుని సన్నిధిలో నిలిచియుండి ఆయనను మహిమపరచుట వీరియొక్క పని. యెషయా, తాను అపవిత్రమైన పెదవులు గలవాడనని విలపించి నప్పుడు, సెరాపులలో నొకడు బలిపీఠముమీదనుండి తీసిన నిప్పును అతని నోటికి తగిలించి అతనిని పవిత్రపరచెను [యెషయా 6:2-7].

3. **గబ్రియేలు** - ఇతడు దేవుని జనులకు సువర్తమానమును ప్రకటించి, దర్శన భావములను తెలియజేయుటకై నియమింపబడినవాడు. [దాని 8:16;9:21-23].

. 4. **మిఖాయేలు** - ఇతడు ప్రధాన దూతలలో ఒకడు. దేవుని జనుల కొరకు యుద్ధము చేయువాడు [దాని 10:13; యూదా 9].

**IV. వివరించి వ్రాయుము:**

1. పాత నిబంధనలో దేవదూతలు దేవుని జనులకు పరిచర్యచేసిన కొన్ని సందర్భములు వ్రాయుము ?

1. అబ్రాహాము గుడరపు ద్వారమందు కూర్చునియున్నప్పుడు యెహోవాయు ఇద్దరు దూతలును అబ్రాహామును ఎదుర్కొని, అతనితో ఇస్సాకుయొక్క జననమును గూర్చి చెప్పిరి [ఆది 18:1-10]

2. ఇద్దరు దూతలు, లోతును ఎదుర్కొని, సొదొమ గొమొర్రాలు నశింపజేయబడినప్పుడు, అతనిని అతని కుటుంబమును ఆ నాశనములోనుండి కాపాడిరి. [ఆది, 19:1-16].

3. అబ్రాహాము తన కుమారుడైన ఇస్సాకును వధించుటకు కత్తి పట్టుకొనగా ఒక దూత అతనిని అడ్డగించెను. [అది. 22:10-12].

4. ఇశ్రాయేలీయులు ఐగుప్తునుండి కానానుకు చేసిన ప్రయాణములో, వారిని అరణ్యములో కాపాడుటకొరకు, కానానులోనికి వారిని నడిపించిటకొరకు ఒక దూత వారికి ముందుగా వెళ్లెను [నిర్గమ 14:19; 23:20,23].

5. ఒక దూత నిద్రించుచుండిన ఏలీయాను లేపి,అతనికి అప్పమును నీళ్లను ఇచ్చెను [I రాజులు 19:5-7]

6. సింహపు గుహలో పడద్రోయబడిన దానియేలును సింహములు ఏ హానియు చేయకుండ ఒక దూత వాటి నోళ్లు మూయించెను [దాని 6:22].

7. హిజ్కియా రాజుయొక్క దినములలో, అతనికి విరోధముగా యుద్ధము చేయుటకు వచిన అష్షూర్రీయులను ఒక దూత హతము చేసెను [II రాజు 19:35; II దిన 32:21].

**V. నీతిబోధ** :- దేవదూతలు దేవుని సన్నిధిలో నిలువబడువారుగాను అధిక శక్తియు మహిమగలవారుగాను యున్నను, వారు సేవకులైన ఆత్మలు మాత్రమే. మనుష్యుడైతే జగత్తు పునాది వేయబడక మునుపే దేవుని మస్సులో ఉండెను. మనము ఆయనతోపాటు నిత్యములో ఏలుబడి చేయవలెననునదే మనలను గూర్చిన దెవుని పధకము. కాబట్టి. దేవునియొక్క పధకము నెరవేర్చునట్లుగా మనలను మనమే దేవునికి అప్పగించుకొనవలెను.

- - - - - -

Standard - 10 పాఠము - 2

# దూతలయొక్క సేవ [భాగము II]

I. **<u>కంఠత వాక్యము</u>** :

**<u>మత్తయి.18: 10</u> :-** ఈ చిన్నవారిలో ఒకనినైనను తృణీకరింపకుండ చూచుకొనుడి. వీరి దూతలు, పరలోకమందున్న నా తండ్రి ముఖమును ఎల్లప్పుడు పరలోకమందు చూచుచుందురని మీతో చెప్పుచున్నాను.

**<u>హెబ్రీయులకు. 1:14</u>** :- వీరందరు రక్షణయను స్వాస్థ్యము పొందబోవువారికి పరిచారము చేయుటకై పంపబడిన సేవకులైన ఆత్మలు కారా ?

II. **<u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము</u>** :

1. క్రొత్త నిబంధనలో ఎవరి జననము గురించి దూత ముందుగా తెలియజేసెను ?

[i] ఒక దూత బాప్తీస్మమిచ్చు యోహానుయొక్క జననము గురించి ముందుగా తెలియజేసెను. [లూకా 1:11-15]

[ii] యేసుయొక్క జననము గురించి ఒక దూత ముందుగా తెలియజేసెను.[లూకా1:28-31]

2. యేసుక్రీస్తు లోకములో జీవించిన దినములయందు దూతలు ఆయనకు సేవచేసిన రెండు సందర్భములు వ్రాయుము ?

[i] యేసు తన నలువది దినములు ఉపవాసము ముగించినప్పుడు దేవదూతలు ఆయనకు పరిచర్యచేసిరి. [మత్తయి 4:2,11]

[ii] యేసు గెత్సెమనేలో ప్రార్థించినప్పుడు ఒక దూత ఆయనకు కనబడి ఆయనను బలపరచెను. [లూకా 22:41-43]

3. యేసుయొక్క సమాధిలో దూతలు పరిచర్య చేసిన మూడు సందర్భములు వ్రాయుము ?

[i] యేసుయొక్క సమాధి ద్వారమందున్న రాయిని ఒక దూత పొర్లించెను [మత్తయి 28:2]

[ii] యేసుయొక్క సమాధియొద్ద ఏడ్చుచున్న స్త్రీలకు, యేసుయొక్క పునరుత్థానమును గురించి ఒక దూత తెలియజేసెను [మత్తయి 28:5-7]

[iii] యేసుయొక్క సమాధిలో కూర్చుండిన ఇద్దరు దూతలు. మగ్దలేనే మరియతో మాటలాడిరి. [యోహాను 20:11-13]

4. యేసుక్రీసు దినములలో రోగులు స్వస్థపరచబడుటకు బెతెస్థ కోనేటి నీళ్లను కదిలించినది ఎవరు ? రోగులు స్వస్థపడుటకు ఏమి చేయవలెను ?

[i] ఒక దేవదూత.

[ii] మొదట ఎవరు దిగునో వాడు ఎట్టి వ్యాదిగలవాడైనను బాగుపడును. [యోహాను 5:4]

5. అపోస్తలుల దినములలో దూతలు దైవజనులకు పరిచర్యచేసిన రెండు సందర్భములను వ్రాయుము ?

[i] ఒక దూత పేతురును చెరసాలనుండి విడుదల చేసెను [అపొ 12:7-10].

[ii] ఒక దూత కొర్నేలికి కనబడి, అతడు చేయవలసివాటిని అతనికి బోధించెను [అపొ10:3-6,22]

6. దేవుని జనులు మరణించినప్పుడు దూతలు చేయు పరిచర్య ఏమి ?

దేవిని జనులు మరణించినప్పుడు, వారియొక్క ఆత్మలను దూతలు పరలోకమునకు తీసుకొనిపోవుదురు [లూకా 16:22].

7. ప్రధాన దూత శబ్ధముతో ప్రభువు దేని కొరకు వచ్చును ?

సంపూర్ణపరచబడిన తన పరిశుద్ధులను చేర్చుటకు ప్రభువు వచ్చునప్పుడు ప్రధాన దూత శబ్దముతో వచ్చును I దెస్స 4:16].

8. శ్రమల కాలము మధ్యలో దూతల యొక్క పని ఏమి ?

శ్రమల కాలము మధ్యలో, యేసు ఆకాశ మేఘరూఢుడుగా పత్యక్షమై, హతసాక్షులను పోగుచేయుటకు తన దూతలను పంపును [మత్తయి 24:30,31; ప్రక 14: 14-16].

9. సకల జనులు ఇనుప దండముతో ఏలుబడిచేయు మగ శిశువు సింహాసనమునకు ఎత్తబడిన తరువాత, దూతలు ఎవరితో యుద్ధము చేయుదురు ?

దూతలు ఘటసర్పముతోను వాని దూతలతోను యుద్ధము చేసి, వారిని ఓడించెదరు [ప్రక 12:7,8].

10. యుగసమాప్తియందు దూతల పని ఏమి ?

యుసమాప్తియందు దూతలు దుర్నీతిపరులను సమకూర్చి, వారిని అగ్ని గుండములో పడవేయుదురు [మత్తయి 13:40-42]

11. దేవుడు దూతలను సృష్టించినందుకు మనము ఎందులకు ఆయనకు కృతజ్ఞతగలవారముగా యుండవలెను ?

మనుష్యునిపట్ల దేవుడు చూపిన ప్రేమ ఎంతో గొప్పదిగా యుండుట వలన, ఆయన అతనిని సృష్టించుటకు ముందుగానే. ఇతరమైన వాటినన్నిటిని, దూతలనుకూడ సృష్టించి, దూతలను అతనికి సేవకులైన ఆత్మలుగా యిచ్చెను. అతని మార్గము లన్నిటిలో అతనిని కావలి కాయుటకును, సమస్తమైన కీడులనుండి అతనిని కాపాడుటకును, వారు దేవుని యొద్ద ఆజ్ఞను పొందిరి. కాబట్టి మనము  దేవినికి కృతజ్ఞాతగల వారముగా యుండవలెను.

## III. <u>వివరించి వ్రాయుము</u>:

1. క్రొత్త నిబంధనలో దేవదూతలు పరిచర్య చేసిన సందర్భములను, ప్రభుయొక్క రెండవ రాకడలోను, యుగ సమాప్తియందును దూతలు చేయబోవు పరిచర్యలను వాక్యాధారముతో వ్రాయుము ?

1. ఒక   దూత బాప్తీస్మమిచ్చు యోహానుయొక్క జననము గురించి ముందుగా తెలియజేసెను. [లూకా 1:11-15]
2. యేసుయొక్క    జననము గురించి ఒక దూత ముందుగా తెలియజేసెను .[లూకా1:28-31]
3. యేసు   తన నలువది దినములు ఊపవాసము ముగించినప్పుడు దేవదూతలు ఆయనకు పరిచర్యచేసిరి. [మత్తయి 4:2,11]
4. యేసు   గెత్సెమనేలో ప్రార్థించినప్పుడు ఒక దూత ఆయనకు కనబడి ఆయనను బలపరచెను. [లూకా 22:41-43]
5. యేసుయొక్క   సమాధి ద్వారమందున్న రాయిని ఒక దూత పొర్లించెను [మత్త 28:2]
6. యేసుయొక్క సమాధియొద్ద ఏడ్చుచున్న స్త్రీలకు, యేసుయొక్క పునరుత్థానమును గురించి ఒక దూత తెలియజేసెను [మత్తయి 28:5-7]
7. యేసుయొక్క   సమాధిలో కూర్చుండిన ఇద్దరు దూతలు. మగ్దలేనే మరియతో మాటలాడిరి. [యోహాను 20:11-13]
8. రోగులు   స్వ్థపరచబడుటకు ఒక దేవదూత సహాయము చేసెను [యోహాను 5:2-4]
9. ఒక   దూత పేతురును చెరసాలనుండి విడుదల చేసెను [అపొ 12:7-10].

10. ఒక దూత కొర్నేలికి కనబడి, అతడు చేయవలసివాటిని అతనికి బోధించెను [అపొ10:3-6,22]

11. దేవుని జనులు మరణించినప్పుడు, వారియొక్క ఆత్మలను దూతలు పరలోకమునకు తీసుకొనిపోవుదురు [లూకా 16:22].

12. సంపూర్ణపరచబడిన తన పరిశుద్ధులను చేర్చుటకు ప్రభువు వచ్చునప్పుడు ప్రధాన దూత శబ్దముతో వచ్చును [I దెస్స 4:16].

13 . శ్రమల కాలము మధ్యలో, యేసు ఆకాశ మేఘరూఢుడుగా పత్యక్షమై, హతసాక్షులను పోగుచేయుటకు తన దూతలను పంపును [మత్తయి 24:30,31; ప్రక 14: 14-16].

14. దూతలు ఘటసర్పముతోను వాని దూతలతోను యుద్ధము చేసి, వారిని ఓడించెదరు [ప్రక 12:7,8].

15. యుగసమాప్తియందు దూతలు దుర్నీతిపరులను సమకూర్చి, వారిని అగ్ని గుండములో పడవేయుదురు [మత్తయి 13:40-42]

**IV.** **<u>నీతిబోధ</u>**::- మనుష్యునిపట్ల దేవుడు చూపిన ప్రేమ ఎంతో గొప్పదిగా యుండుట వలన, ఆయన అతనిని సృష్టించుటకు ముందుగానే. ఇతరమైన వాటినన్నిటిని, దూతలనుకూడ సృష్టించి, దూతలను అతనికి సేవకులైన ఆత్మలుగా యిచ్చెను. అతని మార్గము లన్నిటిలో అతనిని కావలి కాయుటకును, సమస్తమైన కీడులనుండి అతనిని కాపాడుటకును, వారు దేవునియొద్ద ఆజ్ఞను పొందిరి. కాబట్టి మనము దేవినికి కృతజ్ఞాతగల వారముగా యుండవలెను.

- - - - -

Standard - 10 పాఠము - 3

## కాలములు [భాగము - I]

**I.** **<u>కంఠత వాక్యము</u> :**

**<u>II తిమోతి 1:9</u>** :- మన క్రియలనుబట్టి కాక తన స్వకీయ సంకల్పమునుబట్టియు, అనాదికాల మునసే యేసుక్రీస్తునందు మనకు అనుగ్రహింపబడినదియు, క్రీస్తు యేసను మన రక్షకుని ప్రత్యక్షత వలన బయలుపరచబడినదియునైన తన కృపను బట్టియు , మనలను రక్షించి పరిశుద్ధమైన పిలుపుతో అయన మనలను పిలిచెను.

**II.** **<u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము"</u>**

1. కాలములు ఎన్ని ? అవి ఏవి ?

ఏడు కాలములు గలవు:-

[i] మునుపటి నిత్యము

[ii] దూతల కాలము

[iii] అమాయకత్వపు కాలము

[iv] పూర్వ కాలమందున్న లోకము

[v] ప్రస్తుత దుష్టయుగము

[vi] రాబోవు యుగము లేక వెయ్యి సంవత్సరముల పరిపాలన

[vii] కడపటి నిత్యము

2. మునుపటి నిత్యము అనగా ఏమి ?

మునుపటి నిత్యము అనునది, ఏదియు సృష్టింపబడుటకు ముందు, **తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మ** త్రిత్వదేవుడుగా యుండిన కాలము [కీర్త 90:2].

3. దేవునిని మనము నిత్య దేవుడని ఎందుకు చెప్పుచున్నాము ?

తండ్రి, కుమారుడు మరియు పరిశుద్ధాత్మ సృష్టింపబడనివారు వారు మునుపటి నిత్యమునుండి కడపటి నిత్యము వరకు నిరంతరము నిలిచియున్నారు. అందువలననే దేవుని గురించి నిత్య దేవుడని మనము చెప్పుచున్నాము.

4. త్రిత్వము దేవుడు ఎవరు ? వివరించుము ?

దేవుడు ఒక్కడే అయినప్పటికిని, ఆయన మూడు వ్యక్తిత్వముగలవాడు. వారొక్కొక్కరు ప్రత్యేకముగా క్రియచేయగలవారై యున్నారు, వారు నిత్యమైన వారు. వారు సృష్టింపబడనివారు. అందువలననే, దేవుని నిత్యదేవుడని మనము పిలుచుచున్నాము..

దేవుడు ఎటువంటివాడు ?

దేవుడు సర్వ శక్తిమంతుడు, సర్వవ్యాపి, సర్వ జ్ఞాని, దేవుడు పరిశుద్ధుడు, ఆయన ప్రేమాస్వరూపి, ఆయన తనలో తాను జీవము కలిగియున్నారు. [సిలబస్].

6. తండ్రి నిత్యమైనవాడు అనుటకు వాక్యాధారము చూపుము ?

[i] ఆదికాండము 21:33. [ii]. ద్వితియోపదేశకాండము. 33:27. [iii] కీర్తనలు 90:2, 106:48. [iv] యెషయా 40:28].

7. కుమారుడు నిత్యమైనవాడు అనుటకు కొన్ని వాక్యాధారము లిమ్ము ?

[i] I యోహాను 1:1. [ii]. కొలొస్సయులకు 1:15-18.

8.	పరిశుద్ధాత్మ [మెల్కీసెదెకు] నిత్యమైన వాడు అనుటకు రెండు వాక్యాధారములు వ్రాయుము ?

[i]. హెబ్రీయులకు 7:1-3. [ii] హెబ్రీయులకు 9:14.

9.	సర్వ సృష్టికి ఆదిసంభూతుడైనవాడు ఎవరు ? వాక్యాధారమిమ్ము ?

సర్వసృష్టికి ఆదిసంభూతుడైనవాడు కుమారుడు [కొలొస్స 1:15]

10.	దేవుని వాక్యము అను నామము ఎవరికి పెట్టబడుచున్నది? వాక్యాధారమిమ్ము ?

దేవుని వాక్యము అను నామము ప్రభువైన యేసుక్రీస్తుకు పెట్టబడుచున్నది. [ప్రక 19:3]

11.	మనలను సర్వసత్యములోనికి నడిపించి, పరిశుద్ధపరచువాడు ఎవరు ?

పరిశుద్ధాత్మ మనలను సర్వ సత్యములోనికి నడిపించి, మనలను పరిశుద్ధ పరచుచున్నాడు. [యోహా 16:13; II దెస్స 2:13]

12.	సంబవింపబోవు సంగతులను మనకు తెలియజేయువాడు ఎవరు ? వాక్యాధారమిమ్ము ?

పరిశుద్ధాత్మ సంబవింపబోవు సంగతులను మనకు తెలియజేయును. [యోహా 16:13]

13.	మనుష్యుని రక్షణ దేవుని చేత ఎప్పుడు తీర్మానించబడెను ? వాక్యాధారమిమ్ము ?

మనుష్యుడు సృష్టింపబడుటకు ముందుగానే, మునుపటి నిత్యములోనే మనుష్యుని యొక్క రక్షణ దేవునిచేత తీర్మాణించబడెను. [ఎఫేసీ 1:4-6]

14.	మనుష్యుని రక్షణకొరకు కుమారుడు ఎప్పుడు నియమింపబడెను ?ఎప్పుడు ప్రత్యక్షపరచ బడెను ? వాక్యాధారమిమ్ము ?

జగత్తు పునాది వేయబడక మునుపే, కుమారుడు మనుష్యుని రక్షణకొరకు ముందుగానే నియమింపబడెను. ఈ కడవరి కాలమందు ఆయన మన కొరకు ప్రత్యక్షపరచబడెను. [I పేతురు 1:20,21]

15.	వేటిని మనము గ్రహించి, నిత్య సంతోషముకొరకు మనలను సిద్ధపరచుకొనవలెను ?
మనుష్యునియొక్క జీవము అమూల్యమైనదియు, అక్షయమైనదియునై యున్నది. .నిత్య సంతోషము లేక నిత్య శిక్ష అను ఈ రెండింటిలో, ఏదైన ఒకదానిలో మనుష్యుడు ప్రవేశించును. దేవుడు మనుష్యుని ప్రేమించి అతనికొరకు నిత్యరక్షణ నియమించెను. మనము దీనిని గ్రహించి నిత్య సంతోషముకొరకు మనలను మనమే సిద్ధపరచుకొనవలెను. [నీతిబోధ]

## III. క్లుప్తముగా జవాబులు వ్రాయుము:

1 తండ్రియొక్క గుణములు ఏవి ? ఆయనను గురించి నీవు ఎరిగిన వాటిని వాక్యాధారముతో వ్రాయుము ?

1. ఆయన తన్నుతాను బయలుపరచుటకై సమస్తమును సృష్టించెను, ఆయన సృష్టియావత్తుకు తండ్రియై యున్నాడు [రోమా 1:20; హెబ్రీ 2:10]
2. ఆయన జీవపు ఊటయై యున్నాడు [కీర్తనలు 36:9].
3. ఆయన సమస్త మేలులకు ఊటయై యున్నాడు [యాకోబు 1:10]
4. ఆయన మార్పులేనివాడు [మలాకీ 3:6]
5. ఆయన నీతిపరుడు యథార్థవంతుడు [ద్వితి 32:4].

2. కుమారునియొక్క గుణములు ఏవి ? వాక్యాధారముతో వ్రాయుము ?

1. ఆయన దేవుని వాక్యమని పిలువబడిచున్నాడు. ఆయన ద్వారా సర్వమును సృష్టింపబడెను. [యోహా1:1,3; కొలొ 1:16].
2. ఆయన తనను సంపూర్ణముగా తండ్రికి అప్పగించుకొని అన్నిటిలోను ఆయనకు విధేయుడయ్యెను [హెబ్రీ 10:7; ఫిలిప్పీ 2:8].
3. ఆయన తండ్రి తత్వముయొక్క మూర్తిమంతమై యున్నాడు [హెబ్రీ 1:3,4]
4. ఆయన నిన్న, నేడు యుగయుగములకు ఒక్కటేరీతిగా యున్నాడు [హెబ్రీ 13:8].
5. ఆయన సర్వసృష్టికి ఆదిసంభూతుడైయున్నాడు [కొలొస్స 1:15].

3. పరిశుద్ధాత్మయొక్క గుణములు ఏవి ? వాక్యాధారముతో వ్రాయుము ?

1. ఆయన తండ్రి, కుమారుని యొక్క అదే సృష్టించు శక్తిగలవాడు [ఆది 1:26].
2. ఆయన మహోన్నతుడగు దేవుని కుమారుడు. ఆయన జీవిత కాలమునకు ఆదియైనను, జీవమునకు అంతమైనను లేనివాడు [హెబ్రీ 7:1-3]
3. యేసు ప్రభువు పరలోకమునకు ఆరోహణమైన పిమ్మట ఆయన ఆదరణకర్తగా పంపించబడిరి [యోహా 14:16;అపొ2:33]
4. ఆయన మనలను సర్వ సత్యములోనికి నడిపించి, మనలను పరిశుద్ధపరచుచున్నాడు. [యోహా 16:13; IIదెస్స 2:13]
5. ఆయన సంబవింపబోవు సంగతులను మనకు తెలియజేయును. [యోహా 16:13]

**IV. <u>నీతిబోధ</u>** :- మనుష్యునియొక్క జీవము అమూల్యమైనదియు, అక్షయమైనదియునై యున్నది. .నిత్య సంతోషము లేక నిత్య శిక్ష అను ఈ రెండింటిలో, ఏదైన ఒకదానిలో మనుష్యుడు ప్రవేశించును.

దేవుడు మనుష్యుని ప్రేమించి అతని కొరకు నిత్యరక్షణను నియమించెను. మనము దీనిని గ్రహించి నిత్య సంతోషముకొరకు మనలను మన్మే సిద్ధపరచుకొనవలెను. [నీతిబోధ]

- - - - -

Standard - 10 పాఠము - 4

## కాలములు [భాగము - II]

**I.** **కంఠత వాక్యము:** **కీర్తనలు, 103:20 :-** యెహోవా దూతలారా, ఆయన ఆజ్ఞకులోబడి ఆయన వాక్యము నెరవేర్చు బలశూరులారా, ఆయనను సన్నుతించుడి.

**II.** **ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము:**

1. సేవకులైన ఆత్మలుగా ఉండువారు ఎవరు ? వీరు ఎవరికి సేవ చేయుటకు నియమింపబడిరి ?

తాము శోధింపబడునప్పుడు నమ్మకస్థులుగాను, జయించినవారుగాను ఉండిన దూతలు సేవకులైన ఆత్మలుగా యున్నారు.వీరు రక్షణయను స్వాస్థ్యము పొందబోవు మనుష్యునికి సేవ చేయుటకు నియమింపబడిరి.

2. భూమి ఎందుకు నిరాకారముగాను శూన్యముగాను ఆయెను ?

దేవుడు మనుష్యుని సృష్టించి అతనిని భూమిమీద ఉంచుటకు ముందుగా దూతలు శోధనకాలము కొరకు భూమిమీద ఉంచబడిరి [యెహె 28:13].. ఈ శోధన కాలములో పడి పోయిన దూతలు దయ్యములుగా మారిరి. అందువలననే భూమి నిరాకారముగాను శూన్యముగాను ఆయెను.

3. దేవుడు మనుష్యుని ఎచ్చట, ఏవిధముగా సృష్టించెను ?

దూతలు పడిపోవుటవలన, నిరాకారముగాను శూన్యముగాను మారిన భూమిని దేవుడు నూతనపరచెను. ఈ భూమిలో దేవుడు మనుష్యుని తమ స్వరూపమందు తమ పోలిక చొప్పున సృష్టించెను. [ఆది 1:26].

4. అమాయకత్వపు కాలమని పిలువబడునది ఏది ?

మనుష్యుడు సృష్టింపబడిన కాలము మొదలుకొని, అతని అవిధేయత వలన అతడు పడిపోయిన వరకు గల కాలము అమాయకత్వపు కాలమని పిలువబడుచున్నది. [సిలబస్]

5. మనుష్యుని గురించి దేవుని యొక్క ఉద్దేశమేమి ?

మనుష్యుడు జీవ వృక్షఫలమును తిని జీవములో ఎదుగవలెననునది దేవుని ఉద్ధేశమై యుండెను.[సిలబస్]

6. భూమి దేనివలన శాపమునకు లోనయ్యెను ? [లేక] సాతాను ఎప్పుడు ఈ లోకాధికారి ఆయెను ?

దేవుడు నరుని యధార్ధవంతునిగా పుట్టించెను. అయితే అతడు నిషేధింపబడిన ఫలమును తినినప్పుడు, దేవుని సమస్త ఆశీర్వాదములను, అతడు పొందవలసిన సంపూర్ణ తను పోగొట్టుకొనెను. భూమి కూడ శాపమునకు లోనయ్యెను. సాతాను ఈ లోకాధికారి యాయెను [ఆది 3:17,19].

7. మనము ఎందుకు విధేయతగల బిడ్డలవలె నడచుకొనవలెను ?

పాపము చేసిన దూతలను, తన అవిధేయతా క్రియ నిమిత్తము పాపము చేసిన మొదటి మనుష్యుడైన ఆదామును దేవుడు విడిచిపెట్టినయెడల, సంపూర్ణతనుగూర్చిన ఉన్నతమైన ఉపదేశములను పొందియున్న మనము ఇంత గొప్ప రక్షణను మనము నిర్లక్ష్యము చేసినయెడల, తప్పించుకొనుటకు మనకును మార్గమే యుండదు. కాబట్టి, మనము విధేయతగల బిడ్డలవలే నడుచుకొనవెలెను.

## III. <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u>:

1. దూతలు ఎందుకు ఏవిధముగా సృష్టించబడిరి ?

మనుష్యుడు సృష్టింపబడుటకు చాలా కాలమునకు ముందే దేవుడు దూతలను సృష్టించెను. దూతలు పూర్ణజ్ఞానము గలవారుగాను, పూర్ణసౌందర్యముగలవారుగాను సృష్టించబడిరి [యెహె 28:12]. భూమిమీద నివసించి, రక్షణయను స్వాస్థ్యము పొందబోవు మనుష్యునికి సేవకులైన ఆత్మలుగా ఉండుటకు వారు సృష్టింపబడిరి. అందువలననే భూమికి పునాదులు వేసెనప్పుడు దూతలు ఆనందించిరి [యోబు 38:4 - 7].

2. దూతలు ఏవిధముగా సాతానుగా మారినది వాక్యాధారముతో వ్రాయుము ?

దేవుడు మనుష్యుని సృష్టించి అతనిని భూమిమీద ఉంచుటకు ముందుగా దూతలు శోధనకాలముకొరకు భూమిమీద ఉంచబడిరి [యెహె 28:13]. ఆ కాలమున , కొందరు దూతలు తమ సౌందర్యమువలన గర్వించి పడిపోయిరి. మరియొక గుంపువారు దేవుడు వారికిచ్చిన వాటన్నిటి నిమిత్తము హెచ్చించుకొనిరి. అందువలన, వారుకూడ పడిపోయిరి. పడిపోయిన దూతలు దయ్యములుగా మారిరి [యెహె 28:12 - 17; యెషయా 14:12-15].

అందువలననే భూమి నిరాకారముగాను శూన్యముగాను ఆయెను.

3 దూతలు పడిపోవుట వలన నిరాకారముగాను శూన్యముగాను మారిన భూమి ఎప్పుడు ఆశీర్వధింపబడిన భూమిగా మారెను ?ఎంత కాలము వరకు ఆశీర్వధింపబడెను ?

హవ్వ, ఆదాముయొక్క ప్రక్కటెముకతో కలుగజేయబడి, అతనికి సాటియైన సహాయముగా [భార్యగా] ఇవ్వబడెను. వారు దేవుని సన్నిధిని సంతోషముగా అనుభవించి, ఆయనతో సహవాసముగలవారుగా యుండిరి. భూమిమీద ఎటువంటి శాపమైనను, కీడైనను కనబడలేదు. అక్కడ గచ్చపొదలును, బలురక్కసి చెట్లునులేకుండెను. దేవుడు తోటలో సంచరించి వారితో సంభాషించెను.దేవునికిని మనుష్యునికిని, మనుష్యునికిని మనిష్యునికిని,
మనుష్యునికిని మృగములకును, మృగమునకును మృగమునకును మధ్య సంపూర్ణసమాదానము ఉండెను. ఈ విధముగా భూమి ఆశీర్వధింపబడినదిగా యుండెను.

మనుష్యుడు దేవుని మాటలకు అవిధేయత చూపి, నిషేధించిన ఫలమును భుజించినందున, దేవుడిచ్చిన సకల ఆశీర్వాదములను పోగొట్టుకొనెను. ఆశీర్వధింపబడిన భూమి అది మొదలుకొని శాపమునకు లోనాయెను [ఆది 3:17 - 19].

**IV. <u>వివరించి వ్రాయుము:</u>**

1. దూతల కాలమును గురించి వ్రాయుము: ?
    1. ఆదియందు దేవుడు ఆకాశమును, దూతలతో సహ అందులోయున్న సమస్తమును సృజించెను.ఇది మనుష్యుడు సృష్టింపబడుటకు చాలా కాలమునకు ముందే దేవుడు దూతలను సృష్టించెను.
    2. దూతలు పూర్ణజ్ఞానము గలవారుగాను, పూర్ణసౌందర్యముగలవారుగాను సృష్టించ బడిరి [యెహె 28:12].
    3: భూమిమీద నివసించి, రక్షణయను స్వాస్థ్యముపొందబోవు మనుష్యునికి సేవకులైన ఆత్మలుగా ఉండుటకు వారు సృష్టింపబడిరి. అందువలననే భూమికి పుణాదులు వేసెనప్పుడు దూతలు ఆనందించిరి [యోబు 38:4 - 7].
    4. దేవుడు మనుష్యని సృష్టించి అతనిని భూమిమీద ఉంచుటకు ముందుగా దూతలు శోధనకాలముకొరకు భూమిమీద ఉంచబడిరి [యెహె 28:13]. ఆ కాలమున కొందరు దూతలు తమ సౌందర్యమువలన గర్వించి పడిపోయిరి. మరియొక గుంపు వారు దేవుడు వారికిచ్చిన వాటన్నిటి నిమిత్తము హెచ్చించుకొనిరి. అందువన,

వారుకూడ పడిపోయిరి. పడిపోయిన దూతలు దయ్యములుగా మారిరి [యెహె 28:12 - 17; యెషయా 14:12-15]. అందువలననే భూమి నిరాకారముగాను శూన్యముగాను ఆయెను

5. తరువాత దేవుడు భూమిని నూతనపరచి, మనుష్యుని సృష్టించి, అతని ఏదేను తోటలో ఉంచెను.

6. తాము శోధింపబడినప్పుడు నమ్మకస్తులుగాను జయించినవారుగాను ఉండిన దూతలు, రక్షణయను స్వాస్థ్యము పొందబోవువారికి సేవకులైన ఆత్మలుగా కొనసాగుచున్నారు.

V. <u>వివరముగాను తేటగాను జవాబులు వ్రాయుము</u>:

1, అమాయకత్వపు కాలమును గురించి వ్రాయుము

1. మనుష్యుడు సృష్టింపబడిన కాలము మొదలుకొని, అతని అవిధేయతవలన అతడు పడిపోయినవరకు గల కాలము అమాయకత్వపు కాలమని పిలువబడుచున్నది..

2. దూతలు పడిపోవుటవలన నిరాకారముగాను శూన్యముగాను మారిన భూమి, దేవునిచేత నూతనపరచబడెను లేక సరిదిద్దబడెను.

3: ఈ భూమి, దేవుడు నరుని తన స్వరూపమందు, తన పోలిక చొప్పున సృజించెను. దేవుడు తన జీవ వాయువును వాని నాసికారంధ్రములో ఊదగా, నరుడు జీవాత్మ ఆయెను.

4. మత్స్యములు , పక్షులు, పశువులు మరియు సకల జీవరాసుల మొదలైనవాటిమీద దేవుడు అతనికి ఏలుబడిని ఇచ్చెను.

5. ఏదేను తోటలోనున్న వృక్షములు, అతని శరీరము, మరియు జీవముయొక్క ఎదుగుదలకు చాలినవిగా యుండెను.

6. తోట మధ్యను జీవవృక్షము ఉండెను. మనుష్యుడు జీవవృక్ష ఫలమును తిని జీవములో ఎదుగవలెననునది దేవుని ఉద్దేశమైయుండెను.

7. మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్షము కూడ ఆ తోటమధ్యలో ఉండెను. నరుడు ఆ వృక్షఫలములను తినకూడదనియు, వాటిని తిను దినమున అతడు నిశ్చయముగా చచ్చును అనియు దేవుడు ఆజ్ఞాపించెను [ఆది 2:17].

8. హవ్వ , ఆదాముయొక్క ప్రక్కటెముకతో నిర్మింపబడి, సాటియైన సహాయముగా అతనికి యివ్వబడెను. ఆదాము మరియు హవ్వ దేవుని సన్నిధిని సంతోషముగా

అనుభవించి, ఆయనతో సహవాసముగలవారుగా యుండిరి. భూమి ఆశీర్వదించ బడెను. ఎటువంటి శాపమైనను కీడైనను అందులో కనబడలేదు. అక్కడ గచ్చపొదలును, బలురక్కసి చెట్లును లేకుండెను. దేవుడు తోటలో సంచరించి, వారితో సంభాషించెను.

9. దేవునికిని మనుష్యునికిని, మనుష్యునికిని మనుష్యునికిని, మనుష్యునికిని మృగములకును, మృగములకుకును మృగములకును మధ్య సంపూర్ణ సమాదానముండెను.

10. మనుష్యునికి స్వేచ్ఛ ఇవ్వబడెను. కాబట్టి, అతడు మృగములకంటెను ఉన్నతమైన సృష్టిగా యున్నాడు.

11. దేవుడు నరుని యధార్థవంతునిగా పుట్టించెను. అయితే అతడు నిషేధించిన ఫలమును తినినప్పుడు, దేవుని సమస్త ఆశీర్వాదములను, అతడు పొందవలసిన సంపూర్ణతను పోగొట్టుకొనెను.

12. భూమి కూడ శాపమునకు లోనయ్యెను [ఆది 3:17-19]. సాతాను ఈ లోకాధికారియాయెను..

**VI.** **<u>నీతిబోధ</u> :-** పాపము చేసిన దూతలను, తన అవిధేయతా క్రియ నిమిత్తము పాపము చేసిన మొదటి మనుష్యుడైన ఆదామును దేవుడు విడిచిపెట్టినయెడల సంపూర్ణతనుగూర్చిన ఉన్నతమైన ఉపదేశములను పొందియున్న మనము, ఇంత గొప్ప రక్షణను మనము నిర్లక్ష్యము చేసినయెడల, తప్పించుకొనుటకు మనకును మార్గమే యుండదు. కాబట్టి, మనము విధేయటగల బిడ్డలవలే నడుచుకొనవెలెను.

- - - - -

Standard - 10 పాఠము - 5

## కాలములు [భాగము III]

**I.** **<u>కంఠత వాక్యము</u>**

**<u>లూకా 21:34-36</u>:-** మీ హృదయములు ఒక వేళ తిడివలనను మత్తువనను ఐహికవిచారము వలనను మందముగా ఉన్నందున ఆ దినము అకాస్మాత్తుగా మీ మీదికి ఉరివచ్చినట్లు రాకుండ మీ విషయమై మీరు జాగ్రత్తగా ఉండుడి.

ఆ దినము భూమియందంతట నివసించువారందరిమీదికి అకాస్మాత్తుగా వచ్చును.

కాబట్టిమీరు జరుగబోవు వీటి నెల్లను తప్పించుకొని, మనుష్యకుమారుని యెదుట నిలువ బడుటకు శక్తిగలవారమగునట్లు ఎల్లప్పుడు ప్రార్ధనచేయుచు మెలుకువగా ఉండుడని చెప్పెను.

II. **<u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము:</u>**

1. పూర్వకాలమందున్న లోకము అనగా ఏమి ?

ఇది మనుష్యుడు పడిపోయినది మొదలుకొని, నోవహు కాలములో మానవజాతి జలప్రళయమువలన నశింపజేయబడు వరకు ఉన్న లోకము [II పేతురు 2:5].

2. దేవుని కుమారులు ఎవరు ? నరుల కుమారులు ఎవరు ?

ఆదాము కుమారుడైన షేతు దినములలో "యెహోవా నామమున ప్రార్ధన చేయుట ఆరంభమైనది"[ఆది 4:26]. ఈ వాక్యమునకు, ఆదిమ హెబ్రీభాషలో, "మనుష్యులు తమ్ముఁను యెహోవా నామమునుబట్టి పిలుచుకొనుట ప్రారంభించిరి" అని అర్ధము.అందువలననే వారు "**దేవుని కుమారులని**" పిలువబడిరి. కాయీనుయొక్క పిల్లలు **నరుల కుమారులని** పిలువభడిరి [ఆది 4:21].

3. నరుల కుమారులు ఎటువంటివారు ?

నరుల కుమారులు చక్కనివారుగాను, సామర్ధ్యశాలులుగాను, సితారా, సానిక వంటి సంగీత వాద్యములను వాయించువారుగాను, రాగి, ఇనుము మొదలైన పనిముట్లన్నిటిని చేయువారుగాను ఉండిరి [ఆది 4:21,22].

4. పడిపోయిన సంతతి ఎవరు ?

దేవుని కుమారులు తమ ఆత్మీయ స్థితిని పోగొట్టుకొనుటకు ప్రారంభించినప్పుడు, వారు నరుల కుమార్తెల అందమువలన మరలుకొల్పబడి, మోసగింపబడి, వారిలో తమకు మనస్సుకు వచ్చిన స్త్రీలను వివాహము చేసుకొనిరి. వారికి పుట్టిన పిల్లలు పడిపోయిన సంతతిగా యుండిరి [ఆది 6:2].

5. దేవుడు భూమిని జలప్రళయముతో నాశనము చేయ తీర్మానించుకొనుటకు కారణమేమి ?

దేవుడు భూమిని చూచినప్పుడు అది చెడిపోయి మరియు బలాత్కారముతో నిండియుండెను.భూమిమీద సమస్త శరీరులు తమ మార్గమును చెరిపివేసుకొని యుండిరి..కాబట్టి, తాను భూమిమీద నరులను చేసినందుకు యెహోవా సంతాపము నొంది, తన హృదయములో నొచ్చుకొనెను. అందువలన దేవుడు భూమిని జలప్రళయముతో నాశనము చేయుటకు తీర్మానించెను [ఆది 6:6,7,11-13].

6. మెతుషేల, నోవహు, ఆదాము వారి వయసు తెలుపుము ?

1. మెతుషెల - 969 వయస్సు [ఆది 5:27]
2. నోవహు - 950 వయస్సు [ఆది 9:29]
3. ఆదాము - 930 వయస్సు [ఆది 5:5]

7. యెహోవా జలప్రళయముతో భూమిని నాశనము చేసినప్పుడు ఎవరి కుటుంబము కాపాడబడెను? అతడు తన తరములో నున్నవారిలో ఎటువంటివాడుగా యుండెను ?

నోవహు కుటుంబము కాపాడబడెను. అతడు తన తరములో నున్నవారిలో నీతిపరుడును, నిందారహితుడునైయుండెను. అతడు యెహోవా దృష్టియందు కృపయు, దయయు పొందినవాడాయెను. [II పేతురు 2:5; ఆది 6:9]

8. ప్రస్తుత దుష్టయుగములో మనుష్యులు వేటియందు లక్ష్యముంచువారుగా యున్నారు ?

మనుష్యులు తమ ఆత్మీయ జీవితమును నిర్లక్ష్యముచేసి భూసంబందమైన మనస్సుగలవారై, తినుట, త్రాగుట, ధరించుకొనుట, కట్టడములు కట్టుట, నాటుట, పెండ్లికిచ్చుట, పెండ్లికితీసుకొనుట మొదలగువాటి గురించి మాత్రము లక్ష్యముగలవారుగా యున్నారు. [మత్తయి 25:37-39]

9. "మనుష్యకుమారుడు వచ్చునప్పుడు ఆయన భూమిమీద విశ్వాసము కనుగొనునా" అని ప్రభువైన యేసుక్రీస్తు అడుగుటకు కారణమేమి ?

జనులు, దేవుని రాజ్యమునుగాని ఆయన ఆశీర్వాదములు వెదకుటలేదు. ఈ దినములలో జీవముగల దేవునిని, ఆయన వాక్యమును, ఆయన రక్షణను విశ్వసించుటకు జనులకు కఠినముగా యున్నది. అందువలననే యేసు, "మనుష్యకుమారుడు వచ్చు నప్పుడు ఆయన భూమిమీద విశ్వాసము కనుగొనునా?" అని అడుగుచున్నాడు, [లూకా 18:8]

10. ప్రభువైన యేసు ఎందులకు తన్నుతాను అప్పగించుకొనెను ? వాక్యాధారమిమ్ము ?

మనలను ప్రస్తుతపు దుష్టకాలములో [దుష్టయుగము] నుండి అనగా లౌకీక ములోనుండి విమోచించుట కొరకు యేసు తన్నుతాను అప్పగించుకొనెను. [గలతీ 1:4]

11. ఇప్పుడున్న ధుష్టయుగమునుండి ప్రభువు ఒక గుంపును ఎందుకు ప్రత్యేక పరచుచున్నాడు ?

వారిని ఏవిధముగా పరిశుద్ధపరచు చున్నాడు ?

ప్రస్తుతపు దుష్టయుగముమీదికి రానైయున్న మహా శ్రమనుండి తప్పించుకొనుటకు, ప్రభువు ఒక గుంపు జనులను ప్రత్యేకించి వారిని తన **రక్తముతోను, వాక్యముతోను ఆత్మతోను** పరిశుద్ధపరచుచున్నాడు. [సిలబస్]

12. ప్రస్తుతపు దుష్టయుగము ఎప్పుడు కలుగజేయబడును ? ఎంత వరకు కొనసాగును ?

నోవహు దినములలో, సమస్త జీవరాసులును జలప్రవాహమువలన నాశనము చేయబడిన తరువాత, ప్రపంచము ఇంకను పాపములోనే యుండెను. ఈ విధముగా ప్రస్తుతపు దుష్టయుగము కలుగజేయబడెను. ఇది వెయ్యి సంవత్సరముల పరిపాలన ప్రారంభమగువరకు ఉండును [సిలబస్].

13. మనము ఎందుకు ఎల్లప్పుడును ప్రార్ధనచేయుచు మెలుకవగా యుండవలెను ?

లోకముమీదుకి రాబోవు మహా శ్రమనుండి తప్పించుకొని, మనుష్యకుమారుని యెదుట నిలువబడుటకు శక్తిగలవారమగునట్లు లేక పాత్రులని యెంచబడునట్లు, మనము ఎల్లప్పుడును ప్రార్ధన చేయుచు మెలుకవగా యుండవలెను.[లూకా 21:36].

## III. <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u>:

1. జలప్రళయము వచ్చి ఏ విధముగా పూర్వకాలమందున్న లోకమును నాశనము చేసెను ? దానినుండి నోవహు, అతని కుటుంబము ఏ విధముగా కాపాడబడినది వివరించుము ?

నోవహు నీతిపరుడును తన తరములో నిందారహితుడునైయుండెను అని యెహోవా చూచెను. అతడు యెహోవా దృష్టియందు కృపయు దయయు పొందిన వాడాయెను. దేవుడు అతనితో, తాను భూమిని జలప్రళయముతో నాశనము చేయుదు ననియు, అతడును అతను కుటుంబము నాశనములోనుండి తప్పించుకొనుటకు ఒక ఓడను చేయవలెనినియు చెప్పెను. నోవహు, దేవుడుతనతో చెప్పినదానిని విశ్వసించి ఒక ఓడను సిద్ధము చేసెను. దానిని కట్టి ముగించు దినమువరకు అతడు దేవుని నీతిని ప్రకటించి, త్వరలో రాబోవు జలప్రళయమును గురించి జనులను హెచ్చరించెను [హెబ్రీ 11:7; II పేతురు 2:5].

దేవుడు నోవహుతో చెప్పిన విధముగానే, భూమియంతటిమీదికి గొప్ప జలప్రళయము వచ్చి, పూర్వకాలమందున్న లోకమును నాశనము చేసెను. నోవహు మరియు అతని కుటుంబతో పాటు, జీవరాసులలో ప్రతి జాతిలోనుకొన్ని కూడ ఓడలో కాపాడబడెను.

2. ఇప్పుడున్న కాలమును, ప్రస్తుత దుష్టయుగము అని పిలువబడుటకు కారణమేమి ?

నోవహు, లోతు అనువారి దినములలోయున్న విధముగానే ప్రస్తుత ప్రపంచము పాపముతో నిండియున్నది. యేసుయొక్క రెండవరాకడను విశ్వసించక తమ స్వకీయ దురాశలచొప్పున నడుచుకొను అపహాసకులు యుందురు [II పేతురు 3:3,4] ఈ దినములలో మనుష్యులు పోకిరిచేష్టలు, త్రాగుబోతుల విందులు, చేయదగని విగ్రహపు పూజలు మొదలైన వాటియందు నదుచుకొనుచున్నారు [I పేతురు 4:3]. వారు ఆరోగ్య కరమైన హితబోధను సహింపక, దురద చెవులుగలవారై, సత్యమునకు చెవినియ్యక యున్నారు[II తిమోతీ 4:3]. మనుష్యులు స్వార్థప్రియులుగా యున్నారు [II తిమోతి 3:2]. మనుష్యులు ఇటువంటి దుష్టకార్యములు చేసినందున, ఈ కాలమునకు ప్రస్తుతపు దుష్టయుగము అని పిలువబడుచున్నది.

3. ప్రస్తుత దుష్టయుగములో రాబోవు కొన్ని సంభవములను తెలుపుము ?
   1. ఈ కాలములోతెలివి అధికమగును [దాని 12:4]
   2. యుద్ధములు, భూకంపములు, కరువులును తటస్థించును [లూకా 21:9-11]
   3. అంజూరపు వృక్షము చిగిరించును అనగా, యూదులు తమ స్వదేశమునకు తిరిగివచ్చి వర్ధిల్లుదురు [లూకా 21:29-31] .
   4. పాపము అధికముగా విస్తరించి, లోకములో కలవరములు సంభవించును.

## IV. వివరముగాను తేటగాను జవాబులు వ్రాయుము

1. పూర్వకాలమందున్న లోకమును గురించి వాక్యాధారముతో వివరించి వ్రాయుము ?

ఇది మనుష్యుడు పడిపోయినది మొదలుకొని, నోవహు కాలములో మానవజాతి జలప్రళయమువలన నశింపజేయబడు వరకు ఉన్న లోకము [II పేతురు 2:5].ఆదాము కుమారుడైన షేతు దినములలో "యెహోవా నామమున ప్రార్థన చేయుట ఆరంభమైనది" [ఆది 4:26]. ఈ వాక్యమునకు, ఆదిమ హెబ్రీభాషలో, "మనుష్యులు తమ్మును యెహోవా నామమునుబట్టి పిలుచుకొనుట ప్రారంభించిరి" అని అర్థము. అందువలననే వారు "**దేవుని కుమారులని**" పిలువబడిరి. కాయీనుయొక్క పిల్లలు **నరుల కుమారులని** పిలువభడిరి [ఆది 4:21]. వారు చక్కనివారుగాను, సామర్థ్యశాలులుగాను, సితారా, సానిక వంటి సంగీత వాద్యములను వాయించువారుగాను, రాగి, ఇనుము మొదలైన పనిముట్లన్నిటిని చేయువారుగాను ఉండిరి [ఆది 4:21,22].

దేవుని కుమారులు తమ ఆత్మీయ స్థితిని పోగొట్టుకొనుటకు ప్రారంభించినప్పుడు, వారు నరుల కుమార్తెల అందమువలన మరలుకొల్పబడి, మోసగింపబడి, వారిలో తమకు

మనస్సుకు వచ్చిన స్త్రీలను వివాహము చేసుకొనిరి. వారికి పుట్టిన పిల్లలు పడిపోయిన సంతతిగా యుండిరి. వారి హృదయముయొక్క తలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడు కేవలము చెడ్డదిగా యుండెను. [ఆది 6:5]

ఆ దిములలో  మనుష్యులు ధీర్గకాలము జీవించిరి, మెతూషెల, నోవహు, ఆదాము మొదలైనవారు మరణించినప్పుడు వరుసగా 969, 950, 930  యేండ్ల వయస్సుగలవారుగా యుండిరి. దేవుడు భూమిని చూచినప్పుడు అది చెడిపోయి మరియు బలాత్కారముతో నిండి యుండెను.భూమిమీద సమస్త శరీరులు తమ మార్గమచెరిపివేసుకొనియుండిరి..కాబట్టి,తాను భూమిమీద నరులను చేసినందుకు యెహోవా సంతాపము నొంది, తన హృదయ ములో నొచ్చుకొనెను. అందువలన దేవుడు భూమిని జలప్రళయముతో నాశనము చేయుటకు తీర్మానించెను [ఆది 6:6,7,11-13].

నోవహు నీతిపరుడును తన తరములో నిందారహితుడునైయుండెను అని యెహోవా చూచెను. అతడు యెహోవా దృష్టియందు కృపయు దయయు పొందినవాడా యెను. దేవుడు అతనితో, తాను భూమిని జలప్రళయముతో నాశనము చేయుదుననియు, అతడును అతను కుటుంబము నాశనములోనుండి తప్పించుకొనుటకు ఒక ఓడను చేయవలెననియు చెప్పెను. నోవహు, దేవుడుతనతో చెప్పినదానిని విశ్వసించి ఒక ఓడను సిద్దము చేసెను. దానిని కట్టి ముగించు దినమువరకు అతడు దేవుని  నీతిని ప్రకటించి, త్వరలో రాబోవు జలప్రళయమును గురించి జనులను హెచ్చరించెను [హెబ్రీ 11:7;  II పేతురు 2:5].

దేవుడు నోవహుతో చెప్పిన విధముగానే, భూమియంతటిమీదికి గొప్ప జలప్రళ యము వచ్చి, పూర్వ కాలమందున్న లోకమును నాశనము చేసెను. నోవహు మరియు అతని కుటుంబతో పాటు, జీవరాసులలో ప్రతి జాతిలోనుకొన్ని కూడ ఓడలో కాపాడబడెను.

2. ప్రస్తుత దుష్టయుగమును గురించి వివరించుము ?

నోవహు దినములలో, సమస్త జీవరాసులును జలప్రవాహమువలన నాశనము చేయబడిన తరువాత, ప్రపంచము ఇంకను పాపములోనే యుండెను. ఈ విధముగా ప్రస్తుతపు దుష్టయుగము కలుగజేయబడెను.నోవహు, లోతు అనువారి దినములలోయున్న విధముగానే ప్రస్తుత ప్రపంచము పాపముతో నిండియున్నది. మనుష్యులు తమ ఆత్మీయ జీవితమును నిర్లక్ష్యముచేసి  భూసంబంధమైన మనస్సుగలవారై, తినుట, త్రాగుట, ధరించు కొనుట, కట్టడములు కట్టుట, నాటుట,

పెండ్లికిచ్చుట, పెండ్లికితీసుకొనుట మొదలగువాతటి గురించి మాత్రము లక్ష్యముగలవారుగా యున్నారు

జనులు, దేవుని రాజ్యమునుగాని ఆయన ఆశీర్వాదములుగాని వెదకుటలేదు. అందువలననే యేసు, "మనుష్యకుమారుడు వచ్చునప్పుడు ఆయన భూమిమీద విశ్వాసము కనుగొనునా?" అని అడుగుచున్నాడు, [లూకా 18:8] ఈ దినములలోజీవముగల దేవునిని, ఆయన వాక్యమును, ఆయన రక్షణను విశ్వసించుటకు జనులకు కఠినముగా యున్నది.

యేసుయొక్క రెండవరాకడను విశ్వసించక తమ స్వకీయ దురాశలచొప్పున నడుచుకొను అపహాసకులు యుందురు [II పేతురు 3:3,4] ఈ దినములలో మనుష్యులు పోకిరిచేష్టలు, త్రాగుబోతుల విందులు, చేయదగని విగ్రహపు పూజలు మొదలైన వాటి యందు నదుచుకొనుచున్నారు [I పేతురు 4:3]. వారు ఆరోగ్యకరమైన హితబోధను సహింపక, దురద చెవులుగలవారై, సత్యమునకు చెవినియ్యక యున్నారు[II తిమోతీ 4:3]. మనుష్యులు స్వార్ధప్రియులుగా యున్నారు [II తిమోతి 3:2]. మనుష్యులు ఇటువంటి దుష్టకార్యములు చేసినందున, ఈ కాలమునకు ప్రస్తుతపు దుష్టయుగము అని పిలువబడు చున్నది. ఈ కాలములోతెలివి అధికమగును [దాని 12:4] యుద్ధములు, భూకంపములు, కరువులును తటస్థించును[లూకా 21:9-11] అంజూరపు వృక్షము చిగిరించును అనగా, యూదులు తమ స్వదేశమునకు తిరిగివచ్చి వర్ధిల్లుదురు [లూకా 21:29-31] .పాపము అధికముగా విస్తరించి, లోకములో కలవరములు సంభవించును.

ఈ కాలములో ప్రస్తుతపు దుష్టయుగముమీదికి రానైయున్న మహా శ్రమనుండి తప్పించుకొనుటకు, ప్రభువు ఒక గుంపు జనులను ప్రత్యేకించి వారిని తన **రక్తముతోను, వాక్యముతోను ఆత్మతోను** పరిశుద్ధపరచుచున్నాడు. మనలను ప్రస్తుత దుష్టకాలములో [దుష్టయుగము] నుండి అనగా లౌకికములోనుండి విమోచించుటకొరకు యేసు తన్ను తాను అప్పగించుకొనెను. [గలతీ 1:4]. మనుష్యులందరు రక్షణ పొందవలెను అనునది ఆయన చిత్తమైయున్నది. ప్రస్తుత దుష్టయుగము వెయ్యి సంవత్సరముల పరిపాలన ప్రారంభమగు వరకు ఉండును.

**V.** **<u>నీతిబోధ</u> :-** సంపూర్ణపరచబడిన తన పరిశుద్ధులను చేర్చుకొనుటకు ప్రభువైన యేసు త్వరగా వచ్చుచున్నాడు. లోకముమీదుకి రాబోవు మహా శ్రమనుండి తప్పించుకొని, మనుష్యకుమారుని

యెదుట నిలువబడుటకు శక్తిగలవార మగునట్లు లేక పాత్రులని యెంచబడునట్లు, మనము ఎల్లప్పుడును ప్రార్ధన చేయుచు మెలుకవగా యుండవలెను

- - - - -

Standard - 10 పాఠము - 6

## కాలములు [భాగము IV]

**I.** **కంఠత వాక్యము:**

**ప్రకటన. 21:1-3 :-** అంతట నేను క్రొత్త ఆకాశమును క్రొత్త భూమిని చూచితిని. మొదటి ఆకాశము మొదటి భూమియు గతించి పోయెను. సముద్రము ఇకను లేదు.

మరియు నేను నూతనమైన యెరుషలేమును అను ఆ పరిశుద్ధ పట్టణము తన భర్తకొరకు అలంకరింపబడిన పెండ్లి కుమార్తెవలె సిద్ధపడి పరలోకమందున్న దేవుని యొద్దనుండి దిగి వచ్చుట చూచితిని.

అప్పుడు - ఇదిగో దేవుని నివాసము మనుష్యులతోకూడ యున్నది. ఆయన వారితో కాపురముండును.వారాయన ప్రజలైయుందురు. దేవుడు తానే వారి దేవుడైయుండి వారికి తోడైయుండును.

**II.** **ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము** :

1. పరిశుద్ధ రాజ్యమని పిలువబడునది ఏది ?

   వెయ్యి సంవత్సరముల పరిపాలన. [సిలబస్]

2. కడపట నశింపజేయబడు శత్రువు ఏది ?

   మరణము [I కొరింధీ 15:26]

3. పునరుత్థానముయొక్క ఆఖరి రెండు వరుసలు ఎప్పుడు సంభవించును ?

   పునరుత్థానము యొక్క ఆఖరి రెండు వరుసలు, వెయ్యి సంవత్సరముల పరిపాలనకు తరువాత సంభవించును [సిలబస్]

4. కడపటి నిత్యములో నివసించువారు ఏ శరీరములో కనబడుదురు ?

   పునరుత్థాన శరీరములో కనబడుదురు [I కొరింధీ 15:44]

**III.** **ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము:.**

1. వెయ్యి సంవత్సరముల పరిపాలన అనగా ఏమి ?

క్రీస్తు ఆయన పరిశుద్ధులును ఈ భూమి నూతనపరచబడిన తరువాత, ఈ భూమిమీద వెయ్యి సంవత్సరములు పరిపాలనయగును. [సిలబస్]

2. వెయ్యి సంవత్సరముల పరిపాలను గుర్తించు వేరు రెండు పేర్లను వ్రాయుము ?

   1, రాబోవు లోకము [హెబ్రీ 2:5]

   2. పరిశుద్ధులయొక్క రాజ్యము [ప్రక 20:6]

3. వెయ్యి సంవత్సరముల పరిపాలనలో ఈ భూమిని ఎవరు పరిపాలించెదరు ? ఎవరు పౌరులై యుందురు ?

   మొదటి పునరుత్థానములో పాలుపొందు పాత నిబంధన పరిశుద్ధులతోను, క్రొత్త నిబంధన పరిశుద్ధులతోను యేసు ఈ భూమి మీద వెయ్యి సంవత్సరములు పరిపాలన చేయును. యూదులును, శ్రమల కాలములో ప్రాణముతోయుండు అన్యజనులలో శేషించినవారును అందులో పౌరులై యుందురు. [జెక 14:16; యిర్మి 4:27; యెషయా 24:6]

4. వెయ్యి సంవత్సరముల పరిపాలనలో సాతాను ఎచ్చట ఉండును ?

   సాతాను బంధింపబడి వెయ్యి సంవత్సరములు అగాధములో పడవేయబడును. [ప్రక 20:2,3]

5. యెషయా అధ్యా. 65,66 లో పేర్కొనబడిన క్రొత్త ఆకాశము, క్రొత్త భూమియు, ప్రకటన 21,వ.అద్యాయములో పేర్కొనబడిన క్రొత్త ఆకాశము, క్రొత్త భూమి ఒకటేనా ? దానిని వివరించుము ?

   యెషయాలో పేర్కొనబడిన క్రొత్త ఆకాశము క్రొత్తభూమియు ప్రకటనలో పేర్కొనబడినది ఒకటి కావు. యెషయాలో పేర్కొనబడినవి వెయ్యి సంవత్సరముల పరిపాలనలో నున్న క్రొత్త ఆకాశము క్రొత్తభూమి. ప్రకటనలో పేర్కొనబడినవి నిత్యములోనున్న క్రొత్త ఆకాశము, క్రొత్త భూమి. [సిలబస్]

6. పునరుత్థానములోని ఆఖరి రెండు వరుసలు ఏవి ?

   1. నీతిమంతుల పునరుత్థానము

   2. దుష్టుల పునరుత్థానము

7. కడపటి నిత్యములో రాజ్యమును ఎవరు? ఎవరికి అప్పగింతురు ?

   కుమారుడైన క్రీస్తు, తండ్రియైన దేవునికి రాజ్యమును అప్పగించును.[I కొరిం 15:24]

IV. <u>**క్లుప్తముగా జవాబులు వ్రాయుము**</u>:

1. వెయ్యి సంవత్సరముల పరిపాలనలో భూమియొక్క స్థితి ఏవిధముగా యుండును ?

వెయ్యి సంవత్సరముల పరిపాలనలో భూమి శాపమునుండియు, శత్రుత్వము నుండియవిడుదల పొంది ఏదెనుయొక్క సంపూర్ణతకు మరల తేబడును [యెషయా 55:13; 11:6-9; 35:9; 65:25; రోమా 8:19-21 సాతాను బంధింపబడి వెయ్యి సంవత్సరములు అగాధములో పడవేయబడును [ప్రక 20:2,3].మృగమునకును మృగమునకును మధ్యను, మనుష్యునికి మనుష్యునికి మధ్యను, మనుష్యునికి మృగమునకు మధ్యనుగలశత్రుత్వము తొలగింపబడి, సంపూర్ణసమాదానము నెలకొనియుండును.లోకము యెహోవాను గూర్చిన జ్ఞానముతో నిండియుండును [యెషయా 11:9;2:3; మీకా 4:2].జనులు దీర్ఘాయుష్మంతు లుగా యుందురు. జనుల ఆయుష్యము వృక్షాయుష్యమంతయగును. [యషయా 65:22]

2. పునరుత్థానముయొక్క ఆఖరి రెండు వరుసలు జరిగిన తరువాత, తదుపరి సంభవించునవి ఏవి ?

దవళమైన సిహాసనుము యెదుట మొదట నీతిమంతులును తరువాత దుష్టులును తీర్పు పొందుదురు [ప్రక 20:11-15]. వెయ్యి సంవత్సరముల పరిపాలనలో కనబడు క్రొత్త ఆకాశమును, క్రొత్తభూమియు [యెషయా 65:17]] గతించిపోవును. సంపూర్ణముగా క్రొత్తవైన క్రొత్త ఆకాశమును, క్రొత్తభూమియు కనబడును [ప్రక 21:1].
సముద్రము ఇకను లేదు. రాత్రియైనను, శాపమైనను, దు:ఖమైనను, ఏడ్పుఅయినను, వేదనయైనను ఇక ఉండదు. అసహ్యమైనదానినిజరిగించునది ఏదియు ఉండదు. అందరు పునరుత్థాన శరీరములో కనబడెదరు [I కొరింథీ 15:44]. నిత్య రాజ్యను స్థాపింపబడి, అది తండ్రియైన దేవునికి అప్పగించబడును [I కొరింథీ 15:24-28].

3. కడపటి నిత్యములో లేనివి ఏవి ?

వెయ్యి సంవత్సరముల పరిపాలనలో కనబడిన క్రొత్త ఆకాశము, క్రొత్త భూమియు, గతించిపోవును [ప్రక 21:1]. సముద్రము ఇకను లేదు [ప్రక 21:1].. రాత్రియైనను, శాప మైనను, దు:ఖమైనను, ఏడ్పుఅయినను, వేదనయైనను ఇక ఉండదు [ప్రక 21:4] నిషిద్ధ మైనదేదైనను, అసహ్యమైనదానిని అబద్ధమైనదానిని జరిగించువాడైనను దానిలోనికి ప్రవేశించడు [ప్రక 22:27]

V. <u>**వివరముగా జవాబులు వ్రాయుము**</u>:

1. కడపటి నిత్యమును గురించి వ్రాయుము ?

వెయ్యి సంవత్సరముల పరిపాలన అంతమందు సాతాను తన చెరలోనుండి విడుదలై భూమియంతట ఉన్న మనుష్యులను చేర్చుకొని, దేవునికిని పరిశుద్ధులకును విరోధముగా యుద్ధము చేయుటకు బయలుదేరును. ఈ యుద్ధములో యేసు ఆయన పరిశుద్ధులు జయము పొందుదురు.

కడపట శత్రువైన మరణము నశింపజేయబడును [I కొరింథీ 15:26]. సాతాను అగ్ని గుండములో పడవేయబడును. [ప్రక 20:10]

నీతిమంతుల పునరుత్థానము దుష్టుల పునరుత్థానము అని పిలువబడుచున్న పునరుత్థానముయొక్క ఆఖరి రెండు వరుసలు జరుగును.

తరువాత దవళమైన సిహాసనము యెదుట నీతిమంతులు తీర్పు తీర్చబడి లోకము కలిగినప్పటినుండి వారి కొరకు సిద్ధపరచిన రాజ్యములోనికిని, దుష్టులు తీర్పుతీర్చబడి సాతాను కొరకును అతని దూతలకొరకును సిద్ధపరచిన నిత్య అగ్నిగుండమునకు వెళ్లుదురు. [మత్తయి 25:34,41]

దీని తరువాత నిత్యము ప్రారంభించును. వెయ్యి సంవత్సరముల పరిపాలనలో కణబడిన క్రొత్త ఆకాశము  క్రొత్తభూమియు గతించిపోవును [యెషయా 65:17]. సంపూర్ణముగా క్రొత్తవైన క్రొత్త ఆకాశమును, క్రొత్తభూమియు కనబడును [ప్రక 21:1]

. సముద్రము ఇకను లేదు. రాత్రియైనను, శాపమైనను, దు:ఖమైనను, ఏడ్పుఅయినను, వేదనయైనను ఇక ఉండదు [ప్రక 21:4]

అందరు పునరుత్థాన శరీరములో కనబడెదరు [I కొరింథీ15:44]. దీనితో నిత్య రాజ్యము స్థాపింపబడి, అది కుమారుడైన యేసుక్రీస్తుచేత తండ్రియైన దేవునికి అప్పగించబడును [I కొరింథీ 15:24-28]. ఈ విధముగా కడపటి నిత్యములో మనుష్యుని గూర్చిన దేవుని యొక్క ఉద్ధేశమును సంపూర్ణముగా నెరవేరును.

**VI. <u>వివరముగాను తేటగాను జవాబులు వ్రాయుము</u>:**

1. రాబోవు యుగము లేక వెయ్యి సంవత్సరముల పరిపాలన కాలమును వివరించుము.

రాబోవు యుగము లేక వెయ్యి సంవత్సరముల పరిపాలన అనునది ఏడు సంవత్సరముల శ్రమల కాలము తరువాత క్రిస్తును ఆయన పరిశుద్ధులును, ఈ భూమిని నూతన పరచబడిన తరువాత , ఈ భూమిమీదనే వెయ్యి సంవత్సరముల పరిపాలన చేయుటయగును. అది పరిశుద్ధుల రాజ్యము అని పిలువబడుచున్నది. [ప్రక 11:15].

**<u>వెయ్యి సంవత్సరముల పరిపాలనలోని ముఖ్యాంశములు:</u>**

1. ఈ లోక ప్రభుత్వములును, రాజ్యములును నాశనము చేయబడి, మొదటి పునరుత్థానములో పాలుపొందు పాత నిబంధన పరిశుద్ధులతోను, క్రొత్త నిబంధన పరిశుద్ధులతోను యేసు ఈ భూమిమీద వెయ్యి సంవత్సరములు పరిపాలన చేయును [ప్రక 20:4,6]
2. ముద్రింపబడినవారు, లక్షనలువది నాలుగు వేలమంది యూదులును, శ్రమలకాలములో ప్రాణముతోయుండు అన్యజనులలో శేషించినవారును, అందులో పౌరులై యుందురు [ప్రక 7; 4; జక 14:16; యిర్మి 4:27; యెషయా 24:6].
3. సాతాను బంధింపబడి వెయ్యి సంవత్సరములు అగాధములో పడవేయబడును. [ప్రక 20:2,3]
4. ఆ కాలమందు భూమి శాపమునుండియు,శత్రుత్వమునుండియు విడుదల పొంది ఏదెనుయొక్క సంపూర్ణతకు మరల తేబడును [యెషయా 55:13; 11:6-9; 35:9; 65:25;]
5. మృగమునకును మృగమునకును మధ్యను, మనుష్యునికి మనుష్యునికి మధ్యను, మనుష్యునికి మృగమునకు మధ్యనుగల శత్రుత్వము తొలగింపబడి, సంపూర్ణసమాదానము నెలకొనియుండును. [యెషయా 2:4; 11:6-8]
6. లోకము యెహోవాను గూర్చిన జ్ఞానముతో నిండియుండును [యెషయా 11:9;2:3; మీకా 4:2].
7. జనులు దీర్ఘాయుష్మంతులుగా యుందురు. జనుల ఆయుష్యము వృక్షాయుష్యమంత యగును. [యషయా 65:22] ఈ విధముగా వెయ్యి సంవత్సరముల పరిపాలనలో ఈ భూమి ఏదేను యొక్క సంపూర్ణతకు మరల తేబడును.

**VII.** **నీతిబోధ :-** ఆదాము ఏదేను తోటలో తకున్న ఆశీర్వాదములను పోగొట్టుకొనిన తరువాత లోకములో పాపము, అక్రమము, అన్యాయము మొదలగునవి విస్తరించెను. అయినను, ఇప్పుడు దేవుని ఉద్దేశము మార్పులేనిదిగా, ఆయన, తాను యేర్పరచుకొనిన ఒక గుంపు జనులలో క్రియచేయుచున్నాడు. ఇప్పుడు కృపాసువార్తకు విధేయులగువారికి, ఆదాము పోగొట్టుకొనిన సమస్త అశీర్వాదములను మరల ఇవ్వబడును.

- - - - - - -

Standard - 10 పాఠము - 7

## ప్రత్యక్షపు గుడారము [భాగము - I]

**I.** **కంఠత వాక్యము:**

**ఫిలిప్పీయులకు 3:13,14 :-** సహోదరులారా, నేనిదివరకే పట్టుకొనియున్నానని తలంచుకొనను. అయితే ఒకటి చేయుచున్నాను. వెనుక ఉన్నవి మరచి ముందున్న వాటికొరకై వేగిరపడుచు,

యేసుక్రీస్తునందు డెవుని ఉన్నతమైన పిలుపునకు కలుగు బహుమానమును పొందవలెనని, గురియొద్దకే పరుగెత్తుచున్నాను.

II **ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము**:.

1. దేవుడు ఎప్పుడు ఎచ్చట నివాసము చేయగోరుచున్నాడు ?

    దేవుడు ఎల్లప్పుడును తన జనుల మధ్యలో నివాసము చేయగోరుచున్నాడు [కీర్త 132:13,14]

2. దేవుడు ఎవరిద్వారా తన కొరకు ఒక గుంపు జనులను ప్రత్యేకపరచెను ?

    అబ్రాహాము ద్వారాను, అతని సంతానము ద్వారాను ఒక గుంపు జనమును ప్రత్యేక పరచెను [ద్వితి 7:6-8]

3. ఇశ్రాయేలీయులు ఎన్ని సంవత్సరములు ఐగుప్తు దేశములో దాసత్వములో ఊండిరి ?

    నాలుగు వందల సంవత్సరములు [ఆది 15:13]

4. దాసత్వములోయున్న ఇశ్రాయేలీయులను ఎవరి మూలముగా విమోచించెను ?

    మోషే మూలముగా విమోచించెను [నిర్గమ 3:12]

5. దేవుడు జనుల మధ్యలో నివసించునట్లు, తనకు ఒక పరిశుద్ధ స్థలము నిర్మిమింపవలెనని ఎవరితో చెప్పెను ?

    మోషెతో చెప్పెను [నిర్గమ 25:8]

6. ప్రత్యక్షపు గుడారములోనున్న అతిపరిశుద్ధ స్థలము, పరిశుద్ధ స్థలము, బయటి ఆవరణము అను స్థలములు పేటిచేత వేరు చేయబడెను ?

    ఈ స్థలములు తెరలతో వేరుచేయబడెను [హెబ్రీ 9:2,3]

7. పత్యక్షపు గుడారములోనున్న అతిపరిశుద్ధ స్థలములో ఎవరు ప్రవేషించి సేవ చేయగలడు ?

    ప్రధాన యాజకుడు [హెబ్రీ 9:7]

8. ప్రత్యక్షపు గుడారములో పరిశుద్ధ స్థలమందు ఎవరు సేవ చేయుదురు ?

    ప్రధాన యాజకుడును, యాజకులును సేవ చేయుదురు [హెబ్రీ 9:6]

9 బయట ఆవరణములో ఎవరు యాజకులకు, సేవలో సహాయము చేసిరి ?

బయట ఆవరణములో యాజకులకు లేవీయులు సహాయము చేసిరి. [II దిన 29:34]

10. ప్రత్యక్షపు గుడారపు ద్వారము ఎవరిని సూచించుచున్నది ?

ప్రభువైన యేసుక్రీస్తును సూచించుచున్నది [యోహాను 10:9]

**III. క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయుము**:

1. ఏదెను తోటలో దేవుడు ఏవిధముగా మనుష్యునితో నివసించెను ?

దేవుడు ఎల్లప్పుడు తన జనుల మధ్యలో నివాసము చేయగోరుచున్నాడు. ఆయన మొదటి నరుడైన ఆదామును సృష్టించి, అతనిని ఏదెను తోటలో ఉంచెను [ఆది 2:8]. హవ్వ అతనికి సాటియైన సహాయముగా ఇవ్వబడెను. దేవుడు వారిని తోటలో కలసికొనుచుండెను. వారు దేవునితో సన్నిహితమైన సహవాసము కలిగియుండిరి. సాటిలేని భాగ్యముగలవారుగా యుండిరి. ఈవిధముగా దేవుడుమనుష్యునితో నివాసము చేసెను.

2. ప్రత్యక్షపు గుడారము మాదిరిని ఎచ్చట, ఎవరికియ్యబడెను ? దానిని పొందుటకు అతడు ఏమి చేయవలసియుండెను ?

ప్రత్యక్షపు గుడారము మాదిరి మోషేకు సీనాయి కొండమీద దేవుని చేతఇవ్వబడెను. దానిని పొందుటకొరకు, అతడు కోండ శిఖరమునకు వెళ్లి నలువది దినములు తినకయు త్రాగకయు, దేవుని సన్నిధిలో ఒంటరిగా ఉండవలసివచ్చెను. [నిర్గమ 24:18; 25:40] .

3. దేవుడు సంఘమును గూర్చిన తన సంకల్పమును ఎవరికి బయలుపరచుచున్నాడు ?

దేవుడు సంఘమును గూర్చిన తన సంకల్పమును, తమ భూసంభంధమైన, శరీరప్రకారములైన బంధములను విడిచిపెట్టి, తనకొరకు, ప్రత్యేకపరచబడినవారుగా, ఆయన సన్నిధిలో జీవించుచున్న అపోస్తులకు బయలుపరచుచున్నాడు [ఎఫేసీ 3:6; మత్త 13:11].

4. ప్రత్యక్షపు గుడారము నిర్మించు పనిని ఎవరికి ఇవ్వబడెను ?

ప్రత్యక్షపు గుడారము నిర్మించు పనిని **బెసలేలుకును, అహలీయాబుకును** ఇవ్వబడెను. వీరు యెహోవా చేత ప్రతి విధమైన పనిచేయ ప్రజ్ఞా వివేకములు పొందినవారు.[నిర్గమ 36:1,2]

5. ప్రత్యక్షపు గుడారము నిర్మించు పనిలో మోషేకు సహాయముగా నుండుటకు యెహోవా ఎవరిని పేరుపెట్టి పిలిచెను ?

యెహోవా **బెసలేలు**ను పేరుపెట్టి పిలిచి, సమస్త విధములైన పనులను చేయుటకు జ్ఞాన విద్యావివేకములును, సమస్తమైన పనుల నేర్పును వానికి కలుగునట్లు వానిని దేవుని ఆత్మ పూర్ణునిగా చేసెను. [నిర్గమ 31: 2-5].

6. ప్రత్యక్షపు గుడారము ఇశ్రాయేలీయుల ద్వారా మన:పూర్వముగా అర్పించిన అర్పనలతో నిర్మింపబడెను అనునది దేనిని చూపుచున్నది ?

   ప్రత్యక్షపు గుడారము కట్టుటకు అవసరమైన వస్తువులు అర్పణగాను మన:పూర్వముగాను ఉత్సాహముతో ఇచ్చువారియుద్ద మాత్రము తీసుకొనుమని యెహోవా మోషేకు ఆజ్ఞ ఇచ్చెను. దానిని బట్టి, మోషే మన:పూర్వముగా అర్పించిన అర్పణలను ఇచ్చు వారి యొద్దనుండి తీసుకొని ప్రత్యక్షపు గుడారమును కట్టెను [నిర్గమ 25:2]. ఏవిధముగా మనలను మనము, మనకు కలిగిన సమస్తమును, ప్రభువు కొరకు మన:పూర్వముగాను, పూర్ణహృదయముతోను యివ్వవలెనని ప్రభువు ఎదురు చూచుచున్నాడనుటను ఇది చూపుచున్నది[II కొరిథీ 8:5].

7. ప్రత్యక్షపు గుడారమునకు ఎన్ని గుమ్మములు ఉండెను ? దాని ఆత్మీయ అర్థమేమి ?

   ప్రత్యక్షపు గుడారమునకు ఒకే ద్వారము ఉండెను. ఈ ద్వారము ప్రభువైన యేసుక్రీస్తును సూచించుచున్నది. ఆయన ద్వారా మాత్రమే ఒకడు నిత్య నివాస స్థలములను ప్రాప్తించుకొనగలడు అని తెలుసుకొనుచున్నాము [యోహాను 10:9].

8. దేవుడు మనకొరకు ఉంచిన మిక్కిలి ఉన్నతమైన వాటిని పొందగోరిన యెడల మనము ఏమి చేయవలెను ?

   దేవుడు మనకొరకు ఉంచిన మిక్కిలి ఉన్నతమైనవాటిని, శ్రేష్టమైనవాటిని మనము పొందగోరినయెడల, అందుకు తగిన విలువను చెల్లించుటకును, మన సమస్తమైన భూసంబంధమైన లాభములను, గొప్పతనములను, మహిమను విడుచిపెట్టుటకు మనము సిద్ధముగా ఉండవలెను.

## IV. క్లుప్తముగా జవాబులు వ్రాయుము:

1. తన జనుల మధ్యలో తాను నివసించవలెనను తనకున్న కోరికను దేవుడు ఏవిధముగా బయలుపరచెను ?

   దేవుడు ఎల్లప్పుడు తన జనుల మధ్యలో నివసింపవలెనను ఎడతెగని వాంఛ ఆయనకు ఉండెను. అందువలన దేవుడు ఆదామును హవ్వను సృష్టించి, వారిని ఏదెను తోటలో ఉంచి వారితో సన్నిహితమైన సహవాసముతో ఉండెను. అయితే మనుష్యుడు తన

అవిధేయత నిమిత్తము పాపములో పడిపోయెను. అందువలన, దేవుడు వానిని తోటనుండి వెళ్లగొట్టవలసి వచ్చెను.అయినప్పటికిని, తన జనుల మధ్యలో నివాసము చేయవలెనను ఎడతెగని వాంచ దేవుని కుండెను. అటుతరువాత ఆయన అబ్రాహాము ద్వారాను, అతని సంతానము ద్వారాను ఒక గుంపు జనులను - నాలుగు వందలు సంవత్సరములు ఐగుప్తు దేశములో దాసత్వములో ఉండిన ఇశ్రాయేలీయులను ప్రత్యేకపరచెను [ఆది 15:13]. దేవుడు వారిని విమోచించి అరణ్యమునకు తోడుకొనివచ్చి, తాను ఇశ్రాయేలీయుల మధ్యలో నివసించునట్లు తనకు ఒక పరిశుద్ధ స్థలమును నిర్మించవలెనని మోషేతో చెప్పెను[నిర్గమ 25:8]. ఆ విధముగా తన జనుల మధ్యలో తాను నివసించవలెనను తన కున్న కోరికను దేవుడు బయలుపరచెను.

2. ప్రాత్యక్షపు గుడారము వేటికి ఛాయగా యున్నది ?

[i] ప్రభువైన యేసుక్రీస్తు [యోహాను 1:14]

[ii] పరిశుద్ధాత్మయొక్క భాప్తీస్మము పొందిన విశ్వాసి [I కొరింధీ 3:6].

[iii] పరిశుద్ధాత్మ భాప్తీస్మము పొందిన సంఘము [I కొరింధీ 3:9; ఎఫేసీ 2:19-22].

[iv] నిత్య నివాసస్థలములు [నూతన యెరుషలేము, క్రొత్త ఆకాశము, క్రొత్తభూమి] [ప్రక 21:1-3].

3. ప్రత్యక్షపు గుడారము ఎన్ని భాగములుగా విభజింపబడెను ? అవి ఏవి? ప్రత్యక్షపు గుడారములో ఏఏ భాగములో ఎవరెవరు సేవ చేసిరి?

ప్రత్యక్షపు గుడారమును మూడు భాగములుగా విభజింపబడెను :-

[i] బయటి ఆవరణము [ii] పరిశుద్ధ స్థలము [iii] అతి పరిశుద్ధ స్థలము

అతి పరిశుద్ధ స్థలములోనికి ప్రధానయాజకుడు మాత్రమే ప్రవేశించి సేవ చేయును. బయట ప్రాకారములోను పరిశుద్ధ స్థలములోను యాజకులు ప్రవేశించి సేవ చేసిరి. బయట ఆవరణములో సేవ చేసిన లేవీయులు, ప్రధాన యాజకునికిని, యాజకులకును ప్రత్యక్షపు గుడారము యొక్క పరిచర్య పనులలో సహాయము చేసిరి.

## V. <u>వివరించి వ్రాయుము</u>:

1. దేవుడు ఎల్లప్పుడును తన జనుల మధ్యలో నివాసము చేయగోరుచున్నాడు, అనునది మనము ఏవిధముగా తెలుసుకొనవచ్చును ? వివరించుము.

దేవుడు మొదట నరుడైన ఆదామును సృష్టించి, అతనిని ఏదోను తోటలో ఉంచెను [ఆది2:8]. హవ్వ అతనికి సాటియైన సహాయముగా ఇవ్వబడెను..దేవుడు వారిని తోటలో కలసికొనుచుండెను. వారు దేవునితో సన్నిహితమైన సహవాసము కలిగియుండు సాటిలేని భాగ్యముగలవారుగా యుండిరి. ఈవిధముగా దేవుడు మనుష్యునితో నివాసము చేసెను. .

అయితే మనుష్యుడు తన అవిధేయత నిమిత్తము పాపములో పడపోయెను. అందువలన, దేవుడు వానిని తోటనుండి వెళ్లగొట్టవలసివచ్చెను, అయినప్పటికిని,తన జనుల మధ్యలో నివాసము చేయవలెనను ఎడతెగని వాంచ దేవుని కుండెను. అటుతరువాత ఆయన అబ్రాహాముద్వారాను, అతని సంతానము ద్వారాను ఒక గుంపు జనులను - నాలుగు వందలు సంవత్సరములు ఐగుప్తు దేశములో దాసత్వములో ఉండిన ఇశ్రాయేలీ యులను ప్రత్యేకపరచెను [ఆది 15:13]. దేవుడు వారిని విమోచించి అరణ్యమునకు తోడుకొనివచ్చి, తాను ఇశ్రాయేలీయుల మధ్యలో నివసించునట్లు తనకు ఒక పరిశుద్ధ స్థలమును నిర్మించవలెనని మోషేతో చెప్పెను[నిర్గమ 25:8].

ఆ విధముగా తన జనుల మధ్యలో తాను నివసించవలెనను తన కున్న కోరికను దేవుడు బయలుపరచెను.దీనినిబట్టి,దేవుడు ఎల్లప్పుడు టన జనుల మధ్యలో నివాసము చేయగోరుచున్నాడు అనునది మనమతెలుసుకొనుచున్నాము..

**VI.** **నీతిబోధ** :- దేవుడు మనకొరకు ఉంచిన మిక్కిలి ఉన్నతమైనవాటిని, శ్రేష్టమైనవాటిని మనము పొందగోరినయెడల, అందుకు తగిన విలువను చెల్లించుటకును, మన సమస్తమైన భూసంబంధమైన లాభములను, గొప్పతనములను, మహిమను విడుచిపెట్టుటకు మనము సిద్దముగా ఉండవలెను

- - - -

Stanadard - 10 పాఠము - 8

## ప్రత్యక్షపు గుడారము [భాగము - II]

**[బయటి ఆవరణము]**

**I.** **కంఠత వాక్యము:**

**I దెస్సలొనీకయులకు. 4:3-7**:- మీరు పరిశుద్ధులగుటయే, అనగా మీరు జారత్వమునకు దూరముగా ఉండుటయే దేవుని చిత్తము.

మీలో ప్రతివాడును, దేవుని ఎరుగని అన్యజనులవలె కామాభిలాషయందు కాక, పరిశుద్ధత

యందును ఘనతయందును తన తన ఘటమును ఎట్లు కాపాడుకొనవలెనో అది యెరిగి యుండుటయే దేవుని చిత్తము.

ఈ విషయమందెవడును అతిక్రమించి తన సహోదరునుకి మోసము చేయకుండ వలెను. ఎందుకనగా మేము పూర్వము మీతో చెప్పి సాక్షమిచ్చిన ప్రకారము ప్రభువు వీటన్నిటి విషయమై ప్రతిదండన చేయువాడు.

పరిశుద్ధులగుటకే దేవుడు మనలను పిలిచెనుగాని అపవిత్రులుగా ఉండుటకు పిలువలేదు.

## II. ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము:

1 ప్రత్యక్షపు గుడారములో బయట ఆవరణము యొక్క కొలతలు ఏమి ?

బయట వరణము యొక్క పొడవు, వెడల్పు, ఎత్తు వరుసగా **100, 50 5** మూరలు [సిలబస్].

2. బయట ఆవరణములో ఉంచబడిన వస్తువులు ఏవి ?

ఒక ఇత్తడి బలిపీఠము, ఒక ఇత్తడి గంగాళము [సిలబస్].

3. ఇత్తడి దేనిని చూపుచున్నది ?

ఇత్తడి కృపను చూపుచున్నది [సిలబస్].

4. సమర్పించుకొను జీవితము ఎచ్చట ప్రార<భించుచున్నది ?

సమర్పించుకొను జీవితము బలిపీఠములో ప్రారంభమగుచున్నది. [సిలబస్]

5. ఇశ్రాయేలీయులలో ఎవరు బయట ఆవరణములోనికి ప్రవేశించగలరు ? అందులో ఎవరు సేవచేయగలరు ?

సున్నతి పొందిన ఏ ఇశ్రాయేలీయుడైనను బయట ఆవరణములోనికి ప్రవేశించవచ్చును. అందులో లేవీయులు మాత్రమే సేవచేయగలరు. [సిలబస్]

6. దేవుడు ఎవరిని పరిశుద్ధపరచి, సపూర్ణపరచి, ఆ దినమువరకు కాపాడుటకు శక్తిమంతుడై యున్నాడు ?

తమ్మును దేవునికి అప్పగించుకొనువారిని ఆయన పరిశుద్ధపరచి, సపూర్ణపరచి ఆ దినము వరకు కాపాడుటకు శక్తిమంతుడైయున్నాడు [II తిమోతి 1:12].

7. బలిపీఠము పలకలతో గుల్లగా చేయబడియుండెను. దీని ఆత్మీయ భావమేమి ?

యేసు ఏ విధముగా తన్నుతానే సంపూర్తిగా రిక్తునిగా చేసికొనెననుటను చూపుచున్నది. [ఫిలిప్పీ 2:6-8]

8. మనము కృపతో నింపబడుటకు మనమేమి చేయవలెను ?

కృపతో నింపబడునట్లుగా మనలను మనమే రిక్తులునుగా చేసుకొనవలెను [II కొరిథీ 8:9]

9. బలిపీఠము యొక్క నాలుగు కొమ్ములు దేనిని చూపుచున్నది ?

సంపూర్ణబలియైన యేసు లోకముయొక్క నాలుగు దిక్కులకును రక్షకుడుగా ఉన్నాడనుట చూపుచున్నది [సిలబస్].

10. బలిపీఠము యొక్క కొమ్ములు ఎవరిని చూపుచున్నది ?

బలిపీఠముయొక్క కొమ్ములు మన రక్షణ శృంగమైన క్రీస్తును చూపుచున్నది. [లూకా 1:75]

11. ప్రత్యక్షపు గుడారములో ఇత్తడి గంగాళము ఎచ్చట ఉంచబడెను ?

ఇత్తడి గంగాళము బయటి ఆవరణములో, ప్రత్యక్షపుగుడారమునకు బలిపీఠమునకు నడుమ ఉంచబడెను. [సిలబస్]

12. ఇత్తడి గంగాళము దేనిని చూపుచున్నది ?

ఇత్తడి గంగాళము, నీటి బాప్తీస్మము ద్వారా మనము పొందు ఆశీర్వాదములను చూపుచున్నది. [సిలబస్]

13. నీళ్లు దేనిని చూపుచున్నది ?

నీళ్లు దేవుని వాక్యముచేత కలుగు పవిత్రపరచబడుటను చూపుచున్నది.[ఎఫెసీ 5:25.26]

14. గంగాళము యొక్క కొలతలు పేర్కొనబడలేదు అనునది దేనిని చూపుచున్నది ?

అపరిమితమైన దేవుని కృపను చూపుచున్నది. [సిలబస్]

15. మన జీవితకాలమంతయు మనము ఎందుకు బాప్తీస్మము బోధించు సత్యప్రకారము జీవించవలెను ?

మనము అతిపరిశుద్ధస్థలములోనికి ప్రవేశించుటకు లేక ప్రభువుయొక్క రహస్య రాకడలో కొనిపోబడుటకు, మన జీవితకాలమంతయు భాప్తీస్మము బోధించు సత్యప్రకారము జీవించవలెను. [సిలబస్]

16. ఫాత వస్త్రములను పరిత్యజించుట [తీసివేయుట]  దేనిని చూపుచున్నది ?

పాత వస్త్రములను పరిత్యజించుట [తీసివేయుట] అనునది , పాపములను ఒప్పుకొనుటను చూపుచున్నది, [సిలబస్]

17. క్రొత్త వస్త్రములను ధరించుకొట దేనిని చూపుచున్నది ?

క్రొత్త వస్త్రములను ధరించుకొనుట అనునది, బాప్తీస్మములో క్రీస్తును ధరించుకొనుటను చూపుచున్నది [గలతీ 3:27].

**III.** **<u>క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయుము</u>:**

1. ప్రత్యక్షపు గుడారములయొక్క బయటి ఆవరణములోనికి ఎవరు ప్రవేషించగలరు? అందులో సేవ చేయువారు ఎవరు ?

    సున్నతి పొందిన ఏ ఇశ్రాయేలీయుడైనను అందులోనికి ప్రవేశించవచ్చును. అందులో సేవ చేయువారు లేవీయులు మాత్రమే. [సిలబస్]

2. పాత నిబంధన కాలములో  దేవుడు, మనుష్యుడు కలసికొను స్థలము ఏది ? దేని ద్వారా కలసికొనిరి ?

    దేవుడు, మనుష్యుడు బలి ద్వారా కలసికొను స్థలమే బలిపీఠము [సిలబస్].

3. బలి పీఠము యొక్క కొలతలు ఏవి? అది దేనిని చూపుచున్నది ?

    బలిపీఠము యొక్క **పొడవు, వెడల్పు, ఎత్తు**, వరుసగా **5, 5, 3** మూరలు

    5 - పంచేంద్రియములుగల మనుష్యుని సూచించుచున్నది.

    3 - త్రిత్వదేవుని సూచించుచున్నది.

4. బలిపీఠము ఎవరిని సూచించుచున్నది ?

    బలిపీఠము సంపూర్ణ మనుష్యుడును, సంపూర్ణ దేవుడునైన యేసును సూచించుచున్నది. యేసు మనకొరకు కల్వరీలో తన్నుతానే సంపూర్ణ బలిగా అర్పించుకొనెను [సిలబస్].

5. బలిపీఠము కర్రతో చేయబడెను. ఇది దేనిని సూచించుచున్నది ?

    ఇది యేసు మనుష్యరూపమును ధరించుకొనుట వలనను, సిలువ మీద ఆయన మరణించుట ద్వారాను
    ఏవిధముగా బలహీనుడాయెననుటను చూపుచున్నది. [I కొరింథీ 13:4].

6. బలిపీఠము మీదనున్న అగ్ని దేనిని సూచించుచున్నది ?

    బలిపీఠముమీదనున్న అగ్ని, అగ్నివంటి శోధనలు మరియు సమస్తమును దహింపగలిగిన పరిశుద్ధాత్మ అగ్నినికూడా చూపుచున్నది [సిలబస్].

7. బాప్తీస్మము ద్వారా మనము దేనికి మరణించుచున్నాము?దేనిని నిలిపివేయు చున్నాము
?

బాప్తిస్మము ద్వారా మనము పాపమునకును లౌకికమునకును మరణించుచున్నాము. ఈ లోక మర్యాదను అనుసరించుటను నిలిపివేయుచున్నాము [సిలబస్]. .

8. మనము ఎందుకు దేవుని యొద్దనుండి కృపను కొలతలేకుండ పొందవలెను ?

మనము ప్రతి దినమును, మన శరీరముయొక్క ప్రతి అవయవమును మనము దేవునికి అప్పగించుకొని, క్రమేన మరణించుచు యుండుటకు దేవుని యొద్దనుండి కృపను కొలతలేకుండ మనము పొందవలెను. [సిలబస్]

9. నీళ్లతో చేతులను కాళ్లను కడుగుకొనుట దేనిని చూచించుచున్నది ?

దేవుని వాక్యము యొక్క వెలుగులో మన క్రియలను ప్రవర్తనలను పవిత్రపరచుకొనుటను చూపుచున్నది. [సిలబస్].

10. అహరోనును అతని కుమారులును పరిశుద్ధ స్థలములోనికి సేవ చేయుటకు వెళ్లునప్పుడును, వెలుపలికి వచ్చునప్పుడును, ఏమి చేయవలసియుండెను ?

అహరోనును అతని కుమారులును పరిశుద్ధ స్థలములోనికి సేవ చేయుటకు వెళ్లునప్పుడును, బయటికి వచ్చునప్పుడును ఒక్కొక్క పర్యాయమును, గంగాళము యొద్ద తమ చేతులను కాళ్లను కడుగుకొనవలెను. [సిలబస్]

IV. **<u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u>**:

1. బలిపీఠము మీద బలులు దహించుటవలన యేర్పడు తీవ్రమైన వేడిమిని ఏవిధముగా భరించగలిగినదిగా యుండెను ?దీమూలముగా మనము తెలుసుకొను ఆత్మీయ అర్థమేమి ? గంగాళము యొక్క కొలతలు పేర్కొనబడలేదు దీని ఆత్మీయ అర్థమేమి ?

బపీఠము తుమ్మ కర్రతో చేయబడి, ఇత్తడి రేకుతో పొదిగించబడెను. ఇందువలన బలిపీఠము, బలులు దహింపబడుటవలన యేర్పడు తీవ్రమైన వేడిమిని భరించగలిగినదిగా యుండెను. ఇత్తడి కృపను చూపుచున్నది, మనకు కృప ఉన్నయెడల మాత్రమే మన యొక్క అన్ని శోధనలను, కష్టములను మనముసహించగలము. [సిలబస్]

గంగాళము యొక్క కొలతలు పేర్కొనబడలేదు. ఇది అపరిమితమైన దేవుని కృపను చూపుచున్నది. మనము దేవుని యొద్దనుండి ఎంత పరిమాణమైనను కృప పొందగలము. దానికి పరిమితి లేదు. ప్రతి దినము మన శరీరముయొక్క ప్రతి అవయవమును మనము దేవునికి అప్పగించుకొని, క్రమేణ మరణించుచు  యుండుటకు దేవునియొద్దనుండి కృపను కొలతలేకుండ పొందవలెను. అప్పుడు దేవుని వాక్యము మనలను జీవింపజేయును

మనము ప్రతిదినము మనలను పాపము విషయమై మృతులుగాను, దేవుని విషయమై క్రీస్తుయేసునునందు సజీవులముగా యెంచుకొనవలెను. [రోమా 6:11]

**V. <u>వివరించి వ్రాయుము</u>:**

1. బయటి ఆవరణములో ఉంచబడిన ఇత్తడి బలిపీఠమును గూర్చియు, దాని ఆత్మీయ అర్థమును వాక్యాధారముతో వ్రాయుము ?

**<u>బలిపీఠము</u>** :- ఇత్తడి బలిపీఠము ప్రత్యక్షపు గుడారమైన నివాసస్థలముయొక్క ద్వారము యెడుట, అనగా బయటి ఆవఅణములో ఉంచబడెను. ఇది తుమ్మ కర్రతో చేయబడి, ఇత్తడి రేకుతో పొదిగింపబడెను.ఇందువలన బలిపీఠము, బలులు దహింపబడుట వలన యేర్పడు తీవ్రమైన వేడిమిని భరించగలిగినదిగా యుండెను.ఇత్తడి కృపను చూపుచున్నది, మనకు కృప ఉన్నయెడల మాత్రమే మన యొక్క అన్ని శోధనలను, కష్టములను మనము సహించగలము.

దేవుడు, మనుష్యుడు బలి ద్వారా కలసికొను స్థలమే బలిపీఠము. బలిపీఠము యొక్క **పొడవు, వెడల్పు, ఎత్తు**, వరుసగా **5, 5, 3** మూరలు.

5 - పంచేంద్రియములుగల మనుష్యుని సూచించుచున్నది.

3 - త్రిత్వదేవుని సూచించుచున్నది

మరియొక విధముగా చెప్పిన యెడల, బలిపీఠము సంపూర్ణ మనుష్యుడును, సంపూర్ణ దేవుడునైన యేసును సూచించుచున్నది. యేసు మనకొరకు కల్వరీలో తన్నుతానే సంపూర్ణ బలిగా అర్పించుకొనెను.

5 మూరలు పొడవు x 5 మూరలు వెడల్పు, 5 - మనుష్యుని చూపుచున్నది. తన మీద ఉంచబడిన ఏ బలి వస్తువునైనను బలిపీఠము భరించి, బలిగా అంగీకరించి, దహించి బూడిదగా మార్చగలదు.

సమర్పించుకొను జీవితము బలిపీఠములో ప్రారంభమగుచున్నదనుటను ఇది చూపుచున్నది. తమ్మును దేవునికి అప్పగించుకొనువారిని ఆయన పరిశుద్ధపరచి, సంపూర్ణపరచి, ఆ దినమువరకు కాపాడుటకు శక్తిమంతుడై యున్నాడు. [II తిమోతీ 1:12]

బలిపీఠము కర్రతో చేయబడెను. ఇది యేసు మనుష్యరూపమును ధరించుకొనుట వలనను, సిలువ మీద ఆయన మరణించుట ద్వారాను ఏ విధముగ బలహీనుడాయె ననుటను చూపుచున్నది. [I కొరింథీ 13:4]. బలిపీఠముమీదనున్న అగ్ని, అగ్నివంటి శోధనలు మరియు సమస్తమును దహింపగలిగిన పరిశుద్ధాత్మ అగ్నినికూడా చూపుచున్నది

బలిపీఠము పలకలతో గుల్లగా చేయబడియుండెను. యేసు ఏ విధముగా తన్ను తానే సంపూర్తిగా రిక్తునిగా చేసికొనేననుటను చూపుచున్నది [ఫిలిప్పీ 2:6-8]. మనముకూడ కృపతో నింపబడునట్లుగా మనలను మనమే రిక్తులునుగా చేసికొనవలెను. [II కొరిధీ 8:9].

**బలిపీఠము యొక్క నాలుగు కొమ్ములు -** సంపూర్ణబలియైన యేసు లోకముయొక్క నాలుగు దిక్కులకును రక్షకుడుగా ఉన్నాడు. "కొమ్ములు" మన రక్షణ శృంగమైన క్రీస్తును చూపుచున్నది. [లూకా 1:68 -75]

VI. <u>**వివరముగాను తేటగాను వ్రాయుము**</u>:

1. ఇత్తడి గంగాళము కలుగజేయబడిన విధమును. దాని ఆత్మీయ అర్ధములను వివరించి వ్రాయుము ?

**ఇత్తడి గంగాళము:** ఇది, బయటి ఆవరణములో, ప్రత్యక్షపు గుడారమునకు బలిపీఠమునకు నడుమ ఉంచబడెను. ఇది ఒక గంగాళమును, ఒక దిమ్మను కలిగి యుండెను. గంగాళము నీటి బాప్తీస్మముద్వారా మనము పొందు ఆశీర్వాదములను చూపుచున్నది.

ప్రత్యక్షపు గుడారముయొక్క ద్వారమున సేవకురాండ్ర అద్దముతో గంగాళము చేయబడెను [నిర్గమ 38:8]. ఇశ్రాయేలీయులలో స్త్రీలు తమ ముఖములను చూచు కొనుటకు ఇత్తడి అద్దములను ఉపయోగించి, ఐగుప్తు స్త్రీలతో తమ్మును పోల్చి చూచుకొని, తమ్మును తామే అలంకరించుకొనిరి. బాప్తీస్మములో, మనము పాపమునకును, లౌకిక మునకు మరణించుచున్నాము. ఈ లోక మర్యాదను అనుసరించుటను నిలిపివేయు చున్నాము.

గంగాళము నీళ్లతో నింపబడియుండెను. నీళ్లు దేవుని వాక్యముచేత కలుగు పవిత్రపరచబడుటను చూపుచున్నది [ఎఫేసీ 5:25-27].

ఇది ఇత్తడితో చేయబడెను. ఇత్తడి కృపను సూచించుచున్నది. గంగాళము యొక్క కొలతలు పేర్కొనబడలేదు. ఇది అపరిమితమైన దేవుని కృపను చూపుచున్నది. మనము దేవుని యొద్దనుండి ఎంత పరిమాణమైనను కృప పొందగలము దానికి పరిమితి లేదు. ప్రతి దినము మన శరీరముయొక్క ప్రతి అవయవమును మనము దేవునికి అప్పగించుకొని, క్రమేణ మరణించుచు యుండుటకు దేవునియొద్దనుండి కృపను కొలతలేకుండ మనము పొందవలెను. అప్పుడు దేవుని వాక్యము మనలను జీవింప

జేయును. మనము ప్రతిదినము మనలను పాపము విషయమై మృతులుగాను, దేవుని విషయమై క్రీస్తుయేసునందు సజీవులముగా యేంచుకొనవలెను. [రోమా 6:11]

నీళ్లతో చేతులను కాళ్లను కడుగుకొనుట అనునది, దేవుని వాక్యము యొక్క వెలుగులో మన క్రియలను ప్రవర్తనలను పవిత్రపరచుకొనుటను చూపుచున్నది.

అహరోనును అతని కుమారులును పరిశుద్ధ స్థలములోనికి సేవ చేయుటకు వెళ్లునప్పుడును, బయటికి వచ్చునప్పుడును ఒక్కొక్క పర్యాయమును, గంగాళము యొద్ద తమ చేతులను కాళ్లను కడుగుకొనవలెను. ఈ విధముగా క్రమముగా చేయుటవలన అహరోను సంవత్సరములో ఒక దినమున అతిపరిశుద్ధస్థలములోనికి ప్రవేశించగలిగెను. అదే విధముగా,మనము అతిపరిశుద్ధ స్థలములోనికి ప్రవేశించుటకు లేక ప్రభువుయొక్క రహస్య రాకడలో కొనిపోబడుటకు, మన జీవితకాలమంతయు భాప్తీస్మము బోధించు సత్యప్రకారము జీవించవలెను.

పాత వస్త్రములను పరిత్యజించుట [తీసివేయుట] అనునది , పాపములను ఒప్పు కొనుటను చూపుచున్నది. క్రొత్త వస్త్రములను ధరించుకొనుట అనునది, బాప్తీస్మములో క్రీస్తును ధరించుకొనుటను చూపుచున్నది. [గలతీ 3:27]

**VII.** **నీతిబోధ** :- మన శరీరమును పరిశుద్ధతయందును, ఘనతయందును కాపాడుకొనుచు దేవుని చిత్తము చేయుటకు మనలను మనమే సజీవయాగముగా ఆయణకు సమర్పించుకొనవలెను.

- - - - -

Stanadard - 10 పాఠము - 9

## ప్రత్యక్షపు గుడారము [భాగము - III]

### [పరిశుద్ధస్థలము]

**I.** **కంఠత వాక్యము:**

**హెబ్రీయులకు. 5: 7-10** : శరీరధారియైయున్న దినములలో మహా రోధనతోను, కన్నీళ్లతోను తన్ను మరణమునుండి రక్షింపగల వానికి ప్రార్థనలను యాచనలను సమర్పించి భయభక్తులు కలిగి యున్నందున ఆయన అంగీకరింపబడెను.

ఆయన కుమారుడైయుండియు తాను పొందిన శ్రమలవలన విధేయతను నేర్చుకొనెను.

మరియు ఆయన సంపూర్ణసిద్ధి పొందినవాడై, మెల్కీసెదెకు యొక్క క్రమములో చేరిన ప్రధానయాజకుడని దేవుని చేత పిలువబడి, తనకు విధేయులైన వారందరికిని నిత్య రక్షణకు కారకుడాయెను.

## II. ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము:

1. పరిశుద్ధస్థలము యొక్క కొలతలు ఏవి ?

   పరిశుద్ధస్థలముయొక్క పొడవు, వెడల్పు, ఎత్తు వరుసగా **20, 10,10** మూరలు [సిలబస్].

2. పరిశుద్ధస్థలములోయున్న ముఖ్యమైన వస్తువులు ఏవి ?

   1. ధూపవేదిక 2. దీపవృక్షము 3. సన్నిధిరొట్టెల బల్ల [సిలబస్]

3. ప్రత్యక్షపు గుడారమందు ధూపవేదిక ఎచ్చట ఉంచబడెను ?

   ధూపవేదిక పరిశుద్ధస్థలములో అడ్డుతెర యెదుట ఉంచబడెను [నిర్గమ 30:6].

4. ధూపవేదిక యొక్క కొలతలు ఏమి ?

   ధూపవేదిక పొడవు 1 మూర, వెడల్పు 1 మూర, ఎత్తు 2 మూరలు

5. ధూపము దేనిని సూచించుచున్నది ?

   ధూపము ప్రార్థనను సూచించుచున్నది [ప్రక 5:8]

6. ధూపవేదిక దేనిని సూచించుచున్నది ?

   ధూపవేదిక అనునది, తమ ప్రాణమును తమ కెంతమాత్రమును ప్రియమైనదిగా యెంచుకొనక, ప్రార్థనలో తమ ప్రాణమును కుమ్మరించు పరిశుద్ధులను సూచించుచున్నది [సిలబస్]

7. ప్రార్థనా సేవలో మనమెదుర్కొను శ్రమలను ఏవిధముగా జయించవలెను ?

   విశ్వాసము వలన జయించవలెను [సిలబస్].

8. దీపవృక్షము దేనికి ఛాయగా ఉన్నది ?

   దీపవృక్షము క్రొత్త నిబంధన సంఘమునకు ఛాయగా ఉన్నది [ప్రక 1:20]

9. దీపవృక్షముయొక్క ప్రకాండము ఎవరిని సూచించుచున్నది ?

   దీపవృక్షము యొక్క ప్రకాండము అపోస్తలులను ప్రవక్తలను సూచించుచున్నది.[సిలబస్]

10. దీపవృక్షము యొక్క దిమ్మ ఎవరిని సూచించుచున్నది ?

    దిమ్మ క్రీస్తును సూచించుచున్నది [సిలబస్].

11. దేవుని రాజ్యములను గూర్చిన మర్మములను క్రీస్తు ఎవరికి బయలుపరచును ?

అపోస్తులులకు, ప్రవక్తలకును బయలుపరచును. [సిలబస్]

12. దీపవృక్షములోయున్న పండు దేనిని సూచించుచున్నది ?

సంపూర్ణతను సూచించుచున్నది. [సిలబస్]

13. దీపవృక్షములోయున్న దీపములు దేనిని సూచించుచున్నది ?

వరములను, సేవలను సూచించుచున్నది [సిలబస్].

14. సంఘములో వరములు ప్రకాశించనియెడల, సంఘము ఎటువంటి స్థితిలో ఉండును ?

సంఘము అంధకారములో ఉండును. [సిలబస్]

15. సన్నిధి రొట్టెల బల్లయొక్క కొలతలు ఏవి ?

సన్నిఢి రొట్టెల బల్ల పొడవు 2 మూరలు, వెడల్పు 1 మూర, ఎత్తు 1 1/2 మూరలు [సిలబస్]

16. 12 అను సంఖ్య ఎవరిని చూపుచున్నది ?

అపోస్తులులను చూపుచున్నది. [సిలబస్]

17. సేరులో 10 [పది] అను సంఖ్య దేనిని చూపుచున్నది ?

ధర్మ శాస్త్రమును లేక పది ఆజ్ఞలను చూపుచున్నది. [సిలబస్]

18. సేరు సేరు [తూములో రెండేసి పదియవవంతుల] అను రెండుసంఖ్య దేనిని చూపుచున్నది ?

క్రొత్త నిబంధనలో దేవునియందుగల ప్రేమ, తన పొరుగువానిమీదగల ప్రేమ అను ప్రేమ యొక్క రెండు ఆజ్ఞలుగా క్లుప్తముగా చెప్పబడెను [మత్తయి 22:36-40].

19. రెండు దొంతులు అనుట, రెండు అను సంఖ్య దేనిని చూపుచున్నది ?

సాక్ష్యపు జీవితమును చూపుచున్నది. [సిలబస్]

20. బల్లమీదనున్న జవ దేనిని చూపుచున్నది ?

దేవునియొక్క నమ్మకమైన సేవకులు పొందు మహిమ కిరీటమును చూపుచున్నది.[I పేతురు 5:4]

**III.** **<u>క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయుము</u>**:

1. పాత నిబంధన కాలములో పరిశుద్ధస్థలములో సేవ చేయుటకు ఎవరు వెళ్లుచుండిరి ?

అహరోనును అతని కుమారులైన యాజకులును సంవత్సరములోని అన్ని దినములును సేవ చేయుటకు అందులోనికి వెళ్లిరి. [నిర్గమ 28:43]

2. ధూపవేదిక మేలిమి బంగారు రేకుతో పొదిగించబడెను అనునది దేనిని చూపుచున్నది ?

ధూపవేదిక మేలిమి బంగారు రేకుతో పొదిగించబడెను అనునది, మనము విశ్వాసముతో ప్రార్థించవలెననుటను చూపుచున్నది.. ప్రార్ధనా సేవలో మనమెదుర్కొను శ్రమలు విశ్వాసము వలన జయింపబడవలెను. మనమి ధైర్యముగా పోరాడవలెను.

3. ధూపవేదికకు ఎన్ని కొమ్ములు ఉండెను ? అది దేనిని చూపుచున్నది ?

ధూపవేదికకు నాలుగు కొమ్ములు ఉండెను. కొమ్ములు, ప్రార్ధన ద్వారా మనము పొందు శక్తిని చూపుచున్నది. ఈ శక్తి నాలుగు ప్రక్కలలోనుండి వచ్చు శోధలనుండి మనలను కాపాడగలదైయున్నది.

4. ప్రొద్దున ధూపము వేయుట అనునది, దేనిని చూపుచున్నది ?

ప్రొద్ధున ధూపము వేయుట అనునది, మన జీవితములో అందకారము తొలగించబడునప్పుడు ప్రార్ధనా జీవితము ఆరంబమగుచున్నదనుటను చూపుచున్నది.

5. ప్రదీపములను వెలిగించునప్పుడు ధూపము వేయుట అనునది దేనిని చూపుచున్నది ?

ప్రదీపములను వెలిగించునప్పుడు ధూపము వేయుట అనునది, దేవుని వాక్యమునుండి దొరుకు ప్రకటనల ద్వారా మన ప్రార్ధనా జీవితము నూతన పరచబదుచున్న దనుటను చూపుచున్నది.

6. ప్రదీపములను చక్కపరచునప్పుడు ధూఫము వేయుట అనునది దేనిని చూపుచున్నది ?

ప్రదీపములను చక్కపరచునప్పుడు ధూపము వేయుట అనునది, మన జీవితమును మనము పరిశుద్ధపరచుకొనునప్పుడు ప్రార్ధనా జీవితము నూతనపరచబడు చున్నదనుటను చూపుచున్నది.

7. దీపవృక్షము నలువది వీసెలమేలిమి బంగారుతో నకిషిపనిగా చేయబడెను అనునది, దేనిని చూపుచున్నది ?

బంగారు విశ్వాసమును చూపుచున్నది. [I పేతురు 1:7]. పరిశుద్ధాత్మ బాప్తీస్మము పొందిన  జనులందరును ఏ విధముగా విశ్వాసముయొక్క [బంగారము] ఏకత్వములోనికి తీసుకొనిరాబడి,, సంపూర్ణులుగా చేయబడుచున్నారనుటను ఇది చూపుచున్నది.

8. దీపవృక్షముయొక్క దిమ్మను గురించి వ్రాయుము ?

దిమ్మలేకుండ దీపవృక్షము నిలువబడలేదు. దిమ్మ క్రీస్తును చూపుచున్నది. సంఘము అను శరీరమునకు ఆయనే శిరస్సు. ఆయన మనలను భరించుచున్నాడు. మనము ఆయనకు విధేయులమై అణిగి యుండవలెను [కొలొస్స 1:18; 2:10; ఎఫేసీ 1:22.23]

9. దీపవృక్షముయొక్క ఆరు కొమ్ములు దేనిని చూపుచున్నవి ?

I కొరింథీయులకు 12:18 లో పేర్కొనబడినదానిలో నున్న అపోస్తులులను, ప్రవక్తలను గాకుండ, ఇతర ఆరు సేవలైన అద్భుతములను, స్వస్థపరచు కృపావరములు, ఉపకారములు, ప్రభుత్వములు, నానా భాషలు మాట్లాడుట చూపుచున్నది

10. దీపవృక్షముయొక్క ఆరు కొమ్మలును ప్రకాండమునుండియే బయలుదేరెను అనునది దేనిని చూపుచున్నది ?

పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మము పొందినవారు ఎంతగా వరములు పొంది యున్నను, అపోస్తులులు, ప్రవక్తలు అనువారియొక్క ఉపదేశములను సంపూర్ణముగా అంగీకరించి, వారి సహవాసములో నిలిచియున్నప్పుడు మాత్రమే వారు ప్రభువుయొక్క రాకడలో కొనిపోబడగలరనుటను చూపుచున్నది.. [సిలబస్]

11. దీపవృక్షములోయున్న పువ్వు దేనిని చూపుచున్నది ?

మనము ప్రేమ, విశ్వాసము, పరిశుద్ధత, దేవుని చిత్తము మొదలైనవాటియొక్క సంపూర్ణతలో ఎదుగునప్పుడు ఇతరులకు సువాసనగా ఉందుము అనునది చూపుచున్నది. [II కొరింథీ 2:15,16]

12. దీపవృక్షముయొక్క దీపములు నిత్యము - రాత్రింబగల్లు వెలుగుచుండవలెను, దాని భావమేమి ?

దేవుడు మన జీవితములో రాత్రింబగల్లు క్రియచేయవలెనని కోరుచున్నాడు అని భావము.

13. క్రీస్తు మనలోనున్న వరములను ఏవిధముగా ప్రజ్వలింప జేయుచున్నాడు ?

క్రీస్తు మనలను పవిత్రపరచి, తన ఆత్మను మనలో కుమ్మరించి, మనలోయున్న వరములను ప్రజ్వలింప జేయుచున్నాడు.

14. సన్నిధి రొట్టెల బల్ల దేనిని చూపుచున్నది ? ఎవరికి ఛాయగా ఉన్నది ?

బల్ల ప్రభువైన యేసుక్రీస్తును చూపుచున్నది. యేసుకును దైవసేవకులకును ఛాయగా ఉన్నది. [సిలబస్]

15. సన్నిధి రొట్టె క్రొత్త నిబంధన కాలములో దేనికి ఛాయగా ఉన్నది ?

సన్నిధి రొట్టె దేవుని సేవకులను సూచించుచున్నది. సన్నిధి రొట్టెలు అతి పరిశుద్దస్థలములో ప్రవేశించువారు అనగా ప్రభువుయొక్క రాకడలో కొనిపోబడువారికి యివ్వబడుచున్న ప్రకటనలు లేక అత్మీయ ఆహారమునకు సూచనగా యున్నది.

**IV. <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u>:**

1. దీపవృక్షముయొక్క ప్రకాండములో కనబడు ఆరు కొమ్మలు దేనిని చూపుచున్నవి ? వివరించుము ?

<u>**ఆరు కొమ్మలు**</u> :- ఆరు కొమ్మలు, I కొరింధీయులకు 12:18 లో పేర్కొనబడినదానిలో నున్న అపోస్తులులను, ప్రవక్తలను గాకుండ, ఇతర ఆరు సేవలను చూపుచున్నవి. ఆరు కొమ్మలును ప్రకాండమునుండియే బయలుదేరెను. ఇది,పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మము పొందినవారు ఎంతగా వరములు పొందియున్నను, అపోస్తులులు, ప్రవక్తలు అనువారి యొక్క ఉపదేశములను సంపూర్ణముగా అంగీకరించి, వారి సఃహవాసములో నిలిచి యున్నప్పుడు మాత్రమే వారు ప్రభువుయొక్క రాకడలో కొనిపోబడగలరనుటను చూపుచున్నది. పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మము పొందిన ప్రతి యొక్కరును క్రీసు శరీరము యొక్క అవయవముగాయున్నారు.

2. దీపవృక్షముయొక్క నాలుగు మొగ్గలు బయలుపరచు సత్యములను వ్రాయుము ?

అపోస్తులులను, ప్రవక్తలనుసూచించు ప్రకాండములో నాలుగు మొగ్గలుండెననియు, ఆరు కొమ్మలలోను, ఒక్కొక్క కొమ్మలో మూడు కలశములు ఉండెననియు మనము చూచితిమి. పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మము పొందిన విశ్వాసులు అపోస్తులతో సహవాసము కలిగియుండుటవలన దేవుని చిత్తము చేయు జీవితమును సేర్చుకొని, మిగిలిన మూడు అంశములైన ప్రేమ,విశ్వాసము పరిశుద్ధత మొదలైన వాటిలో సంపూర్ణతను పొందుటకు ఎదుగవలెను. వీటితో కలిసియుండు పువ్వు మరియు మొగ్గ [పండు] అనునది నాలుగు అంశములలో మనము సంపూర్ణతకు సాగిపోవలసిన దశలను సూచించుచున్నది. మనము కలశము దశలోనే ఆగిపోకుండ మన జీవితము ఇతరులకు సువాసనగా ఉండుటకై పువ్వులుగా వికసించవలెను. చివరికి ఫలించు దశకు చేరుకొనవలెను. ఇది సంపూర్ణత కొరకైన ఎదుగుదలను చూపుచున్నది.

3. దీపవృక్షముయొక్క దీపములు [కలశములు] చూపు ఆత్మీయ భావములు వ్రాయుము ?

**దీపము** :- , దీపము వెలుగుచుండుట అనగా సంఘములో వరములు ప్రజ్వరిల్లుటను చూపుచున్నది. వరములు ప్రకాశించనియెడల సంఘము అంధకారములో ఉండును. దీపములు నిత్యము - రాత్రింబగల్లు వెలుగుచుండవలెను. దేవుడు మన జీవితములో రాత్రింబగల్లు క్రియచేయవలెనని కోరుచున్నాడు అని అర్థము. ప్రధానయాజకుడు వత్తులను కత్తిరించి, నూనె పోసి, దీపములను వెలిగించునట్లుగా, క్రీస్తు మనలను పవిత్రపరచి, తన ఆత్మను మనలో కుమ్మరించి, మనలోయున్న వరములను ప్రజ్వలింపజేయుచున్నాడు.

4. సన్నిధి రొట్టెల బల్ల, దాని కాళ్లు ఆత్మీయ రీతిగా దేనికి ఛాయగా ఉన్నది ?

**సన్నిధి రొట్టెలు** :- బల్ల, ప్రభుపైన యేసుక్రీస్తును చూచించునప్పుడు, సన్నిధి రొట్టె, దేవుని సేవకులను చూచించుచున్నది. బల్ల, దేవుని సేవకులను చూచించునప్పుడు,, సన్నిధి రొట్టెలు, అతిపరిశుద్ధస్థలములో ప్రవేశించువారు అనగా ప్రభువుయొక్క రాకడలో కొనిపో బడువారికి యొవ్వబడుచున్న ప్రకటనలు లేక ఆత్మీయ ఆహారమునకు సూచనగా యున్నది.

**దానికి నాలుగు కాళ్లు ఉండెను** :- ఇది క్రొత్తనిబంధన సంఘమునకు అవసరమైన నాలుగు సంపూర్ణతలను చూపుచున్నది. ప్రేమ, విశ్వాసము, పరిశుద్ధత, దేవుని చిత్తము చేయుట మొదలగు వాటియొక్క సంపూర్ణత.

5. సన్నిధి రొట్టెలు ఎంత పిండితో ఎన్ని రొట్టెలు చేయబడెను ? క్రొత్త నిబంధనలో దీని ఆత్మీయ అర్థమేమి ? సన్నిధి రొట్టెలను రెండు దొంతులుగా ఉంచవలెను దాని ఆత్మీయ అర్థమేమి ?

ఒక్కొక్క భక్ష్యము లేక రొట్టె సేరు సేరు [తూములో రెండేసి పదియవవంతుల] పిండితో చేయబడవలెను.[లేవీయ 24:5] పది అనునది ధర్మ శాస్త్రమును లేక పది ఆజ్ఞలను చూపుచున్నది. ఇది క్రొత్త నిబంధనలో దేవునియందుగల ప్రేమ, తన పొరుగువానిమీదగల ప్రేమ అని రెండు ఆజ్ఞలుగా క్లుప్తముగా చెప్పబడెను మత్త. 22: 36-40].

**పండ్రెండు రొట్టెలు** :- 12 అను సంఖ్య అపోస్తలులను చూపుచున్నది. కాబట్టి, పండ్రెండు రొట్టెలు ప్రతిష్టగల అపోస్తలులచేత యివ్వబడు ఆత్మీయ ఆహారమును చూపుచున్నవి.

**రెండు దొంతులుగా ఉంచవలెను** :- ఇచ్చట రెండు - సాక్ష్యపు జీవితమును చూపుచున్నది. దేవుడు మనకు అనుగ్రహించుచున్న ప్రకటలను మనము ప్రసంగించుట మాత్రమే కాదు, మనము ప్రసంగించిన దాని ప్రకారము జీవించవలెను.ఏలయనగా, జనులు మన ప్రసంగము ఆలకించుట మాత్రమే కాదు, మన జీవితములను సూక్ష్మముగా

గమనించుచున్నారు. మనము వారికి సాక్షులుముగా ఉండవలెను.

6. ప్రతి విశ్రాంతి దినమున క్రొత్త రొట్టెలు ఉంచబడవలెననునదియు, సన్నిధి రొట్టెలు పురుషులు మాత్రమే తినలెను అనునది దేనిని చూపుచున్నది ? బల్ల మీద నున్న జవ దేనిని చూపుచున్నది ?

ప్రతి విశ్రాంతి దినమున క్రొత్త రొట్టెలు ఉంచబడి పాతవి తీసివేయబడెను. ఇది దేవుని సేవకులు దేవుని సన్నిధిలో కనిపెట్టి, దేవునియొద్దనుండి క్రొత్త వర్తమానములను పొంది, తాము మొదటి వాటితో సంతోషింపబడి, తరువాత వాటిని సంఘమునకు ఇవ్వవలె ననుటను చూపుచున్నది.

అహరోనును, అతని కుమారులును దాని తినవలెను. పురుషులును స్త్రీలును తినగలిగిన మన్నావలె కాక, సన్నిధి రొట్టెను పురుషులు మాత్రమే తినవలెను జయజీవితము చేయువారు లేక ప్రభువుయొక్క రహస్య రాకడకొరకు కనిపెట్టుకొనియుండు. పరిశుద్ధాత్మ అభిషేకము పొందిన దేవుని సేవకులు మరియు విశ్వాసులు మాత్రమే, దేవుని చేత యివ్వబడు బలమైన ఆహారమును భుజింపగలరనుటను ఇది చూపుచున్నది. బల్లమీదనున్న జవ, దేవునియొక్క నమ్మకమైన సేవకులు పొందు మహిమ కిరీటమును సూచించుచున్నది. [I పేతురు 5:4].

V. <u>**వివరించి వ్రాయుము**</u>:

1. ధూపవేధికను గురించియు దాని ఒక్కొక్క భాగము బయలుపరచు ఆత్మీయ సత్యమును గురించి వ్రాయుము ?

పరిశుద్ధస్థలముయొక్క పొడవు, వెడల్పు, ఎత్తు వరుసగా **20, 10,10** మూరలు. అహరోనును అతని కుమారులైన యాజకులును సంవత్సరములోని అన్ని దినములును సేవ చేయుటకు అందులోనికి వెళ్లిరి. పరిశుద్ధస్థలములో మూడు ముఖ్యమైన వస్తువులు ఉండెను, అవేవనగా :- **1. ధూపవేదిక 2. దీపవృక్షము 3. సన్నిధిరొట్టెల బల్ల.**

**ధూపవేధిక** :- ధూపవేదిక పరిశుద్ధస్థలములో అడ్డుతెర యెదుట ఉంచబడెను.ఇది తుమ్మ కర్రతో చేయబడి, మేలిమి బంగారు రేకుతో పొదిగించబడెను. దాని పొడవు 1 మూర, వెడల్పు 1 మూర, ఎత్తు 2 మూరలు. ధూపము ప్రార్ధనను సూచించుచున్నది ధూపవేదిక అనునది, తమ ప్రాణమును తమ కెంతమాత్రమును ప్రియమైనదిగా యెంచుకొనక, ప్రార్ధనలో తమ ప్రాణమును కుమ్మరించు పరిశుద్ధులను సూచించుచున్నది.

మేలిమి బంగారు రేకుతో పొదిగించబడెను అనునది, మనము విశ్వాసముతో ప్రార్థించవలెననుటను చూపుచున్నది.. ప్రార్థనా సేవలో మనమెదుర్కొను శ్రమలు విశ్వాసము
వలన జయింపబడవలెను. మనము  ధైర్యముగా ప్రార్థనలో పోరాడవలెను.

ధూపవేదికకు నాలుగు కొమ్మలు ఉండెను. కొమ్మలు, ప్రార్థన ద్వారా మనము పొందు శక్తిని చూపుచున్నది. ఈ శక్తి నాలుగు ప్రక్కలలోనుండి వచ్చు శోధలనుండి మనలను కాపాడగలదైయున్నది. [I పేతురు 1:5]  ప్రొద్దున ధూపము వేయుట అనునది, మన జీవితములో అందకారము తొలగించబడునప్పుడు ప్రార్దనా జీవితము ఆరంబ మగుచున్నదనుటను చూపుచున్నది.

ప్రదీపములను వెలిగించునప్పుడు ధూపము వేయుట అనునది, దేవుని వాక్యము నుండి దొరుకు ప్రకటనల ద్వారా మన ప్రార్ధనా జీవితము నూతన పరచబడుచున్నదనుటను చూపుచున్నది. ప్రదీపములను చక్కపరచునప్పుడు ధూపము వేయుట అనునది, మన జీవితమును మనము పరిశుద్ధపరచుకొనునప్పుడు ప్రార్దనా జీవితము నూతనపరచ బడుచున్నదనుటను చూపుచున్నది.

**VI. వివరముగాను తేటగాను వాక్యాధారముతో వ్రాయుము:**

1 దీపవృక్షముయొక్క నిర్మాణమును అది ఏవిధముగా క్రొత్త నిబంధన సంఘమునకు ఛాయగా యుండుటను వాక్యాధారముతో వివరించుము ?

దీపవృక్షము క్రొత్త నిబంధన సంఘమునకు ఛాయగా ఉన్నది [ప్రక 1:20] . ఇది నలువది వీసెలమేలిమి బంగారుతో నకిషిపనిగా చేయబడెను బంగారు విశ్వాసమును చూపుచున్నది. [I పేతురు 1:7]. పరిశుద్ధాత్మ బాప్తీస్మము పొందిన  జనులందరును ఏ విధముగా విశ్వాసముయొక్క [బంగారము] ఏకత్వములోనికి తీసుకొనిరాబడి,, సంపూర్ణులుగా చేయబడు చున్నారనుటను ఇది చూపుచున్నది.

**దిమ్మ** :- దిమ్మలేకుండ దీపవృక్షము నిలువబడలేదు. దిమ్మ క్రీస్తును చూపుచున్నది. సంఘము అను శరీరమునకు ఆయనే శిరస్సు.ఆయన మనలను భరించుచున్నాడు. మనము ఆయనకు విధేయులమై అణిగి యుండవలెను [కొలొస్స 1:18; 2:10; ఎఫేసీ 1:22.23].
**ప్రకాండము** :- దిమ్మమీద ప్రకాండము ఉండెను. అందులో నాలుగు కలశములును, నాలుగు మొగ్గలును [పండ్లు] మరియు నాలుగు పువ్వులును ఉండెను. దాని ఆరు కొమ్మలలోను, ఒక్కొక్క కొమ్మలో, ఒక్కొక్క దీపమును. మూడు కలశములును, ఒక పండును, ఒక పువ్వును ఉండెను.

ప్రకాండములోను ఒక దీపము ఉండెను. ప్రకాండము అపోస్తలులను ప్రవక్తలను సూచించుచున్నది. వారు క్రీస్తునందు వేరుపారి, స్థిరపడి యుండవలెను. వారికే క్రీస్తు దేవుని రాజ్యమునుగూర్చిన మర్మములను బయలుపరచియున్నాడు. అప్పుడు ఇతరులు వారితో సహవాసము గలవారైయుండి, వారిమీద ఆధారపడి యుండగలరు. [ఎఫేసీ 2: 19,20].

**ఆరు కొమ్మలు** :- ఆరు కొమ్మలు, I కొరింథీయులకు 12:18 లో పేర్కొనబడినదానిలో నున్న అపోస్తలులను, ప్రవక్తలను గాకుండ, ఇతర ఆరు సేవలను చూపుచున్నవి. ఆరు కొమ్మలును ప్రకాండమునుండియే బయలుదేరెను. ఇది, పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మము పొందినవారు ఎంతగా వరములు పొందియున్నను, అపోస్తలులు, ప్రవక్తలు అనువారయొక్క ఉపదేశములను సంపూర్ణముగా అంగీకరించి, వారి సఃహవాసములో నిలిచియున్నప్పుడు మాత్రమే వారు ప్రభువుయొక్క రాకడలో కొనిపోబడ గలరనుటను చూపుచున్నది. పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మము పొందిన ప్రతి యొక్కరును క్రీసు శరీరము యొక్క అవయవముగా యున్నారు.

**నాలుగు కలశములు** :- .అపోస్తలులను, ప్రవక్తలను సూచించు ప్రకాండములో నాలుగు కలశములు ఉండెననియు, ఆరు కొమ్మలలోను, ఒక్కొక్క కొమ్మలో మూడు కలశములు ఉండెననియు మనము చూచితిమి. పరిశుద్ధాత్మయుక్క బాప్తీస్మముపొందిన విశ్వాసులు అపోస్తలులతో సహవాసము కలిగియుండుటవలన దేవుని చిత్తముచేయు జీవితమును నేర్చుకొని, మిగిలిన మూడు అంశములైన ప్రేమ, విశ్వాసము, పరిశుద్ధత మొదలైనవాటిలో సంపూర్ణతను పొందుటకు ఎదుగవలెను.వీటితో కలిసియుండు పువ్వు మరియు మొగ్గ [పండు] అనునది నాలుగు అంశములలో మనము సంపూర్ణతకు సాగిపోవలసిన దశలను సూచించుచున్నవి. మనము కలశముల దశలోనే ఆగిపోకుండ మన జీవితము ఇతరులకు సువాసనగా ఉండుటకై పువ్వులుగా వికసించవలెను. చివరికి ఫలించు దశకు చేరుకొనవలెను, ఇది సంపూర్ణత కొరకైన ఎదుగుదలను చూపుచున్నది.

**దీపము** :- , దీపము వెలుగుచుండుట అనగా సంఘములో వరములు ప్రజ్వరిల్లుటను చూపుచున్నది. వరములు ప్రకాశించనియెడల సంఘము అంధకారములో ఉండును. దీపములు నిత్యము - రాత్రింబగల్లు వెలుగుచుండవలెను. దేవుడు మన జీవితములో రాత్రింబగల్లు క్రియ చేయవలెనని కోరుచున్నాడు అని అర్ధము. ప్రధానయాజకుడు వత్తులను కత్తిరించి, నూనె పోసి, దీపములను వెలిగించునట్లుగా, క్రీస్తు మనలను పవిత్రపరచి, తన ఆత్మను మనలో కుమ్మరించి, మనలోయున్న వరములను ప్రజ్వలింపజేయుచున్నాడు.

దీపవృక్షములో మొత్తము ఏడు దీపములు మాత్రమే యున్నవి. అయితే ప్రకాండములో రెండు సేవలు - అపోస్తలులు,ప్రవక్తలు అనువారియొక్క సేవలు ఇమిడియున్నవి, ఈ విధముగా దీపవృక్షము ఎనిమిది సేవలను సూచించుచున్నది. [I కొరింథీ 12:28].

2. సన్నిధి రొట్టెలు బయలుపరచు ఆత్మీయ సత్యములను వివరించి వ్రాయుము ?

**సన్నిధి రొట్టెలు** :- బల్ల, ప్రభువైన యేసుక్రీస్తును చూచించునప్పుడు, సన్నిధి రొట్టె, దేవుని సేవకులను చూచించుచున్నది. బల్ల, దేవుని సేవకులను చూచించునప్పుడు,, సన్నిధి రొట్టెలు, అతిపరిశుద్ధస్థలములో ప్రవేశించువారు అనగా ప్రభువుయొక్క రాకడలో కొనిపోబడువారికి యొవ్వబడుచున్న ప్రకటనలు లేక ఆత్మీయ ఆహారమునకు సూచనగా యున్నది.

. **దానికి నాలుగు కాళ్లు ఉండెను** :- ఇది క్రొత్తనిబంధన సంఘమునకు అవ్సరమైన నాలుగు సంపూర్ణతలను చూపుచున్నది. ప్రేమ, విశ్వాసము, పరిశుద్ధత, దేవుని చిత్తము చేయుట మొదలగు వాటియొక్క సంపూర్ణత.

**పండ్రెండు రొట్టెలు** :- 12 అను సంఖ్య అపోస్తులులను చూపుచున్నది. కాబట్టి, పండ్రెండు రొట్టెలు ప్రతిష్టగల అపోస్తులులచేత యివ్వబడు ఆత్మీయ ఆహారమును చూపుచున్నవి. ఒక్కొక్క భక్ష్యము లేక రొట్టె సేరు సేరు [తూములో రెండేసి పదియవవంతుల] పిండితో చేయబడ వలెను.[లేవీయ 24:5] పది అనునది ధర్మ శాస్త్రమును లేక పది ఆజ్ఞలను చూపుచున్నది. ఇది క్రొత్త నిబంధనలో దేవునియందుగల ప్రేమ, తన [పొరుగువానిమీదగల ప్రేమ అని రెండు ఆజ్ఞలుగా క్లుప్తముగా చెప్పబడెను [మత్త. 22: 36-40].

**రెండు దొంతులుగా ఉంచవలెను** :- ఇచ్చట రెండు - సాక్ష్యపు జీవితమును చూపుచున్నది. దేవుడు మనకు అనుగ్రహించుచున్న ప్రకటలను మనము ప్రసంగించుట మాత్రమే కాదు, మనము ప్రసంగించిన దాని ప్రకారము జీవించవలెను. ఏలయనగా, జనులు మన ప్రసంగము ఆలకించుట మాత్రమే కాదు, మన జీవితములను సూక్ష్మముగా గమనించుచున్నారు. మనము వారికి సాక్షులుముగా ఉండవలెను.

ప్రతి విశ్రాంతి దినమున క్రొత్త రొట్టెలు ఉంచబడి పాతవి తీసివేయబడెను. ఇది దేవుని సేవకులు దేవుని సన్నిధిలో కనిపెట్టి దేవునియొద్దనుండి క్రొత్త వర్తమానములను పొంది, తాము మొదటి వాటితో సంతోషింపబడి, తరువాత వాటిని సంఘమునకు
ఇవ్వవలెననుటనుచూపుచున్నది.
అహరోనును, అతని కుమారులును దాని తినవలెను. పురుషులును స్త్రీలును తినగలిగిన మన్నావలె కాక, సన్నిధి రొట్టెను పురుషులు మాత్రమే తినవలెను జయజీవితము చేయువారు లేక

ప్రభువుయొక్క రహస్య రాకడకొరకు కనిపెట్టుకొనియుండు. పరిశుద్ధాత్మ అభిషేకము పొందిన దేవుని సేవకులు మరియు విశ్వాసులు మాత్రమే, దేవుని చేత యివ్వబడు బలమైన ఆహారమును భుజింప గలరనుటను ఇది చూపుచున్నది.

బల్లమీదనున్న జవ, దేవునియొక్క నమ్మకమైన సేవకులు పొందు మహిమ కిరీటమును సూచించుచున్నది. [I పేతురు 5:4]..

VII. **నీతిబోధ** :- యేసువలె మనము ఇతరులకు రొట్టెగాను, లోకమునకు వెలుగుగాను, శక్తివంతమైన గెలుపునొందు ప్రార్థనద్వారా జయవీరులముగాను ఉండవలెను.

- - - - -

Stanadard -10 పాఠము - 10

## ప్రత్యక్షపు గుడారము [భాగము - IV]

### [అతిపరిశుద్ధస్థలము]

I. **కంఠత వాక్యము** :

**హెబ్రీయులకు. 4:16** :- గనుక మనము కనికరింపబడి సమయోచితమైన సహాయము కొరకు కృప పొందునట్లు ధైర్యముతో కృపాసనమునొద్దకు చేరుదము.

**II. ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము:**

1. అతిపరిశుద్ధస్థలము, పరిశుద్ధస్థలమునుండి ఏవిధముగా వేరుచేయబడెను ? దాని కొలతలు, అందులో ఉన్న ఉపకరణములు ఏవి ?

   అతిపరిశుద్ధస్థలము, పరిశుద్ధస్థలమునుండి అడ్డుతెరవలన వేరుచేయబడెను. దాని కొలతలు పొడవు, వెడల్పు, ఎత్తు వరుసగా **10, 10 10** మూరలు. అతి పరిశుద్ధస్థలములో ఉన్న ఉపకరణములు [i] నిబంధన మందసము [ii] కరుణాపీఠము [iii] కెరూబులు.

2. అతిపరిశుద్ధస్థలములో ఎవరు, ఎప్పుడు, దేనికొరకు తన చేత రక్తమును పట్టుకొని ప్రవేశించగలవాడై యుండెను ?

   అతిపరిశుద్ధస్థలములో ప్రధానయాజకుడొక్కడే సంవత్సరము ఒక్క దినము మాత్రమే రక్తమును చేత పట్టుకొని తన నిమిత్తమును, తన యింటివారి నిమిత్తమును, ఇశ్రాయేలీయుల సర్వసమాజము నిమిత్తమును, పాపమునకు ప్రాయశ్చిత్తము చేయుటకు అందులోనికి ప్రవేశించగలవాడై యుండెను.[లేవీ 16:17].

3. నిబంధన మందసముయొక్క కొలతలు ఏవి ?

నిబంధన మందసముయొక్క పొడవు, వెడల్పు, ఎత్తు వరుసగా **2 1/2, 1 1/2, 1 1/2** మూరలు [నిర్గ 37:1].

4. నిబంధన మందసము ఎవరిని చూపుచున్నది ? నిబంధన మందసము పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మము పొందిన ప్రతి ఒక్కరిని సూచించుటతోపాటు, క్రొత్త నిబంధన సంఘమంతటిని సూచించుచున్నది. ఇది దేవునితో నిబంధన చేసిన వారిని చూపుచున్నది.. [సిలబస్]

5. నిబందస మందసము చుట్టు ఉన్న జవ దేనిని చూపుచున్నది ?

నిబందన మందసము చుట్టు ఉన్న జవ, అందులో చేయవలసిన పని ముగిసినదనియు, ఇకను అందులో వేయవలసినదేమియు లేదనియు ఇది చూపుచున్నది. ఈ జవ మంచి పోరాటము పోరాడి, పరుగు కడముట్టించి, విశ్వాసమును కాపాడుకొని, ప్రభువుయొక్క రహస్య రాకడకు ఆకాంక్షతో కనిపెట్టుకొనియుండువారు పొందబోవు నీతి కిరీటమును సూచించుచున్నది. [II తిమోతి 4:7,8].

6. నిబంధన మందసముయొక్క జవ మేలిమి బంగారుతో చేయబడెను, అనునది దేనిని చూపుచున్నది ?

ఒకడు శోధనలు, శ్రమల మార్గములద్వారా వెళ్లుటవలన విశ్వాసమునకు సాక్షిగా ఉండుటను ఇది చూపుచున్నది [సిలబస్]

7. నిబంధన మందసము మేలిమి బంగారు రేకుతో మూయబడెను, అనునది దేనిని చూపుచున్నది ? మందసములో ఉంచబడిన వస్తువులు ఏవి ?.

బంగారము అతిపరిశుద్ధమైన విశ్వాసమును చూపుచున్నది [I పేతురు 1:7; యూదా. 20,21. వ.] మందసములో మూడు వస్తువులు ఉండెను. [i] **మన్నాగల బంగారు పాత్ర** [ii] **రెండు రాతి పలకలు** [iii]. **చిగిరించిన అహరోను చేతికర్ర** [హెబ్రీ 9:4]

8. మన్నాగల బంగారు పాత్ర దేనిని చూపించుచున్నది ?

మన్నా, జీవాహారమైన యేసును లేక మనుష్యునియొక్క మనస్సును నూతనపరచి [రోమా 12:2], దానిని బంగారు పాత్రవలె మార్చుచున్న క్రీస్తును గూర్చిన ప్రకటనను చూపుచున్నది. మరియు, మస్సులో ధర్మవిధులు వ్రాయబడుటను ఇది చూపుచున్నది.

9. నిబంధన మందసములో ఉంచబడిన రెండు రాతి పలకలు దేనిని చూపుచున్నది ? క్రొత్త నిబంధనలో ఎవరిద్వారా, ఎచ్చట ఈ ధర్మవిధులు వ్రాయబడెను ?

నిబంధన మందసములో ఉంచబడిన రాతి పలకలు క్రొత్త నిబంధనలో, దేవునియందుగల ప్రేమ, మనుష్యునియందుగల ప్రేమ అని ప్రేమయొక్క రెండు ఆజ్ఞలుగా, యేసు క్లుప్తపరచిన పది ఆజ్ఞలను చూపుచున్నవి. క్రొత్త  నిబంధనలో, ఆత్మద్వారా మన మెత్తని హృదయములు అను పలకలమీద ఆజ్ఞలు వ్రాయబడినవి [II కొరింథీ 3:3].

10. చిగిరించిన అహరోను చేతికర్ర దేనిని చూపుచున్నది ?

చిగిరించిన అహరోను చేతి కర్ర, సంఘములో ప్రతి యొక్కరును పునరుత్థానశక్తిచేత శరీరములో జీవింపజేయబడి ఆత్మ ఫలము నివ్వవెలెను. ఇది ప్రభువుయొక్క రహస్య రాకడలో మన దేహము విమోచింపబడుటను కూడా చూపుచున్నది [రోమా 8:11,23].

11. కరుణాపీఠము ఎవరిని ఛూపుచున్నది ?

కరుణాపీఠము మన బలహీనతలయందు మనతో సహానుభవములు గలవాడైన ప్రధానయాజకుడైన, ప్రభువైన యేసుక్రీస్తును ఇది సూచించుచున్నది. అందు నిమిత్తము మనము ధైర్యముతో ఆయనయొద్దకు చేరగలము. [హెబ్రీ 4:15,16]

12. కరుణాపీఠము దేనిచేత చేయబడెను ? అది దేనిని చూపుచున్నది ?

కరుణాపీఠము మేలిమి బంగారుతో చేయబడెను. ఇది యేసుయొక్క అమూల్యమైన విశ్వాసమును చూపుచున్నది. [సిలబస్].

13. కరుణాపీఠము మీదయున్న రెండు కెరూబులు ఎవరిని చూపుచున్నవి ?

కృపమీద నిలువబడువారును, క్రీస్తుతోడి పనివారును [II కొరింథీ, 6:1], క్రీస్తుకు రాయబారులైన [II కొరింథీ, 5:20]  క్రొత్త నిబంధన దేవుని సేవకులను చూపుచున్నది.

14. కెరూబుల ముఖములు కరుణాపీఠమువైపుగా నుండెను అనునది దేనిని చూపుచున్నది ?

కెరూబుల ముఖములు కరుణాపీఠమువైపుగా నుండెను అనునది, దేవుని సేవకులు తమయొక్క సమస్త నిరీక్షణను, విశ్వాసమును క్రీస్తునందు మాత్రము ఉంచి, ఆయననే తేరిచూచుటను చూపుచున్నది. [సిలబస్].

15. కెరూబులు పైకి విప్పిన రెక్కలుగలవై యుండెను, అనునది దేనిని చూపుచున్నది ?

కెరూబులు పైకువిప్పిన రెక్కలుగలవై యుండెను. దేవుని సేవకులు లోకమును శరీరమును ద్వేషించి, వాటి కంటె ఉన్నతమైన జీవితము చేసి, పరిశుద్ధాత్మయందలి ఆనందముతో నిండి సేవ చేయుచున్నారనుటను ఇది చూపుచున్నది. [సిలబస్]

16. కెరూబుల మధ్యనుండి దేవుడు మాటలాడెను అనునది దేనిని చూపుచున్నది ?

దేవుడు తన రాయబారులైన సేవకులద్వారా సంఘములో మాటలాడుచున్నా డనుటను చూపుచున్నది.

17. కెరూబుల ముఖము ఒకదానికి ఒకటి ఎదురుగా ఉండెననునది దేనిని చూపుచున్నది ?

సేవ అనునది ఐక్యమత్యముతో చేయబడవలెననుటను ఇది చూపుచున్నది.

**III. <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u>:**

1. నిబంధన మందసముయొక్క నిర్మాణములను అది బయలుపరచు ఆత్మీయ సత్యములను గురించి వ్రాయుము ?

నిబంధన మందసముయొక్క పొడవు, వెడల్పు, ఎత్తు వరుసగా **2 1/2, 1 1/2, 1 1/2** మూరలు [నిర్గ 37:1]. అది తుమ్మ కర్రతో చేయబడి, మేలిమి బంగారు రేకుతో పొదిగింపబడెను.

నిబంధన మందసము పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మము పొందిన ప్రతి ఒక్కరిని సూచించుటతోపాటు, క్రొత్త నిబంధన సంఘమంతటిని సూచించుచున్నది. ఇది దేవునితో నిబంధన చేసిన వారిని చూపుచున్నది.. దాని చుట్టు జవ ఉండెను, అందులో వేయవలసిన పని ముగిసినదనియు, ఇకను అందులో వేయవలసినదేమియు లేదనియు ఇది చూపుచున్నది. ఈ జవ మంచి పోరాటము పోరాడి, పరుగు కడముట్టించి, విశ్వాసమును కాపాడుకొని, ప్రభువుయొక్క రహస్య రాకడకు ఆకాంక్షతో కనిపెట్టుకొనియుండువారు పొందబోవు నీతి కిరీటమును సూచించుచున్నది. [II తిమోతి 4:7,8].

జవ మేలిమి బంగారుతో చేయబడెను. బంగారము అతిపరిశుద్ధమైన విశ్వాసమును చూపుచున్నది [I పేతురు 1:7; యూదా. 20,21. వ.]. ఒకడు శోధనలు, శ్రమల మార్గముల ద్వారా వెళ్లుటవలన విశ్వాసమునకు సాక్షిగా ఉండుటను ఇది చూపుచున్నది. మందస మునకు మూతలేదు. ఇది కరుణాపీఠముతో మూయబడెను.

2. కరుణాపీఠమును గురించి వివరముగా వ్రాయుము ?.

కరుణాపీఠముయొక్క పొడవు 2 1/2 మూరలు, వెడల్పు 1 1/2 మూరలు. మన బలహీనతలయందు మనతో సహానుభవములు గలవాడైన ప్రధానయాజకుడైన, ప్రభువైన యేసుక్రీస్తును ఇది సూచించుచున్నది. అందు నిమిత్తము మనము ధైర్యముతో ఆయన యొద్దకు చేరగలము.[హెబ్రీ 4:15,16] కరుణాపీఠము మేలిమి బంగారుతో చేయబడెను. ఇది యేసుయొక్క అమూల్యమైన విశ్వాసమును చూపుచున్నది. పాత నిబంధనలో, కరుణాపీఠము [Mercy Seat] అని పేర్కొనబడినప్పటికిని, క్రొత్త నిబంధనలో అది కృపాస

నముగా [Throne of grace] కనబడుచున్నది. కృప ఒంటరిగా వచ్చుటలేదు. అది విశ్వాస ముతో చేరి వచ్చుచున్నది. అదేవిధముగా, యేసు కృపాసంపూర్ణుడుగా వచ్చెను. ఆయన విశ్వాసములో భాగ్యవంతుడుగా ప్రత్యక్షమాయెను.

IV. **వివరించి వ్రాయుము**:

1. నిబంధన మందసములో ఉంచబడిన వస్తువులు ఏవి ? వాటియొక్క ఆత్మీయ అర్ధములు వ్రాయుము ?

నిబందన మందసములో మూడు వస్తువులు ఉండెను. [i] **మన్నాగల బంగారు పాత్ర** [ii] **రెండు రాతి పలకలు** [iii]. **చిగిరించిన అహరోను చేతికర్ర** [హెబ్రీ 9:4]

**మన్నాగల బంగారు పాత్ర :-** మన్నా, జీవాహారమైన యేసును లేక మనుష్యుని యొక్క మనస్సును నూతనపరచి [రోమా 12:2], దానిని బంగారు పాత్రవలె మార్చుచున్న క్రీస్తును గూర్చిన ప్రకటనను చూపుచున్నది. మరియు, మస్సులో ధర్మవిధులు వ్రాయబ డుటను ఇది చూపుచున్నది.

**రెండు రాతి పలకలు :-** ఇవి క్రొత్త నిబంధనలో, దేవునియందుగల ప్రేమ, మనుష్యునియందుగల ప్రేమ అని ప్రేమయొక్క రెండు ఆజ్ఞలుగా, యేసు క్లుప్తపరచిన పది ఆజ్ఞలను చూపుచున్నవి. క్రొత్త నిబంధనలో, ఆత్మద్వారా మన మెత్తని హృదయములు అను పలకలమీద ఆజ్ఞలు వ్రాయబడినవి [II కొరింథీ 3:3].

**చిగిరించిన అహరోను చేతికర్ర :-** [సంఖ్యా 17:8]: దేవుని సన్నిధిని ఉంచబడిన అహరోను చేతికర్ర, చిగిర్చి, పువ్వులు పూసి బాదము పండ్లుగలదాయెను. అదే విధముగా సంఘములో ప్రతి యొక్కరును పునరుత్థానశక్తిచేత శరీరములో జీవింపజేయబడి ఆత్మ ఫలము నివ్వవలెను. ఇది ప్రభువుయొక్క రహస్య రాకడలో మన దేహము విమో చింపబడుటను కూడా చూపుచున్నది [రోమా 8:11,23].

V. **వివరముగాను తేటగాను వాక్యాధారముతో వ్రాయుము**:.

1. కరుణాపీఠమును గురించియు దానిమీదయున్న రెండు కెరూబులను గురించియు వ్రాయుము ?

**కరుణాపీఠము** [నిర్గమ 37:6]:- కరుణాపీఠముయొక్క పొడవు 2 1/2 మూరలు, వెడల్పు 1 1/2 మూరలు. మన బలహీనతలయందు మనతో సహాను భవములు గలవాడైన ప్రధానయాజకుడైన, ప్రభువైన యేసుక్రీస్తును ఇది సూచించుచున్నది. అందు నిమిత్తము మనము ధైర్యముతో ఆయనయొద్దకు చేరగలము.[హెబ్రీ 4:15,16] కరుణాపీఠము మేలిమి

బంగారుతో చేయబడెను. ఇది యేసుయొక్క అమూల్యమైన విశ్వాసమును చూపుచున్నది. పాత నిబంధనలో, కరుణాపీఠము [Mercy Seat] అని పేర్కొనబడినప్పటికిని, క్రొత్త నిబంధనలో అది కృపాసనముగా [Throne of grace] కనబడుచున్నది. కృప ఒంటరిగా వచ్చుటలేదు. అది విశ్వాసముతో చేరి వచ్చుచున్నది. అదేవిధముగా, యేసు కృపాసంపూర్ణుడుగా వచ్చెను. ఆయన విశ్వాసములో భాగ్యవంతుడుగా ప్రత్యక్షమాయెను.

**కరుణాపీఠముమీద యున్న రెండు కెరూబులు** [నిర్గమ 37:7-9].

**రెండు కెరూబులు** : కృపమీద నిలువబడువారును, క్రీస్తుతోడి పనివారును [II కొరింథీ, 6:1], క్రీస్తుకు రాయబారులైన [II కొరింథీ 5:20] క్రొత్త నిబంధన దేవుని సేవకులను చూపుచున్నది. కెరూబులు బంగారుతో నకిషి పనిగా చేయబడెను. వాటిలో కర్ర కనబడలేదు. లోపల గుల్లగా [hallow] యుండెను. క్రొత్త నిబంధన దేవుని సేవకులు యేసువలె తమ్మును తామే రిక్తులుగా చేసికొని సేవచేయవలెననుటను ఇది చూపుచున్నది [ఫిలిప్పీ 2:5-8].

కెరూబుల ముఖములు కరుణాపీఠమువైపుగా నుండెను అనునది, దేవుని సేవకులు తమయొక్క సమస్త నిరీక్షణను, విశ్వాసమును క్రీస్తునందు మాత్రము ఉంచి, ఆయననే తేరిచూచుటను చూపుచున్నది.

వాటి ముఖము ఒకదానికి ఒకటి ఎదురుగా ఉండెను. సేవ అనునది ఐక్యమత్యముతో చేయబడవలెననుటను ఇది చూపుచున్నది.

కెరూబుల మధ్యనుండి దేవుడు మాటలాడెను [నిర్గమ 25:22]. ఇది దేవుడు తన రాయబారులైన సేవకులద్వారా సంఘములో మాటలాడుచున్నాడనుటను చూపుచున్నది.

కెరూబులు పైకి విప్పిన రెక్కలుగలవై యుండెను. దేవుని సేవకులు లోకమును శరీరమును ద్వేషించి, వాటి కంటె ఉన్నతమైన జీవితము చేసి, పరిశుద్ధాత్మయందలి ఆనందముతో నిండి సేవ చేయుచున్నారనుటను ఇది చూపుచున్నది.

VI. **నీతిబోధ** :- మనము దేవునితో సన్నిహితమైన సహవాసముగల జీవితమును చేసి ఎల్లప్పుడు ఆయన సన్నిధిలో జీవించుటకు నేర్చుకొనవలెను.

- - - - -

Standard - 10 పాఠము - 11

## ప్రత్యక్షపు గుడారము [భాగను - V]

I. **కంఠత వాక్యము** :

**I కొరింథీయులకు 1:27-29** :- ఏ శరీరియు దేవుని యెదుట అతిశయింపకుండునట్లు, జ్ఞానులను సిగ్గుపరచుటకు లోకములోనుండి వెర్రివారిని దేవుడు ఏర్పరచుకొనియున్నాడు. బలవంతులైనవారిని సిగ్గుపరచుటకు లోకములో బలహీనులైనవారిని దేవుడు ఏర్పరచుకొనియున్నాడు. ఎన్నికైనవారిని వ్యర్థముచేయుటకు లోకములో నీచులైనవారిని, తృణీకరింపబడినవారిని, ఎన్నికలేనివారిని దేవుడు ఏర్పరచుకొనియున్నాడు.

II. **ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము**:

1. ప్రత్యక్షపు గుడారము కలుగజేయుటకు [కట్టుటకు] ఉపయోగింపబడిన వస్తువులు ఏవి ?

    ప్రత్యక్షపు గుడారములోయున్న ఉపకరణములు చాలావరకు కర్రతో వేయబడి, బంగారము, మేలిమి బంగారము, ఇత్తడి మొదలగు లోహములతో పొదిగింపబడెను. [సిలబస్]

2. ప్రత్యక్షపు గుడారములో కర్రతో చేయబడిన ఉపకరణములు ఏవి ?

    నిబంధన మందసము, సన్నిధి రొట్టెల బల్ల, ధూపవేదిక మొదలైనవి కర్రతో చేయబడి, మేలిమి బంగారుతో పొదిగింపబడెను. బలిపీఠము కర్రతో చేయబడి, ఇత్తడితో పొదిగింపబడెను.

3. ప్రత్యక్షపు గుడారములో ఉపయోగించబడిన బంగారము, వెండి, కర్ర దేనిని చూపుచున్నది ?

    బంగారము విశ్వాసమును, ఇత్తడి కృపను, కర్ర మనుష్య బలహీనతను చూపుచున్నది . [సిలబస్]

4. ప్రత్యక్షపు గుడారములో కర్రతో చేయబడిన ఉపకరణములు బంగారము ఇత్తడితో పొదిగింపబడుట దేనిని చూపుచున్నది ?

    .ప్రత్యక్షపు గుడారములో కర్రతో చేయబడిన ఉపకరణములు బంగారము ఇత్తడితో పొదిగింపబడుట అనునది, సమస్త బలహీనతలను, లోపములుగల మనుష్యుని దేవుడు ఏ విధముగా ఏర్పరచుకొని, అతనిని రక్షించి, అతని మనుష్య బలహీనతలు ఇకమీదట కనబడ కుండునట్లుగా అతనిని తన కృపతోను, విశ్వాసముతోను నింపుచున్నాడనుటను చూపుచున్నది.

5. క్రొత్త నిబంధనలో దేవుడు ఎచ్చట నివాసము చేయుచున్నాడు ?

    క్రొత్త నిబంధనలో, ప్రత్యేకింపబడి, పరిశుద్ధపరచబడిన తన జనులలో దేవుడు నివాసము చేయుచున్నాడు.

6. దేవుడు మనుష్యుని ఏ విధముగా నిత్యమునకు సిద్ధపరచుచున్నాడు ?

అక్షయమైన దేవుని వాక్యమును మనుష్యునిలో విత్తి [I పేతురు 1:22,23], తద్వారా అతనిని క్రొత్తగా జన్మించు అనుభవమునకు నడిపించుటవలనను [యోహాను 3;3], అతనిని ప్రత్యేకించుటమూలముగాను, దేవుడు అతనిని నిత్యమునకు సిద్ధపరచుచున్నాడు.

7. దేవుడు ఏ విధముగా మనుష్యుని తన నివాసస్థలముగా చేయుచున్నాడు ?

నిత్యమునకు సిద్ధపరచిన మనుష్యుని దేవుడు పరిశుద్ధాత్మతోనింపి, అతనిని పరిశుద్ధపరచి అతనిని తన నివాసస్థలముగా చేయుచున్నాడు [I కొరింధీ 3:16; 6:19].

8. ప్రత్యక్షపు గుడారములోనున్న మూడు స్థలములు నిత్యములోనున్న ఏఏ స్థలములను సూచించుచున్నది ?

ప్రత్యక్షపు గుడారముయొక్క మూడు భాగములైన **బయటి ఆవరణము, పరిశుద్ధ స్థలము, అతిపరిశుద్ధస్థలము** వరుసగా నిత్యములోనున్న మూడు స్థలములైన **క్రొత్తభూమి, క్రొత్త ఆకాశము, నూతన యెరుషలేము** అను వాటిని సూచించుచున్నది. [ప్రక 21:1-3].

9. క్రొత్త భూమియందు ఎవరు నివాసము చేయుదురు ?

రక్షింపబడినవారు క్రొత్త భూమిలో నివాసము చేయుదురు. [సిలబస్]

10. క్రొత్త ఆకాశములో ఎవరు నివాసము చేయుదురు ?

క్రొత్త ఆకాశములో పాత నిబంధన పరిశుద్ధులు, సాదారణ హతసాక్షులు, శ్రమల కాలపు హతసాక్షులు మొదలైన వారు నివాసము చేయుదురు [సిలబస్].

11. నూతన యెరుషలేములో ఎవరు నివాసము చేయుదురు ?

నూతన యెరుషలేములో క్రీస్తు మరియు ఆయన పెండ్లి కుమార్తె [జయించిన సంఘము] నివాసము చేయుదురు.[సిలబస్]

## III. <u>**క్లుప్తముగా జవాబులు వ్రాయుము**</u>:

1. ప్రత్యక్షపు గుడారములో ఉపయోగింపబడిన లోహములు ఏవి ? అవి ప్రత్యక్షపు గుడారములో ఏఏ భాగములందు ఉంచబడెను ?

కరుణాపీఠము మరియు దీపవృక్షము మేలిమి బంగారుతోను, కెరూబులు బంగారుతోను చేయబడెను. గంగాళము ఇత్తడితో చేయబడెను. కెరూబులు అతిపరిశుద్ధ స్థలములో కరుణా పీఠముమీద ఉంఛబడెను. దీపవృక్షము పరిశుద్ధస్థలములో ఉంచభడెను.

ఇత్తడి గంగాళము బయటి ఆవరణములో, ప్రత్యక్షపు గుడారమునకు బలిపీఠమునకు నడుమ ఉంచబడెను.

2. ప్రత్యక్షపు గుడారము, దేవుడు తన జనుల మధ్యలో నివాసము చేయు క్రొత్త నిబంధన యొక్క అనుభవమునకు ఛాయగా ఉన్నదనునది వాక్యాధారముతో వివరించుము

ప్రత్యక్షపు గుడారము, దేవుడు తన జనుల మధ్యలో నివాసము చేయు క్రొత్త నిభంధనయొక్క అనుభవమునకు ఛాయగా ఉన్నది. మోషే చేత నిర్మింపబడిన ప్రత్యక్షపు గుడారములో నిత్యదేవుడు నివాసము చేసెను. అయినప్పటికిని, నశించిపోవునట్టి వస్తువులతో నిర్మించబడిన ప్రత్యక్షపు గుడారము దేవుని నిత్య నివాసస్థలముగా యుండ నేరదు. .క్రొత్త నిబంధనలో, ప్రత్యేకింపబడి, పరిశుద్ధపరచబడిన తన జనులలో దేవుడు నివాసము చేయుచున్నాడు. అక్షయమైన దేవుని వాక్యమును మనుష్యునిలో విత్తి [I పేతురు 1:22,23], తద్వారా అతనిని క్రొత్తగా జన్మించు అనుభవమునకు నడిపించుటవలనను [యోహాను 3;3], అతనిని ప్రత్యేకించుటమూలముగాను, దేవుడు అతనిని నిత్యమునకు సిద్ధపరచుచున్నాడు. అట్టి. మనుష్యుని దేవుడు పరిశుద్ధాత్మతోనింపి, అతనిని పరిశుద్ధపరచి అతనిని తన నివాసస్థలముగా చేయుచున్నాడు [I కొరింథీ 3:16; 6:19].

3. ప్రత్యక్షపు గుడారమును, నిత్యమును పోల్చి వాక్యాధారముతో వ్రాయుము ?

ప్రత్యక్షపు గుడారముయొక్క మూడు భాగములైన **బయటి ఆవరణము, పరిశుద్ధ స్థలము, అతిపరిశుద్ధస్థలము** వరుసగా నిత్యములోనున్న మూడు స్థలములైన **క్రొత్తభూమి, క్రొత్త ఆకాశము, నూతన యెరుషలేము** అను వాటిని సూచించుచున్నది. [ప్రక 21:1-3].

**క్రొత్త భూమి** :. రక్షింపబడినవారు క్రొత్త భూమిలో నివాసము చేయుదురు

**క్రొత్త ఆకాశము** : క్రొత్త ఆకాశములో పాత నిబంధన పరిశుద్ధులు, సాదారణ హతసాక్షులు, శ్రమల కాలపు హతసాక్షులు మొదలైన వారు నివాసము చేయుదురు

. **నూతన యెరుషలేము :** నూతన యెరుషలేములో క్రీస్తు మరియు ఆయన పెండ్లి కుమార్తె [జయించిన సంఘము] నివాసముచేయు స్థలము..

**IV. నీతిబోధ** :- ఏ శరీరియు దేవుని యెదుట అతిశయింపకుండునట్లు బలహీనులమును, వెర్రివారమును, తృణీకరింపబడినవారమునైన మనలను దేవుడు ఏర్పరచుకొని సంపూర్ణతయొక్క ఈ గొప్ప పనిని చేయుచున్నాడు. కాబట్టి మనము దేవునికి సమస్త మహిమను చెల్లించి తగ్గింపుతో యుండుటకు నేర్చుకొనెదము గాక.

- - - - -

# పండుగలు [భాగము - I]

**I.** **కంఠత వాక్యము :యెషయా 51 : 1 :-** నీతిని అనుసరించుచు యెహోవాను వెదకుచునుండు వారలారా నా మాట వినుడి. మీరు ఏ బండనుండి చెక్కబడితిరో దాని ఆలోచించుడ మీరు ఏ గుంటనుండి త్రవ్వబడితిరో దాని ఆలోచించుడి.

**II.** **ఒకటి రెండు వాక్యములతో జవాములు వ్రాయుము** :

1. ఇశ్రాయేలీయులు విశ్రాంతి దిన పండుగను ఎప్పుడు ఆచరించిరి ?

   ఇశ్రాయేలీయులు వారములో ఆరు దినములు పని చేసి, యేడవ దినమున విశ్రాంతి పండుగను ఆచరించిరి .[లేవి 23:2,3].

2. ప్రాణములో వికసింపబడినవారుగాను హృదయములో విశ్రాంతిలేనివారుగాను ఐగుప్తులో ఎవరు మూలుగుచుండిరి ? ఎందుకు ?

   ఇశ్రాయేలీయులు ప్రాణములో వికసింపబడినవారుగా హృదయములో విశ్రాంతిలేని వారుగాను మూలుగుచుండిరి. ఎందుకనగా, ఇశ్రాయేలీయులు ఆఇగుప్తు దేశములో నాలుగు వందల [400] సంవత్సరములు దాసులుగా యుండిరి. ఫరోయొక్క కార్యనియామకులు వారిచేత కఠినముగా సేవ చేయించుకొనిరి. [నిర్గమ 1:13,14]

3. ఇశ్రాయేలీయు వారములో ఒక్క దినము విశ్రమించవలెనని కోరినది ఎవరు ? వారు ఏ విధముగా విశ్రమించవలెను ?

   ఇశ్రాయేలీయులు వారములో ఒక్క దినము విశ్రమించవలెనని దేవుడు కోరెను. వారు దేవుడు తమకు అనుగ్రహహించిన విడుదలను జ్ఞాపకము చేసికొని, విశ్రమించి దాని గురించి సంతోషించవలెనని దేవుడు కోరెను [సిలబస్].

4. ఇశ్రాయేలీయులు ఐగుప్తులో ఉన్న దినములన్నియు ఎవరికి వారు స్వకీయులై యుండిరి ? వారు విశ్రాంతి దినమున విశ్రమించునట్లు వారితో నిబంధన చేసినది ఎవరు ?

   ఇశ్రాయేలీయులు ఐగుప్తులో ఉన్న దినములన్నియు వారు ఫరోకు స్వకీయులై యుండిరి. కాబట్టి, దేవుడు వారితో చేసిన నిబంధన ప్రకారము విశ్రాంతి దినమున విశ్రమించిరి.[నిర్గమ 5:5].

5. దేవుడైన యెహోవా ఏ స్థలమందు ఇశ్రాయేలీయులతో నిబంధన చేసెను ? ఎవరు మనకు విశ్రాంతి కలుగజేయుదునని వాగ్దానము చేసెను ?

దేవుడైన యెహోవా "హోరేబులో" ఇశ్రాయేలీయులతో నిబంధన చేసెను. యేసు మనకు విశ్రాంతి కలుగజేయుదునని వాగ్ధానము చేసెను. [మత్తయి 11:8]

6. ఒక పాపి ఎప్పుడు పాప క్షమాపణ నిశ్చయతను పొందుచున్నాడు ?

ఒక పాపి తన పాప భారము ఆయనమీదపెట్టి, పశ్చాత్తాపపడి, మారుమనస్సు పొందునప్పుడు, అతడు పాపక్షమాపణ నిశ్చయతను పొందుచున్నాడు. [సిలబస్]

7. మన జీవితములో మనము ఎప్పుడు విశ్రాంతి దిన పండుగను ఆచరించుచున్నాము ? మనము ఎప్పుడు విశ్రాంతి దినమును అపవిత్రపరచుచున్నాము ?.

మనము మన పాప భారము యేసుపైయుంచి, పశ్చాత్తాపపడి, మారు మనస్సు పొందునప్పుడు, అతడు పాపక్షమాపణ నిశ్చయతను పొందుచున్నాము. అది మన ప్రాణమునకొక విశ్రాంతిగా యున్నది. ఇదియే మన జీవితములో మనము ఆచరించువిశ్రాంతి దిన పండుగ. ఈ విశ్రాంతిని మనము పోగొట్టుకొనిన యెడల, మనము విశ్రాంతి దినమును అపవిత్రపరచితిమని అర్ధము.

8. ఇశ్రాయేలీయులు దేనిని జ్ఞాపకము చేసికొనుటకు పస్కా పండుగను ఆచరించిరి ?

దాసత్వపు దేశమైన ఐగుప్తులోనుండి దేవుడు ఏవిధముగా తమ్మును వెలికి తీసికొనివచ్చెననునది ఇశ్రాయేలీయులు జ్ఞాపకము చేసికొను నిమిత్తము, ప్రతి సంవత్సరము మొదటి నెల పదునాలుగవ దినమున సాయంకాలమందు పస్కా పండుగను ఆచరించిరి.

9. ఇశ్రాయేలీయులు పస్కా పండుగను ఎప్పుడు ఆచరించిరి ? ఆత్మీయ ప్రకారముగా పస్కా గొర్రెపిల్ల ఎవరిని సూచించుచున్నది ?

ప్రతి సంవత్సరము మొదటి నెల పదునాలుగవ దినమున సాయంకాలమందు పస్కా పండుగను ఆచరించిరి. ఆత్మీయ ప్రకారముగా పస్కా గొర్రెపిల్ల ప్రభువైన యేసుక్రీస్తును సూచించుచున్నది .[I కొరింధీ 5:7].

10. మొదటి సారిగా మన జీవితములో పస్కా పండుగను ఎప్పుడు ఆచరించుచున్నాము ?

మారుమనస్సు పొందునప్పుడు మనము పాపముయొక్క దాసత్వములోనుండి వెలుపలికి వచ్చునప్పుడు, మొదటి సారిగా మన జీవితములో పస్కా పండుగను ఆచరించు చున్నాము. [సిలబస్]

11. ప్రతి సంవత్సరము ఇశ్రాయేలీయులు పస్కాను ఆచరించుట యనునది దేనిని చూపుచున్నది ?

ప్రతి సంవత్సరము ఇశ్రాయేలీయులు పస్కాను ఆచరించుట యనునది, మనము ఏ విధముగా రక్షింపబడితిమి యనుటను ఎల్లప్పుడును జ్ఞాపకము చేసుకొని, దేవుని స్తుతించ వలెననుటను చూపుచున్నది.[యెషయా 51:1].

12. మనము దేనిని మరచిపోకుండ దేవుని స్తుతించుచుయుండవలెను ?

మనము ఏవిధముగా రక్షింపబడితిమి, మనము ఎటువంటి దౌర్భాగ్యమైన స్థితిలో ఉంటిమనియు, ఆయన ఏ విధముగా మనలను అంధకారమైన అధికారములోనుండి విడుదలచేసి, తన ఆశ్చర్యకరమైన వెలుగులోనికి మనలను తీసుకొనివచ్చె ననునదియు .మనము ఎన్నడును మరచిపోకుంద, ఈ గొప్ప విడుదలకొరకు దేవుని స్తుతించుచు యుండవలెను.

13. దేవుడు చేసిన మేలులు మరువక ఆయనను స్తుతించుటవలన, మనము పొందు ఆశీర్వాదములు ఏవి ?

దేవుడు చేసిన మేలులు మరువక ఆయనను స్తుతించుటవలన, మనము వినయముగలవారముగా ఉండుటకును, దేవునికి కృతజ్ఞతగలవారముగా యుండుటకును, మన ఆత్మీయ జీవితములో ఎదుగుచు యుండుటకును మనకు సహాయము చేయును.

## III. <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u> :

1. పాత నిబంధనలో ఇశ్రాయేలీయులు ఆచరించిన పండుగలను వరుస క్రమముగా వాక్యాధారముతో వ్రాయుము ?
   1. విశ్రాంతి దిన పండుగ [లేవీయ 23:1-3].
   2. పస్కా పండుగ [లేవీయ 23:5]
   3. పొంగని రొట్టెల పండుగ లేక పులియని రొట్టెల పండుగ [లేవీయ 23:6-8]
   4. కోతకాలము పండుగ లేక పెంతెకోస్తు పండుగ [లేవీయ 23:9-22]
   5. శృంగధ్వనుల పండుగ [లేవీయు 23:23-25]
   6. పాపము నిమిత్తమైన ప్రాయశ్చిత్తార్థ పండుగ [లేవీయ 23:26-32]
   7. పర్ణశాలల పండుగ [లేవీయ 23:1-3]
2. పస్కా పండుగము గురించి వ్రాయుము ?

దాసత్వపు దేశమైన ఐగుప్తులోనుండి దేవుడుఏవిధముగా తమ్ముును వెలికి తీసికొని వచ్చెననునది ఇశ్రాయేలీయులు జ్ఞాపకము చేసికొను నిమిత్తము, ప్రతి సంవత్సరముమొదటి నెల పదునాలుగవ దినమున సాయంకాలమందు పస్కా పండుగను

ఆచరింపబడెను. ఆత్మీయ ప్రకారముగా పస్కా గొర్రెపిల్ల ప్రభువైన యేసుక్రీస్తును సూచించుచున్నది. అపొ, పౌలు, "క్రీస్తు అను మన పస్కా పశువు వధింపబడెను" అని చెప్పుచున్నాడు.[I కొరింథీ 5:7].. మారుమనస్సు పొందునప్పుడు మనము పాపముయొక్క దాసత్వములోనుండి వెలుపలికి వచ్చునప్పుడు, మొదటి సారిగా మన జీవితములో పస్కా పండుగను ఆచరించుచున్నాము. అటుతరువాత ప్రతి సంవత్సరము ఇశ్రాయేలీయులు పస్కాను ఆచరించుట యనునది, మనము ఏ విధముగా రక్షింపబడితిమి యనుటను ఎల్లప్పుడును జ్ఞాపకము చేసుకొని,
దేవుని స్తుతించవలెననుటను చూపుచున్నది. మనము ఏ బండనుండి చెక్కబడితిమో, ఏ గుంటనుండి త్రవ్వబడితిమో దానిని తేరిచూడవలెను [యెషయా 51:1].మనము ఎటువంటి దౌర్భాగ్యమైన స్థితిలో ఉంటిమనియు, ఆయన ఏ విధముగా మనలను అంధకారమైన అధికారములోనుండి విడుదలచేసి, తన ఆశ్చర్యకరమైన వెలుగులోనికి మనలను తీసుకొని వచ్చెననునదియు .మనము ఎన్నడును మరచిపోకుండ, ఈ గొప్ప విడుదల కొరకు దేవుని స్తుతించుచుయుండవలెను. ఇది మనము వినయముగలవారముగా ఉండుటకును, దేవునికి కృతజ్ఞతగలవారముగా యుండుటకును,మన ఆత్మీయ జీవితములో ఎదుగుచు యుండుటకును మనకు సహాయము చేయును.

**IV.** **<u>వివరించి వ్రాయుము</u>** :

1. ఇశ్రాయేలీయులు విశ్రాంతి దిన పండుగను ఆచరించుటకుగల కారణములు, నూతన నిబంధన ఇశ్రాయేలీయులమైన మనము విశ్రాంతి దిన పండుగను ఆచరించవలసిన విధమును వాక్యాధారముతో వ్రాయుము ?

ఇశ్రాయేలీయులు ఆరు దినములు పని చేయవలెను. అయితే ఏడవ దినము విశ్రాంతి దినము. అది పరిశుద్ధసంఘపు దినము వారు ఏ పనియైనను చేయకూడదు. అది యెహోవా నియమించిన విశ్రాంతి దినము [లేవీయ, 23:2,3].

**<u>కారణములు</u>** :- ఇశ్రాయేలీయులు ఐగుప్తు దేశములో నాలుగు వందల సంవత్స రములు దాసులుగా ఉండిరి. ఫరోయొక్క కార్యనియామకులు వారిచేత కఠినముగా సేవ చేయించుకొనిరి. వారు ప్రాణములో వికసింపబడినవారుగాను హృదయములో విశ్రాంతి లేనివారుగాను మూలుగుచుండిరి. కాబట్టి ఈ విధముగా విశ్రాంతిలేకుండ రాత్రింబగళ్లు

కష్టపడి పనిచేసిన తన జనులు తమ విమోచనమునకు తరువాత, దేవుడు తమకను గ్రహించిన విడుదలను జ్ఞాపకము చేసికొని, విశ్రమించి దానిగురించి సంతోషించవలెనని దేవుడు కోరెను.

మరియు, ఐగుప్తులో ఉన్న దినములన్నియు వారు ఫరోకు స్వకీయులైయుండిరి. కాబట్టి, దేవుడు వారితో చేసిన నిబంధన ప్రకారము వారు విశ్రాంతిదినమున విశ్రమించిరి. మోషే ఇశ్రాయేలీయులందరిని పిలిచి వారితో ఇట్లనెను -

ఇశ్రాయేలీయులారా, నేను మీ వినికిడిలో నేడు చెప్పుచున్న కట్టడలను విధులను విని వాటిని నేర్చుకొని వాటి ననుసరించి నడువుడి. మన దేవుడైన యెహోవా హోరేబులో మనతో నిబంధన చేసెను. యెహోవా మన పితరులతోకాదు,
నేడు ఇక్కడ సజీవులమైయున్న మనతోనే ఈ నిబంధన చేసెను." [ద్వితి 5:1-3]. విశ్రాంతిదినమును ఆచరించుట ఈ ఆజ్ఞలలో ఒకటియై యున్నది.,[ద్వితి 5:15]. ఈ విధముగా ఒక్కొక్క వారములోను ఆరు దినములు వారు కానాను వైపుగా ప్రయాణము చేసిరి. వారు ఏడవ దినమున విశ్రమించిరి.

**<u>నూతన నిబంధనలో విశ్రాంతి దిన పండుగను. ఆచరించు విధము</u> :**

ఆత్మీయ ఇశ్రాయేలీయులమైన మనము నిర్ణయింపబడిన ఒక దినమున శరీర ప్రకారముగా విశ్రమించనవసరములేదు. మత్తయి 11:28 లో, యేసు మనకు విశ్రాంతి కలుగజేయుదునని వాగ్దానము చేసియున్నాడు. ఒకపాపి తన పాప భారము యేసుపై యుంచి, పశ్చాత్తాపపడి, మారు మనస్సుపొందునప్పుడు, అతడు పాపక్షమాపణ నిశ్చయతను పొందుచున్నాడు. అది మన ప్రాణమునకొక విశ్రాంతిగా యున్నది. ఇదియే మన జీవితములో మనము ఆచరించు విశ్రాంతి దిన పండుగ. ఈ విశ్రాంతిని మనము పోగొట్టు కొనిన యెడల, మనము విశ్రాంతి దినమును అపవిత్రపరచితిమని అర్థము.

-- - - - -

Standard - 10 పాఠము - 13

## పండుగలు [భాగము - II]

I. **<u>కంఠత వాక్యము</u>**

**<u>తీతు 2:11-14</u> :-** ఏలయనగా సమస్త మనుష్యులకు రక్షణకరమైన దేవుని కృప ప్రత్యక్షమై, మన భక్తిహీనతను, ఇహలోక సంభంధమైన దురాశలను విసర్జించి శుభ్రప్రధమైన నిరీక్షణ నిమిత్తము.

అనగా మహా దేవుడు మన రక్షకుడైన యేసు క్రీస్తు మహిమయొక్క ప్రత్యక్షతకొరకు ఎదురుచూచుచు, ఈ లోకములో స్వస్థబుద్ధితోను, నీతితోను, భక్తితోను బ్రతుకుచుండవలెనని మనకు బోధించుచున్నది.

ఆయన సమస్తమైన దుర్నీతినుండి మనలను విమోచించి, సత్క్రియలయందాసక్తిగల ప్రజలను తన కోసరము పవిత్రపరచుకొని తన సొత్తుగా చేసికొనుటకు తన్ను తానే మనకొరకు అప్పగించుకొనెను.

II. <u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము</u> :

1. పొంగని రొట్టెల పండుగ [పులియని రిట్టెల పండుగ] దేనిని చూపుచున్నది ? ఈ పండుగను మన జీవితములో ఎప్పుడు ఆచరించు చున్నాము ?

    ఈ పండుగ పరిశుద్ధమగుటను సూచించుచున్నది. మన జీవితములలో, రక్షణ తరువాత పొంగని [పులియని] రొట్టెల పండుగను మనము ఆచరించుచున్నాము. [సిలబస్].

2. I కొరింథీ 5:8 బట్టి పాతదైన పులిపిండి దేనిని చూపుచున్నది ? పులియని రొట్టె దేనిని చూపుచున్నది ?

    పాతదైన పులిపిండి దుర్మార్గతయు, దుష్టత్వము అను స్వభావములను, పులియని రొట్టె నిష్కాపట్యమును సత్యమునను దివ్యస్వభావములను చూపుచున్నది.

3. మొదటి శతాబ్దములోని జనులు పులియని రొట్టెల పండుగను గ్రహింపజేయు సత్యమును బట్టి వారు ఏ విధముగా జీవించిరి ?

    మొదటి శతాబ్దములో జనులు రక్షించబడినప్పుడు, పాపములోనుండి ప్రత్యేకముగా ఉండి ఏకమనస్కులై జీవించిరి.

4. "పులిపిండిగానున్నవారు" ఎవరిని సూచించుచున్నారు ? మనము ఎప్పుడు మనయొక్క నిష్కాపట్యమును సత్యమును పోగొట్టుకొనుచున్నాము ?

    తమలో పులిపిండియున్నవారు - తప్పున ఉపదేశములను బోధించువారిని చూపుచున్నది. ఇటువంటి వారితో మనము సాంగత్యము చేయకూడదు [మత్త 16:11,12]. మనయొక్క ప్రత్యేకింపబడిన జీవితమును మనము వదలిపెట్టినయెడల, మన నిష్కాపట్యమును సత్యమును పోగొట్టుకొనెదము. [సిలబస్]

5. కోతకాలపు పండుగ ఎప్పుడు ఆచరించబడుచున్నది ? ఈ పండుగయొక్క వేరొక పేరేమి ?

కోతకాలపు పండుగ, మొదటి పంటలో ఒక పన అల్లాడించబడిన తరువాత ఏబదవ దినమున ఈ పండుగ ఆచరించబడెను. పెంతెకొస్తు అనగా "ఏబది" అని అర్ధము. అందును బట్టి ఈ పండుగను పెంతెకొస్తు పండుగ అని పిలువబడెను.[లేవీయ. 23:17]

6. పెంతెకొస్తు దినమున రూపింపబడిన రెండు గుంపుల జనులు ఎవరు ?

పెంతెకొస్తు దినమున, అనగా యేసు పునరుత్థానమైన ఏబదియవ దినమున, యెరుషలేములో మేడగదిలో ఇంచుమించు నూట ఇరువది మంది కూడియుండిరనియు, వారందరిమీద పరిశుద్ధాత్మ కుమ్మరింపబడెననియు మనము చూచుచున్నాము [అపొ. 2:1-4]. ఆ దినమున పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మమువలన, విశ్వాసులు, ప్రతిష్టచేయబడిన దేవుని సేవకులు అను రెండు గుంపుల జనులు రూపింపబడిరి.

7. మనము ఎప్పుడు మనజీవితములో మొదటిగా పెంతెకొస్తుపండుగను ఆచరించుచున్నాము ? మనము ఏ విధముగా దానిని కొనసాగించుచు క్రమముగా ఆచరించుచున్నాము ?

మనము పరిశుద్ధాత్మను పొందునప్పుడు ఈ పండుగను మన జీవితములలో మొదటిసారిగా ఆచరించుచున్నాము. అటుతరువాత మరల మరల మనము ఆత్మతో నింపబటుటవలన దానిని క్రమముగా ఆచరించుచునేయున్నాము. [సిలబస్].

8. మనము ఏఏ పండుగలను ఆత్మీయ ప్రకారముగా సరియైన విధములో ఆచరించినయెడల, గొప్ప సంతోషముతో, శృంగధ్వని పండుగను ఆచరించగలవారముగా యుందుము ?

మనము విశ్రాంతి దిన పండుగ, పస్కా పండుగ, పొంగని [పులియని] రొట్టెల పండుగ, పెంతెకొస్తు పండుగ - వీటిని సరియైఅన విధములో ఆచరించినయెడల, మనము శృంగధ్వని పండుగను నిశ్చయముగా గొప్ప సంతోషముతో ఆచరించగలవారముగా యుందుము. .

9. శృంగధ్వనుల పండుగయు, పర్ణశాల పండుగయు దేనిని సూచించుచున్నది ?

**శృంగధ్వనుల పండుగ :-** ఈ పండుగ: ఆత్మీయ ప్రకారముగా, ప్రభువు రాకడలో సంఘము కొనిపోబడుటను సూచించుచున్నది.

**పర్ణశాల పండుగ** :- ఆత్మీయ ప్రకారముగా వెయ్యి సంవత్సరముల పరిపాలనలో మనము ప్రభువుతో వెయ్యి సంవత్సరములు పరిపాలన చేసి, ఆయనతో సంతోషముగానుండుట సూచించుచున్నది.

10. పాపము నిమిత్తమై ప్రాయశ్చిత్తార్ధ పండుగ ఏ సంభవమును సూచించుచున్నది ?

ప్రభువు తన రహస్య రాకడలో పెండ్లికుమార్తెయైన సంఘమును తన యొద్దకు చేర్చుకొనిన తరువాత జరుగు ఒక సంభవమును ఈ పండుగ సూచించుచున్నది. సంఘములో శేషించినవారు  సంపూర్ణపరచబడనందు వలన విడిచిపెట్టబడుదురు. అయినప్పటికిని, వారు ప్రభువుయొక్క రహస్య రాకడకు తరువాతగల మూడున్నర సంవత్సరముల శ్రమల కాలములో హతసాక్షులుగా మరణించినయెడల, వారు మొదటి పునరుత్థానములో పాలుపొందుదురు. మృగము పేరైనను, దాని పేరిట సంఖ్యయైనను, దాని ముద్రయైనను తమమీద వేయించుకొనక యుండుటవలనను, శ్రలన్నిటిని సహించుటవలనను, ఆఖరిగా హతసాక్షులుగా మరణించుటవలనను వారు తమ పాపము నిమిత్తమై ప్రాయశ్చిత్తార్ధ పండుగను ఆచరించుచున్నారనుట ఈ సంభవము సూచించుచున్నది.

11. ఏఏ పండుగలను ఆచరించువారు, వెయ్యి సంవత్సరముల పరిపాలనలో పాలుపొందుదురు ?

1. శృంగధ్వని పండుగను ఆచరించువారు [ప్రభువు రాకడలో ఎత్తబడువారు].
2. ప్రభువుయొక్క రహస్య రాకడలో విడిచిపెట్టబడినప్పటికిని,  మృగము పేరైనను, దాని పేరిట సంఖ్యయైనను, దాని ముద్రయైనను తమమీద వేయించుకొనక హతసాక్షులుగా మరణించినవారును  [పాపము నిమిత్తమై ప్రాయశ్చిత్తార్ధ పండుగను ఆచరించినవారు] వెయ్యి సంవత్సరములు పరిపాలనలో పాలుపొందుదురు. [సిలబస్]

12. ఏ పండుగను ఆచరించుటకు మనలను మనమే పాపమునుండియు, పాపులనుండియు ప్రత్యేకించుకొనవలెను ? ఏ పండుగను ఆచరించుటకు మనము ఆకాంక్షతో కనిపెట్టవలెను ?

పొంగని రొట్టెల పండుగను ఆచరించుటకు మనలను మనమే పాపమునుండియు పాపులలోనుండియు ప్రత్యేకించుకొనవెను. శృంగధ్వనుల పండుగను ఆచరించుకొనుటకు మనము ఆకాంక్షతోకనిపెట్టవలెను, [సిలబస్]

13. ఇశ్రాయేలీయులలో పుట్టినవారందరు ఎందుకు పర్ణశాల పండుగను ఆచరించవలెను అని దేవుడు ఆజ్ఞ ఇచ్చెను ? ఎన్ని దినములు ఆచరించవలెను ?

ఐగుప్తు దేశములోనుండి ఇశ్రాయేలీయులను రప్పించినప్పుడు, వారిని పర్ణశాలలో నివసింపజేసెనని వారి సంతతివారు ఎరుగునట్లు ఇశ్రాయేలీయులలో పుట్టినవారందరు ప్రర్ణశాలల పండుగను ఆచరించవలెనని దేవుడు ఆజ్ఞ ఇచ్చెను. పర్ణశాలల పండుగను ఏడు దినములు ఆచరించవలెను [లేవీయ 23:42,43].

14. ఇశ్రాయేలీయులు పొంగని రొట్టెలను పండుగను ఎప్పుడు ఆచరించిరి ? పర్ణశాలల పండగను ఎప్పుడు ఆచరించిరి ?

పొంగని రొట్టెల పండుగను మొదటినెల పదునయిదవ దినమున ఆచరించబడెను. పర్ణశాలల పండుగను ఏడవనెల పదునయిదవ దినము మొదలుకొని ఏడు దినములు ఆచరించిరి.[లేవీయ 23:5-7].

15. ఇశ్రాయేలీయులు ఏడవ నెలలో ఆచరించిన పండుగలు వ్రాయుము ?

1. శృంగధ్వనుల పండుగ [లేవీ 23:23-25]
2, పాపము నిమిత్తమై ప్రాయశ్చిత్తార్థ పండుగ [లేవీ 23:26-32]
3, పర్ణశాలల పండుగ [లేవీ 23:39]

16. ప్రభువు రాకడలో ఎత్తబడు దేవుని పిల్లలు, ఏ నాలుగు పండుగలను సూచించు ఆత్మీయ అనుభవములను పొందియుండవలెను ?

ప్రభువు రాకడలో ఎత్తబడు దేవుని పిల్లలు. మొదటి నాలుగు పండుగలైన, విశ్రాంతి దిన పండుగ, పస్కా పండుగ, పొంగని రొట్టెల పండుగ, కోతకాలపు పండుగ లేక పెంతెకొస్తు పండుగలు సూచించు ఆత్మీయ అనుభవములను పొందియుండవలెను.

17. పరి. పౌలు I కొరింథీ, 5:9,11 వాక్యమును బట్టి, ఎవరితో మనము సాంగత్యము చేయకూడదని చెప్పుచున్నాడు ?

సహోదరుడనబడిన వాడెవడైనను జారుడుగాని, లోభిగాని, విగ్రహారాధకుడుగాని, తిట్టుబోతుగాని, త్రాగుబోతుగాని, దోచుకొనువాడుగాని, అయియున్న యెడల, అట్టివానితో సాంగత్యము చేయకూడదు, భుజింపనుకూడదని పరి.. పౌలు చెప్పుచున్నాడు.

18. వెయ్యి సంవత్సరముల పరిపాలనకు ఛాయగా ఆచరించబడిన పండుగ ఏది ? ఏ రెండు పండుగలను ఆచరించువారు ఈ పండుగను ఆచరించుదురు ?

వెయ్యి సంవత్సరముల పరిపాలనకు ఛాయగా ఆచరించబడినది పర్ణశాలల పండుగ. శృంగధ్వనుల పండుగను, పాపము నిమిత్తమైన ప్రాయశ్చిత్తార్థ పండుగను ఆచరించువారు వెయ్యి సంవత్సరముల పరిపాలనకు ఛాయగాయున్న పర్ణశాలల పండుగను ఆచరించుదురు [సిలబస్].

**III. <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము :</u>**

1. పాతనిబంధన కాలములో ఇశ్రాయేలీయులు పొంగని రొట్టెలను పండుగను ఏ విధముగా ఆచరించిరి ? ఆత్మీయ ఇశ్రాయేలీయులమైన మనము ఆ పండుగను ఏ విధముగా ఆచరించవలెను ?

పొంగని రొట్టెల పండుగను మొదటినెల పదునయిదవ దినమున ఆచరించబడెను. ఇశ్రాయేలీయులు ఏడు దినములు పొంగని రొట్టెలను తిని, ఏడు దినములు యెహోవాకు హోమార్పణము చేయవలెను మొదటి దినమున, ఏడవ దినమున యెహోవాకొరకు. పరిశుద్ధ సంఘముగా కూడవలెను. అందులో జీవనోపాదియైన ఏ పనియు చేయకూడదు,

1. ఆత్మీయ ఇశ్రాయేలీయులమైన మనము ఈ పండుగను ఆచరించుటకు మనలను మనమే పాపమునుండియు, పాపులనుండియు ప్రత్యేకించుకొనవలెను.
2. మన జీవితమందు నిష్కాపట్యము సత్యము కనబడవలెను.
3. దుర్మార్గతయు దుష్టత్వమునను తీసి పారవేయబడవలెను
4. తమలో ఈ స్వభావములు గలవారితో మనము సాంగత్యము చేయకూడదు, [I కొరింథీ 5:8-11]
5. తప్పయిన ఉపదేశములను బోధించువారితో మనము సాంగత్యము చేయకూడదు,[మత్తయి 16:11,12]

2. కోతకాలపు పండుగ లేక పెంతెకొస్తు పండుగను గురించి వ్రాయుము ?

**కోతకాలపు పండుగ లేక పెంతెకొస్తు పండుగ** [లేవీయ 23:9-22] :-

కోతకాలపు పండుగ, మొదటి పంటలో ఒక పన అల్లాడించబడిన తరువాత ఏబదవ దినమున ఈ పండుగ ఆచరించబడెను. పెంతెకొస్తు అనగా "ఏబది" అని అర్ధము. ఆదినమున తూములో రెండేసి పదియవ వంతుల గోదుమ పిండితో చేయబడిన రెండు రొట్టెలు ఏకరీతిగా కాల్చబడి అల్లాడింపబడెను [లేవీయ 23:17].. పెంతెకొస్తు దినమున, అనగా యేసు పునరు త్థానమైన ఏబదియవ దినమున, యెరుషలేములో మేడగదిలో ఇంచుమించు నూట ఇరువది మంది కూడియుండిరనియు, వారందరిమీద పరిశుద్ధాత్మ కుమ్మరింపబడెననియు మనము చూచుచున్నా మ [అపొ. 2:1-4]. ఆ దినమున పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మము వలన, విశ్వాసులు, ప్రతిష్ట చేయబడిన దేవుని సేవకులు అను రెండు గుంపుల జనులు  రూపింపబడిరి. ప్రభువుయొక్క రహస్య రాకడలో వారు

ఏకముగా ప్రధమ ఫలముగా కొనిపో బడెదరు .మనము పరిశుద్ధాత్మను పొందునప్పుడు ఈ పండుగను మన జీవితములలో
మొదటిసారిగా ఆచరించుచున్నాము. అటుతరువాత మరల మరల మనము ఆత్మతో నింపబడుటవలన దానిని క్రమముగా ఆచరించుచునే యున్నాము.

3. శృంగధ్వనుల పండుగ ఎప్పుడు ఆచరించబడెను ? దాని ఆత్మీయ అర్ధమేమి ?

**<u>శృంగధ్వనుల పండుగ</u>** [లేవీయ 23: 23-25]:- ఈ పండుగ ఏడవ నెలలో మొదటి దినమున ఆచరించబడెను. అందులో జ్ఞాపకార్ధశృంగధ్వని వినినప్పుడు, పరిశుద్ధసంఘముగా కూడవలెను. అది విశ్రాంతి దినము. అందులో జీవనోపాదియైన ఏపనియు చేయుట మాని యెహోవాకు హోమము చేయవలెను. ఈ పండుగ ఆత్మీయ ప్రకారముగా, ప్రభువు రాకడలో సంఘము కొనిపోబడుటను సూచించుచున్నది. "ఆర్భాటముతోను ప్రధానదూత
శబ్దముతోను, దేవుని బూరతోను పరలోకమునుండి ప్రభువు దిగి వచ్చును. క్రీస్తునందుండి మృతులైనవారు మొదటలేతురు. ఆ మీదట సజీవులై నిలిచియుండు మనము వారితోకూడ ఏకముగా ప్రభువును ఎదుర్కొనుటకు .ఆకాశమండలమునకు మేఘములమీద కొనిపోబడు దుము.. కాగా మనము సదాకాలము ప్రభువుతో కూడ ఉందుము" [I దెస్స 4:16,17].
మనము విశ్రాంతి పండుగ, పస్కా పండుగ, పొంగని రొట్టెల పండుగ, పెంతెకొస్తు పండుగ – వీటిని సరియైనవిధముగా ఆచరించినయెడల, మనము శృంగధ్వని పండుగను నిశ్చయ ముగా గొప్ప సంతోషముతో ఆచరించగలవారముగా యుందుము. ఈ శృంగధ్వనుల పండుగను ఆచరించుటకు మనము ఆకాంక్షతో కనిపెట్టవలెను లేనియెడల, మనము ఇతరులకు ముందు ఆచరించిన ఇతర పండుగలును వ్యర్ధమగును.

4. ఇశ్రాయేలీయులు. పాపము నిమిత్తమై ప్రాయశ్చిత్తార్ధ పండుగను ఎప్పుడు ? ఏ విధముగా ఆచరించిరి ? ఇక ఈ పండుగను ఎవరు ? ఎప్పుడు ? ఏ విధముగా ఆచరించుదురు ?

ఇశ్రాయేలీయులు .పాపము నిమిత్తమై ప్రాయశ్చిత్తార్ధ పండుగను ఏడవ నెల తొమ్మిదవనాటి సాయంకాలము మొదలుకొని మరుసటి దినము అనగా, పదియవ దినము సాయంకాలము వరకు ఆచరించబడెను. అదివారికి పాపము నిమిత్తమై ప్రాయశ్చిత్తార్ధ దినము, అందులో వారు పరిశుద్ధసంఘముగా కూడనలెను. ఆ దినమున వారు తమ్మును తాము దు:ఖపరచుకొని యెహోవాకు హోమము చేయవలెను. ఆదినమున వారు ఏపనియు

చేయకూడదు, ఆ దినమున ఏ పనినైనను చేయు ప్రతివాడును, తన్నుతాను దు:ఖపరచుకొనిన ప్రతివాడును తన ప్రజలలోనుండి కొట్టివేయబడును.

ప్రభువు తన రహస్య రాకడలో పెండ్లికుమార్తెయైన సంఘమును తన యొద్దకు చేర్చుకొనిన తరువాత జరుగు ఒక సంభవమును ఈ పండుగ సూచించుచున్నది. భూమియొక్క ప్రధమఫలములను పిలువబడు జయించిన పరిశుద్ధులు కొనిపోబడిన తరువాత, సంఘములో శేషించినవారు సంపూర్ణపరచబడనందువలన విడిచిపెట్టబడు దురు.అయినప్పటికిని, వారు ప్రభువుయొక్క రహస్య రాకడకు తరువాతగల మూడున్నర సంవత్సరముల శ్రమల కాలములో హతసాక్షులుగా మరణించినయెడల, వారు మొదటి పునరుత్థానములో పాలుపొందుదురు. మృగము పేరైనను, దాని పేరిట సంఖ్యయైనను, దాని ముద్రయైనను తమమీద వేయించుకొనక యుండుటవలనను, శ్రలన్నిటిని సహించుట వలనను, ఆఖరిగా హతసాక్షులుగా మరణించుటవలనను వారు తమ పాపము నిమిత్తమై ప్రాయశ్చిత్తార్ధ పండుగను ఆచరించుచున్నారు.

5. ఇశ్రాయేలీయులు పర్ణశాలల పండుగను ఏ విధముగా ఆచరించిరి ? ఎందుకు ఆచరించిరి ? దాని ఆత్మీయ అర్ధమేమి ?

ఈ పండుగ ఏడవనెల పదునయిదవ దినము మొదలుకొని ఏడు దినములవరకు ఆచరింపబడెను. ఏడు దినములు వారు యెహోవాకు హోమార్పణము చేయవలెను. అందులో వారు జీవనోపాధియైన ఏ పనియు చేయకూడదు. వారు దబ్బపండ్లను, ఈత మట్టలను, గొంజిచెట్ల కొమ్మలను, కాలువలయొద్దనుండు నిరవంజి చట్లను పట్టుకొని, ఏడు దినములు పర్ణశాలలలో నివసించి, తమ దేవుడైన యెహోవా సన్నిదిని ఉత్సహించు చుండవలెను.

దేవుడు ఐగుప్తు దేశములోనుండి ఇశ్రాయేలీయులను రప్పించినప్పుడు, వారిని పర్ణశాలలో నివసింపజేసెనని వారి సంతతివారు ఎరుగునట్లు. ఇశ్రాయేలీయులలో పుట్టిన వారందరు పర్ణశాలలో నివసింపవలెను.

ఈ పండుగ వెయ్యి సంవత్సరముల పరిపాలనకు ఛాయగా ఉన్నది. వెయ్యి సంవత్సర పరిపాలనలో మనము ప్రభువుతో వెయ్యి సంవత్సరములు పరిపాలనచేసి, ఆయనతో సంతోషముగా ఉందుము.

**IV.** **<u>నీతిబోధ</u> :- .దేవుని బిడ్డలు యేసుతో యుగయుగములు పరమానందముతో జీవించుటకు తమ్మును సిదపరచుటకుగాను పండుగలన్నియు క్రొత్త నిబంధనకాలముకొరకు గొప్ప ఆత్మీయ అర్ధముతో ప్రభువుచేత నియమింపబడెను.**

- - - - -

Standard - 10 పాఠము - 14

# క్రీస్తుయొక్క మర్మము

[ఎఫెసీయులకు 3:3-6]

**I.** **<u>కంఠత వాక్యము</u>:**

**<u>ఎఫెసియులకు, 3:3-7</u>** :- ఎట్లనగా - క్రీస్తు మర్మము దేవదర్శనమువలన నాకు తెలియపరచబడినదను సంగతిని గూర్చి మునుపు సంక్షేమముగా వ్రాసితిని.

మీరు దానిని చదివినయెడల దానినిబట్టి ఆ క్రీస్తు మర్మమును గూర్చి నాకు కలిగిన జ్ఞానము గ్రహించుకొనగలరు.

ఈ మర్మమిప్పుడు ఆత్మమూలముగా దేవుని పరిశుద్ధులగు అపొస్తలులకును ప్రవక్తలకును బయలుపరచబడియున్నట్టుగా పూర్వకాలమందు మనుష్యునికి తెలియపరచబడలేదు.

ఈ మర్మమేదనగా - అన్యజనులు సువార్తవలన క్రీస్తుయేసునందు, యూదులతోపాటు సమాన వారసులును, ఒక శరీరమందలి సాటి అవయవములును వాగ్ధానములో పాలివారైయున్నారనునదియే.

దేవుడు కార్యకారియగు తనశక్తినిబట్టి నాకు అనుగ్రహించిన కృపావరము చొప్పున నేను ఆ సువార్తకు పరిచారకుడనైతిని.

**II.** **<u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము</u> :**

1. పరిశుద్ధ గ్రంధములో ఎన్ని మర్మములున్నవి ?

   పరిశుద్ధ గ్రంధములో పదమూడు మర్మములున్నవి, [సిలబస్]

2. అబ్రాహాము వాగ్ధానములను ఏ విధముగా పొందెను ?

   అబ్రాహాము వాగ్ధానములను విశ్వాసము వలననైన నీతిమూలముగా పొందెను.[రోమా 4:13].

3. తండ్రియొక్క వాగ్ధానము మనలో ఎప్పుడు నెరవేర్చబడును ?

మనము పరిశుద్ధాత్మ భాప్తీస్మము పొందునప్పుడు, తండ్రియొక్క వాగ్దానము మనలో నెరవేర్చబడును. [లూకా 24:49]

III. <u>**క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయుము**</u>:

1. క్రీస్తు మర్మములో ఎన్ని భాగములు కలవు ? అవి ఏవి ?

    క్రీస్తు మర్మములో మూడు భాగములు కలవు, అవేవనగా :-

    1. అన్యజనులు ఒక శరీరమందలి సాటి అవయవములు.
    2. అన్యజనులు క్రీస్తునందు తండ్రియొక్క వాగ్దానములో పాలివారు
    3. అన్యజనులు సువార్తవలన సమాన వారసులు.

2. క్రీస్తుసంఘమైన ఆయన శరీరముయొక్క అవయవములుగా ఎవరు మార్చబడుచున్నారు ?

    పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మము పొందువారందరును, యూదులైనను గ్రీసుదేశస్థులైనను, సంఘమైన ఆయన శరీరము యొక్క అవయవములుగా మార్చబడు చున్నారు.[I కొరింథీ 12:13]

3. కృపాకాలములో అన్యజనులకు అనుగ్రహింపబడిన గొప్ప భాగ్యము ఏమి ?

    ప్రభువైన యేసుక్రీస్తు మూలముగా అన్యజనులనుకూడ క్రీస్తు శరీరమైన సంఘము లోనికి తీసుకొనివచ్చుచున్నాడు [ఎఫెసి 2:11-16]. పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మము పొందువారందరును. సంఘమైన ఆయన శరీరము యొక్క అవయవములుగా మార్చబడుచున్నారు.[I కొరింథీ 12:13]

4. దేవుడు అబ్రాహాముకు ఇచ్చిన వాగ్దానములలు ఏవి ?

    అబ్రాహాము లోకమునకు వారసుడగుననియు, అనేక జనులకు తండ్రియగు ననియు అతనికి వాగ్దానము చేయబడెను [ఆది 12:2,3].

5. అబ్రాహాముకు ఇచ్చిన ఆశీర్వాదములు [వాగ్దానములు] ఏ విధముగా మనకు వచ్చుచున్నవి ?

    అబ్రాహాముయొక్క సంతతి క్రీస్తు [గలతీ 3:16]. పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మము ద్వారా క్రీస్తు మనలోనికి వచ్చుచున్నాడు [యోహాను 14:16,20]. ఈ విధముగా క్రీస్తు మనలోనికి వచ్చుటవలన అబ్రాహాముకు అనుగ్రహింపబడిన ఆశీర్వాదములు ఆయన ద్వారా మనకు వచ్చుచున్నవి.

6. దేవుడు ఏ విధముగా ఇశ్రాయేలీయులను వారసులుగా ఏర్పరచుకొనెను ?

దేవుడు ఇశ్రాయేలీయులను ఏర్పరచుకొని తన నియమములను వారికిచ్చి, వాటి మూలముగా వారిని వారసులుగా చేసెను.

7. దేవుడు ప్రభువైన యేసుక్రీస్తుని ఎందుకు సమస్తమునకు వారసునిగా చేసెను ?

దేవుడు తన సొంత కుమారుడైన ప్రభువైన యేసుక్రీస్తును ఈ లోకమునకు పంపెను. మనుష్యుడుగా అవతరించిన ఆయన అపవాదిని సిలువమీద జయించినందువలన [హెబ్రీ 2:14,15], దేవుడు ఆయనను సమస్తమునకును వారసునిగా నియమించెను. [హెబ్రీ 1:2].

8. అన్యజనులు ఏ విధముగా సమానవారసులుగా చేయబడుచున్నారు ?

ప్రభువైన యేసుక్రీస్తుయొక్క కల్వరీ మరణముద్వారా అన్యజనులు కూడా ఆయనయందలి విశ్వాసమువలనను, సమాన వారసులుగా చేయబడుచున్నారు. [సిలబస్]

9. అన్యజనులను సమానవారసులుగా చేయు సంపూర్ణ సువార్తను ప్రకటించుటకు దేవుడు ఎవరిని లేపెను ?

అన్యజనులను సమాన వారసులుగా చేయు సంపూర్ణ సువార్తను ప్రకటించుటకు ప్రతిష్టగల అపోస్తలులను దేవుడు లేపెను. [II తిమోతి 1:10,11]

## IV. క్లుప్తముగా జవాబులు వ్రాయుము: .

1. "అన్యజనులు ఒక శరీరమందలి సాటి అవయవములు" అను క్రీస్తుయొక్క మర్మమును వాక్యాధారముతో వ్రాయుము ?

ఇక్కడ చెప్పబడిన "శరీరము" అనగా ఆత్మసంబంధమగు శరీరమైన సంఘము [కొలొస్స 1:18]. ప్రభువైన యేసే ఈ ఆత్మ సంబంధమైన శరీరమునకు శిరస్సుగా యున్నాడు.

పాతనిబంధన కాలములో ఇశ్రాయేలీయులు మాత్రమే దేవుని జనులు లేక దేవుని సంఘముగా యుండిరి [అపొ. 7:38].

అయినప్పటికిని, ఇప్పుడు దేవుడు, ప్రభువైన యేసుక్రీస్తు మూలముగా అన్యజనులను కూడ క్రీస్తు శరీరమైన సంఘములోనుకి తీసుకొనివచ్చుచున్నాడు [ఎఫెసీ 2:11-16]. పరిశుద్ధాత్మ బాప్తీస్మము పొందువారందరును, యూదులైనను, గ్రీసుదేశస్థులైనను, సంఘమైన ఆయన శరీరముయొక్క అవయవములుగా మార్చబడుచున్నారు [I కొరిథీ 12:13]. ఇది, ఈ కృపాకాలములో అన్యజనులకు అనుగ్రహింపబడిన ఒక గొప్ప భాగ్యము.

2. అన్యజనులు క్రీస్తుయేసునందు తండ్రియొక్క వాగ్ధానములో పాలివారు అను క్రీస్తుయొక్క మర్మమును వాక్యాధారముతో వ్రాయుము ?

దేవుడు అబ్రాహామునకును అతని సంతానమునకును వాగ్ధానములను అనుగ్రహించెను. వాటిని గూర్చి ఆదికాండము 12:2.3 లో  మనము చదువుచున్నాము.

అతడు లోకమునకు వారసుడగుననియు, అనేక జనులకు తండ్రియగుననియు అతనికి వాగ్ధానము చేయబడును [రోమా 4:13,17; ఆది 17:5].

అతడు ఈ వగ్ధానములను ధర్మశాస్త్రమూలముగా గాక, విశ్వాసము వలననైన నీతిఫలముగా పొందెము.

ఈ వాగ్ధానములు అబ్రాహామునకు మాత్రమేకాదు, అతని సంతానమునకును చెందును. క్రీస్తే ఆ సంతానము [గలతీ 3:16].

పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మముద్వారా క్రీస్తు మనలోనికి వచ్చుచున్నాడు [యోహాను 14:16,20]. ఈ విధముగా క్రీస్తు మనలోనికి వచ్చుటవలన అబ్రాహాముకు అనుగ్రహింపబడిన ఆశీర్వాదములు ఆయన ద్వారా మనకు వచ్చుచున్నవి. కనుక, మనము పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మము పొందునప్పుడు, తండ్రియొక్క వాగ్ధానము మనలో

నెరవేర్చబడుచున్నది.[గలతీ 3:13,14; లూకా 24:49; అపొ 1:4,5; 2::38,39].

3. అన్యజనులు సువార్తవలన సమానవారసులు అగుట వాక్యాధారముతో వివరించుము ?

ఆదియందు దేవుడు తన స్వరూపమందు తన పోలికెచొప్పున నరుని సృజించి, భూమిమీదనున్న సమస్తమునకును అతనిని వారసునిగాచేసెను [ఆది 1:27,28]. అయినప్పటికిని, నరుడు సాతానుచేత మోసగింపబడి, తన స్వాస్థ్యమును పోగొట్టుకొనెను.

అటు తరువాత దేవుడు ఇశ్రాయేలీయులను ఏర్పరచుకొని తన నియములను వారికిచ్చి, వాటి మూలముగా వారిని వారసులుగా చేసెను. అతితే వారు దానిని నెరవేర్చ లేకపోయిరి.

కాలము సంపుర్ణమైనప్పుడు దేవుడు తన సొంత కుమారుడైన ప్రభువైన యేసు క్రీస్తును ఈ లోకమునకు పంపెను. మనుష్యుడుగా అవతరించిన ఆయన అపవాదిని సిలువమీద జయించినందువలన [హెబ్రీ 2:14,15], దేవుడు ఆయనను సమస్తమునకును వారసునిగా నియమించెను [హెబ్రీ 1:2].

ప్రభువైన యేసుక్రీస్తుయొక్క కల్వరీ మరణముద్వారా అన్యజనులుకూడ ఆయన యందలి విశ్వాసమువలనను, పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మమువలనను, అన్యజనులను సమానవారసులుగా చేయు సంపూర్ణసువార్తను ప్రకటించుటకు ప్రతిష్టగల అపోస్తులులను దేవుడు లేపి, వారికి ఈ మర్మమును బయలుపరచుచున్నాడు [II తిమోతీ 1:9-11].

V. <u>నీతిబోధ</u> :- **మనము ఏ భేదము లేనువారమగుటకై, క్రీస్తు శరీరమైన సంఘమందు మనము ఏకము కావలెను. దానితోపాటు విశ్వాసము వలన దేవుని వాగ్ధానములను పొందుటకు ప్రయాసపడి, అపవాదిని శరీరమును లోకమును జయించి, నిత్యములో ప్రభువైన యేసుతో సమాన వారసులముగా ఏలుబడి చేయవలెను.**

- - - - -

Standard - 10 పాఠము - 15

## వాక్యముచేత పరిశుద్ధపరచబడుట

I. **<u>కంఠత వాక్యము</u>:**

**<u>యోహాను 17: 14</u>** :- వారికి నీ వాక్యమిచ్చియున్నాను. నేను లోకసంబంధిని కానట్టు మీరును లోక సంబంధులు కారు, గనుక లోకము వారిని ద్వేషించును.

**<u>యోహాను 17:17</u>** :- సత్యమందు వారిని ప్రతిష్ట చేయుము. నీ వాక్యము సత్యమే.

**<u>యోహాను 17:19</u>** :- వారు సత్యమందు ప్రతిష్టచేయబడునట్లు వారి కొరకై నన్ను ప్రతిష్టచేసికొనుచున్నాను.

II. **<u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము</u>** :

1. దేవునియొక్క అక్షయమైన వాక్యముచేత సృష్టింపబడిన సర్వ సృష్టి దేనివలన నాశనమునకు లోనాయెను ?

   మనుష్యుడు అవిధేయతవలన పడిపోయినప్పుడు, అతడు నాశనమునకు లోనగుట మాత్రమేగాక, సృష్టియావత్తును నాశనమునకు లోనయ్యెను [రోమా 8:20,21].

2. దేవుడు తన చేతి పనులమీద పడిపోయిన మనుష్యుని మరల ఎప్పుడు అధికారిగా ఉంచును ?

   సృష్టియావత్తును వ్యర్థత, నాశనము అనువాటియొక్క దాసత్వములోనుండి విడుదల చేయబడునప్పుడు, దేవుడు తన చేతిపనులమీద అతనిని మరల అధికారిగా ఉంచును [రోమా 8:20].

3. పడిపోయిన మనుష్యుడు, దేవుని చేతిపనులమీద మరల ఏలుబడిచేయ ఏమిచేయవలెను

?

. దేవుని చేతిపనులమీద మరల ఏలుబడిచేయ అతడు దురాశను అనుసరించుటవలన లోకమందున్న భ్రష్టత్వమును తప్పించుకొని దేవ స్వభావమందు పాలివాడవ్వవలెను [II పేతురు 1:4]..

4. ఒక దేవుని బిడ్డకు ఎప్పుడు లోకమును, లోకమందున్న సమస్తమైన ఆకర్షనలును సుఖబోగములును అరణ్యముగా కనబడును ?

బాప్తీస్మముయొక్క సత్యమందు నిలిచుయుండు ఒక దేవుని బిడ్డకు లోకమును, లోకమందున్న సమస్తమైన ఆకర్షణలును, సుఖబోగములును అరణ్యముగా కనబడును. [సిలబస్].

5. సత్యము అనగా ఏమి ?

దేవుని వాక్యమే సత్యము [యోహాను 1:1].

6. దేవునియొక్క వాక్యము ఎవరు ?

క్రీస్తు దేవుని వాక్యముగా ఉన్నాడు [యోహాను 1:1].

III. <u>**క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయుము**</u>:

1. యేసుక్రీస్తుయొక్క అమూల్యమైన రక్తమువలన విమోచింపబడిన జనులు, సంపూర్ణనతకు సాగిపోవుటకు ఏమి చేయవలెను ?

విమోచింపబడిన జనులు తమ్మును లోకములోనుండియు లోక సంబంధమైన వస్తువులనుండియు ప్రత్యేకించుకొని, ప్రభువుయొక్క వాక్యము చేత పరిశుద్ధపరచబడి, సంపూర్ణతకు సాగిపోవలెను.[సిలబస్]

2. వాక్యముచేత పరిశుద్ధపరచబడు క్రియ ఎప్పుడు మన జీవితములో ప్రారంభమగుచున్నది ?

మనము బాప్తీస్మములో దేవుని సంకల్పమునకు విధేయులమై, ఈ ప్రపంచ ధర్మముచొప్పున మనలను నడిపించిన మన పాప స్వభావమునకు మనము మరణించునప్పుడు ప్రారంబమగుచున్నది. [ఎఫెసీ 2:2,3].

3. దేవుడు ఇశ్రాయేలీయులను, అరణ్యములో ప్రతిదినము మన్నాతో జీవించుటకు నేర్పించెను దానియొక్క ఆత్మీయ అర్ధమేమి ?

మనుష్యుడు ఈ లోకముయొక్క క్షయమైన కార్యములకు మరణించిన తరువాత, మనుష్యుడు దేవుని యొక్క ప్రతి వాక్యము వలనను జీవించవలెననునది చూపుచున్నది

.

4. ఇశ్రాయేలీయులు పొంగని [పులియని] రొట్టెల పండుగను ఆచరిఘవలెను - అనునది దేనికి ఛాయగా ఉన్నది ?

దుర్బోధయైన పులిపిండిని పారవేసి [మత్త. 16:6,12] నిష్కాపట్యముతోను, సత్యముతోను మనము ప్రభువును వెంబడించి. దుర్మార్గతయు దుష్టత్వమునను పులిపిండి లేనివారముగా [I కొరింథీ 5:7,8] జీవించు పరిశుద్ధపరచబడిన జీవితమునకు ఛాయగా ఉన్నది..

5. నిష్కాపట్యముతోను, సత్యముతోను దేవుని వెంబడించు దేవుని పిల్లలు, ఈ లోకములో ఏ విధముగా ప్రకాశించెదరు ?

నిష్కాపట్యముతోను, సత్యముతోను దేవుని వెంబడించు దేవుని పిల్లలు, మూర్ఖమైన వక్రజనము మధ్య,నిరపరాధులును, నిష్కళంకులును అనింధ్యులునైన దేవుని కుమారులగు నట్లు జీవవాక్యమును చేతపట్టుకొని, లోకమందు జ్యోతులవలె ప్రకాశించుదురు. [ఫిలిప్పీ 2:14-16].

6. **"డెక్కలుగలది నెమరివేయుట**" అనునది దేనిని చూపుచున్నది ?

**డెక్కలుగలది** అనునది ప్రత్యేకింపబడిన జీవితము. **నెమరువాయుట** అనునది ప్రభువుయొక్క వాక్యమును ధ్యానించుటను చూపుచున్నది.

7. దేవునియొక్క ఉత్తమమును, అనుకూలమును సంపూర్ణమునైయున్న చిత్తమేదో పరీక్షించి తెలుసుకొనునట్లు మన మనస్సు ఎప్పుడు నూతన పరచబడుచున్నది ?

మనము దేవుని వాక్యమును ధ్యానించి, ఈ లోక మర్యాదను అనుసరింపక, దేవుని చిత్తము చేయుటకు మన శరీరములను సజీవయాగముగా సమర్పించుకొనునప్పుడు మనము నూతనపరచబడుచున్నాము.

8. చేపలకు రెక్కలు ఏవిధముగా సహాయము చేయుచున్నవి ? మన ఆత్మీయ జీవితములో రెక్కలు దేనిని సూచించుచున్నది ?

చేపలు నీటి ప్రవాహమునకు ఎదురుగా ఈదుటకు రెక్కలు సహాయము చేయు చున్నవి. మన జీవితములకు మార్గమును చూపి నడిపించి, ఈ ప్రపంచ ధర్మమును ఎధిరించి ముందున్నవాటికొరకై పేగిరపడుటకు మనకు సహాయముచేయు నిరీక్షనను ఈ రెక్కలు సూచించుచున్నవి.

9. చేపలకు పొలుసు ఏ విధముగా సహాయము చేయుచున్నది? ఆత్మీయ జీవితములో పొలుసులు దేనిని చూపుచున్నవి ?

పొలుసులు మూలముగా చేపలు నీళ్లలో కాపాడబడుచున్నవి. ప్రస్తుతపు దుష్ట లోకములో మన జీవమును పరిశుద్ధతలో కాపాడు విశ్వాసమును ఇది చూపుచున్నది. [I యోహాను 5:4]

10. సత్యవాక్యమైన సువార్తయొక్క రెండు అంశములు ఏవి ?

సత్యవాక్యమైన సువార్త యనునది, జీవమును పరిశుద్ధపరచుచున్న **విశ్వాసము** **నిరీక్షన** అను రెండు అంశములను కలిగియున్నది. [కొలొస్స 1:23]

11. ఇశ్రాయేలీయులు తిన వచ్చునని అనుమతింపబడిన పవిత్రమైన పక్షులు దేనిని చూపుచున్నది ?

ఇశ్రాయేలీయులు తినవచ్చునని అనుమతింపబడిన పవిత్రమైన పక్షులు వాక్యము చేత ఆత్మలో పరిశుద్ధపరచబడిన పవిత్రమైన జీవితమును చూపుచున్నది [సిలబస్]..

12. దేవుని వాక్యము మూలముగా మన ఆత్మను, జీవమును, శరీరమును సంపూర్ణముగా పరిశుద్ధపరచబడుటకు మనము ఏమి చేయవలెను ?

ప్రతిదినము దేవుని వాక్యమును చదివి, ధ్యానించి అందుమూలముగా పొందు ప్రకటనలకు మనము అప్పగించుకొని, దేవుని చిత్తము అర్ధము చేసికొనినవారముగా మనము జీవించవలెను. ఆ విధముగా చేయునప్పుడు, దేవుని వాక్యము మన శరీరమును, జీవమును, ఆత్మను సంపూర్ణముగా పరిశుద్ధపరచును. [నీతిబోధ]

## IV. క్లుప్తముగా జవాబులు వ్రాయుము:

1. మనము ఎందుకు దేవుని వాక్యముచేత పరిశుద్ధపరచబడవలెను ?

దేవుని స్వరూపమందుసృజింపబడిన నరునికి దేవునియొక్క అక్షయమైన వాక్యముచేత  సృష్టింపబడిన సర్వసృష్టిమీద ఏలుబడి ఇవ్వబడెను.

మనుష్యుడు అవిధేయతవలన పడిపోయినప్పుడు, అతడు నాశనమునకు లోనగుట మాత్రమేగాక, సృష్టియావత్తును నాశనమునకు లోనయ్యెను  [రోమా 8:20,21].

ఏలుబడి చేయవలసినవాడుగాయున్న మనుష్యుడు దాసుడుగా మారి దురాశను అనుసరించుటవలన లోకమందున్న వ్యర్థమైనదియు భ్రష్టత్వమైనదియునైన కార్యములకు దాసుడుగా చేయబడెను,.

సృష్టియావత్తును వ్యర్ధత, నాశనము అనువాటియొక్క దాసత్వములోనుండి విడుదల చేయబడునప్పుడు, దేవుడు తన చేతిపనుల మీద అతనిని మరల అధికారిగా ఉంచును [రోమా 8:20]..అందుకొరకు, అతడు దురాశను అనుసరించుటవలన లోక మందున్న భ్రష్టత్వమును తప్పించుకొని దేవ స్వభావమందు పాలివాడవ్వవలెను [II పేతురు 1:4].

అందుకొరకు అనుగ్రహింపబడిన వాగ్దానములను పొందుటకు అతడు వాక్యముచేత పరిశుద్ధపరవబడవలసినది ఆవశ్యకమయ్యెను.

2. ఒక దేవుని బిడ్డకు లోకమును, లోకమందున్న సమస్త వ్యర్ధమైన ఆకర్షనలును, సుఖబోగములును అరణ్యముగా కనబడుచున్నవి - వివరించుము.

మనము దేవుని సంకల్పమునకు విధేయులమై, ఈ ప్రపపంచ ధర్మము చొప్పున మనలను నడిపించిన [ఎఫెసీ 2"2.3] మన పాప స్వభావమునకు మనము మరణించు చున్నాము, ఈ సత్యము ఇశ్రాయేలీయులు ఎర్ర సముద్రమును దాటినప్పుడు, పాప స్వభా వమునకు ఛాయయైన ఐగుప్తీయుల సేనకు తీర్పు తీర్చబడెను. ఈ విధముగా బాప్తీస్మ మునకు ఛాయగానున్న. ఎర్ర సముద్రమును దాటి వారు అరణ్యములోనికి ప్రవేశించిరి. అందుచేత బాప్తీస్మముయొక్క సత్యమందు నిలిచియుండు ఒక దేవుని బిడ్డకు లోకమును, లోకమందున్న సమస్త వ్యర్ధమైన ఆకర్షనలును, సుఖబోగములును అరణ్యముగా కనబడుచున్నవి.

3. దేవుని వాక్యము ఎప్పుడు ఒకనిని పరిశుద్ధపరచుటకు ప్రారంభించుచున్నది?

ప్రభువైన యేసు తన శిష్యులకొరకు, "నేను లోక సంబంధిని కానట్టు, వారును లోక సంబంధులు కారు. సత్యమందు వారిని ప్రతిష్టచేయుము. నీ వాక్యమే సత్యమని" ప్రార్ధన చేసెను [యోహాను 17:16,17]. అరణ్యములో ప్రతి దినము మన్నాతో జీవించుటకు దేవుడు వారికి నేర్పించెను. ఈ లోకము యొక్క క్షయమైన కార్యములకు మరణించిన తరువాత, మనుష్యుడు దేవుని యొక్క ప్రతివాక్యమువలనను జీవించవలెను. అప్పుడు వాక్యము

అతనిని పరిశుద్ధపరచుటకు ఆరంభించుచున్నది..

4. మనము ఎప్పుడు ఈ లోకమందు జ్యోతులవలే ప్రకాశించువారముగా ఉందుము ?

వాక్యముచేత పరిశుద్ధపరచబడుటకు దుర్బోధయైన పులిపిండి తీసిపారవేయబడవలెను. పొంగని [పులియని] రొట్టెల పండుగను ఆచరించవలెనని ఇశ్రాయేలీయులులకు ఆజ్ఞాపించబడెను. అది దుర్బోధయైన పులిపిండిని తీసిపారవేసి [మత్తయి 16:6,12] నిష్కాపట్యముతోను, సత్యముతోను మనము ప్రభువును వెంబడించి, దుర్మార్గతయు, దుష్టత్వమునను పులిపిండి లేనివారముగా [I కొరింధీ 5:7,8] జీవించు పరిశుద్ధపరచబడిన జీవితమునకు ఛాయగా ఉన్నది. ఈ స్తితిలో మనము, మూర్ఖమైన వక్రజనము మధ్య, నిరుపరాధులును, నిష్కలంకులును అనింద్యులునైన దేవుని కుమారులగునట్లు జీవ వాక్యమును చేతపట్టుకొని లోకమందు జ్యోతులవలె ప్రకాశించువారముగా యున్నాము. [ఫిలిప్పీ 2: 14-16].

V. **వివరించి వ్రాయుము**:

1. వాక్యముచేత శరీరము పరిశుద్ధపరచబడుటను వ్రాయుము ?

**శరీరము పరిశుద్ధపరచబడుట** :- జంతువులలో డెక్కలుగలవై నెమరువేయునవి [లేవీయ, 11:3].

**డెక్కలుగలది** అనునది ప్రత్యేకింపబడిన జీవితము. **నెమరువాయుట** అనునది ప్రభువుయొక్క వాక్యమును ధ్యానించుటను చూపుచున్నది, మనము .ఈ లోక మర్యాదను అనుసరింపక, దేవుని చిత్తము చేయుటకు మన శరీరములను సజీవయాగముగా సమర్పించుకొని దేవుని వాక్యమును ధ్యానించునప్పుడు, దేవునియొక్క ఉత్తమమును, అనుకూలమును సంపూర్ణమునైయున్న చిత్తమేదో పరీక్షించి తెలుసుకొనునట్లు మన మనస్సు నూతన పరచబడుచున్నది [రోమా 12:1,2]. ప్రత్యేకింపబడిన జీవితమును కాపాడుకొని, ప్రభువు యొక్క వాక్యమును ధ్యానించు మనుష్యునియొక్క భాగ్యమును గూర్చి కీర్తనకర్త చెప్పుచున్నాడు [కీర్త, 1:1-3].

2. వాక్యము మూలముగా మన జీవము పరిశుద్ధపరచబడుటను వివరించుము ?

**జీవము పరిశుద్ధపరచబడుట** :- నీటిలో వేటికి రెక్కలు పొలుసులు ఉండునో అవన్నియు [లేవియ 11:9] :-చేపలు నీటి ప్రవాహమునకు ఎదురుగా ఈదుటకు రెక్కలు సహాయము చేయుచున్నవి. మన జీవితములకు మార్గమును చూపి నడిపించి, ఈ ప్రపంచ ధర్మమును ఎధిరించి ముందున్నవాటికొరకై వేగిరపడుటకు మనకు సహాయముచేయు నిరీక్షనను ఈ రెక్కలు సూచించుచున్నవి. ఈ నిరీక్షణ ఆత్మకు లంగరువలెనుండి తెరలోపల ప్రవేశించుచున్నది అని చెప్పబడియున్నది [హెబ్రీ 6:19] .పొలుసులు మూలముగా చేపలు

నీల్లలో కాపాడబడుచున్నవి. ప్రస్తుతపు దుష్ట లోకములో మన జీవమును పరిశుద్ధతలో కాపాడు విశ్వాసమును ఇది చూపుచున్నది. [I యోహాను 5:4]. సత్యవాక్యమైన సువార్త యనునది, జీవమును పరిశుద్ధపరచుచున్న **విశ్వాసము నిరీక్షన** అను రెండు అంశములను కలిగియున్నది. [కొలొస్స 1:23].

3. వాక్యము ద్వారా మన ఆత్మ పరిశుద్ధపరచబడుటను గురించి వివరించుము ?

**<u>ఆత్మ పరిశుద్ధపరచబడుట</u>** :- పావురమువంటి పవిత్రమైన పక్షులు : "నేను మీతో ఎప్పిన మాటనుబట్టి మీరిప్పుడు పవిత్రులైయున్నారు" [యోహాను 15:3] అని ప్రభువైన యేసు చెప్పెను. ఇశ్రాయేలీయులు తినవచ్చునని అనుమతింపబడిన పవిత్రమైన పక్షులు వాక్యముచేత ఆత్మలో పరిశుద్ధపరచబడిన పవిత్రమైన జీవితమునుచూపుచున్నవి. ఆకాశములో ఎగురుచున్న ఒక పక్షివలె, బాప్తీస్మమును పొందిన తరువాత, విశ్వాసము వలన ఆత్మలో క్రీస్తుతోకూడ లేపబడియున్న ఒక ఉన్నతమైన జీవితమును చేయుటకు
మనము పిలువబడియున్నాము [కొలొస్స 2:12]. క్రీస్తు దేవుని వాక్యమైయున్నాడు. మనము ఆయనయందును, ఆయన మనయందును ఎడతెగక నిలిచియుండునప్పుడు, మనము ఆయన వాక్యముచేత పరిశుద్ధపరచబడుచున్నాము. భూసంబంధమైనవాటిమీద మనస్సు పెట్టుకొనక, పైనున్నవాటినే వెదకుటకు ఆ వాక్యముమనలను జీవింప జేయుచున్నది.

## VI. <u>వివరముగాను తేటగాను వాక్యాధారముతో వ్రాయుము</u>:

1. వాక్యముచేత పరిశుద్ధపరచబడుట, సత్యమును, పవిత్రమైన మూడు విధములైన జీవులద్వారా వివరించుము ?

**<u>శరీరము పరిశుద్ధపరచబడుట</u>** :- జంతువులలో డెక్కలుగలపై నెమరుపేయునవి [లేవీయ, 11:3].

**డెక్కలుగలది** అనునది ప్రత్యేకింపబడిన జీవితము. **నెమరువాయుట** అనునది ప్రభువుయొక్క వాక్యమును ధ్యానించుటను చూపుచున్నది,
మనము .ఈ లోక మర్యాదను అనుసరింపక, దేవుని చిత్తము చేయుటకు మన శరీరములను సజీవయాగముగా సమర్పించుకొని దేవుని వాక్యమును ధ్యానించునప్పుడు, దేవునియొక్క ఉత్తమమును, అనుకూలమును సంపూర్ణమునైయున్న చిత్తమేదో పరీక్షించి తెలుసుకొనునట్లు మన మనస్సు నూతన పరచబడుచున్నది [రోమా 12:1,2].

ప్రత్యేకింపబడిన జీవితమును కాపాడుకొని, ప్రభువు యొక్క వాక్యమును ధ్యానించు మనుష్యునియొక్క భాగ్యమును గూర్చి కీర్తనకర్త చెప్పుచున్నాడు [కీర్త, 1:1-3].

<u>**జీవము పరిశుద్ధపరచబడుట**</u> :- నీటిలో వేటికి రెక్కలు పొలుసులు ఉండునో అవన్నియు [లేవియ 11:9] :-

చేపలు నీటి ప్రవాహమునకు ఎదురుగా ఈదుటకు రెక్కలు సహాయము చేయుచున్నవి. మన జీవితములకు మార్గమును చూపి నడిపించి, ఈ ప్రపంచ ధర్మమును ఎధిరించి ముందున్నవాటికొరకై వేగిరపడుటకు మనకు సహాయముచేయు నిరీక్షనను ఈ రెక్కలు సూచించుచున్నవి.

ఈ నిరీక్షణ ఆత్మకు లంగరువలెనుండి తెరలోపల ప్రవేశించుచున్నది అని చెప్పబడి యున్నది [హెబ్రీ 6:19] .

పొలుసులు మూలముగా చేపలు నీళ్లలో కాపాడబడుచున్నవి. ప్రస్తుతపు దుష్ట లోకములో మన జీవమును పరిశుద్ధతలో కాపాడు విశ్వాసమును ఇది చూపుచున్నది. [I యోహాను 5:4].

సత్యవాక్యమైన సువార్త యనునది, జీవమును పరిశుద్ధపరచుచున్న **విశ్వాసము, నిరీక్షన** అను రెండు అంశములను కలిగియున్నది. [కొలొస్స 1:23].

<u>**ఆత్మ పరిశుద్ధపరచబడుట**</u> :- పావురమువంటి పవిత్రమైన పక్షులు :-

"నేను మీతో ఎప్పిన మాటనుబట్టి మీరిప్పుడు పవిత్రులైయున్నారు" [యోహాను 15:3] అని ప్రభువైన యేసు చెప్పెను.

ఇశ్రాయేలీయులు తినవచ్చునని అనుమతింపబడిన పవిత్రమైన పక్షులు వాక్యముచేత ఆత్మలో పరిశుద్ధపరచబడిన పవిత్రమైన జీవితమును చూపుచున్నవి.

ఆకాశములో ఎగురుచున్న ఒక పక్షివలె, బాప్తీస్మమును పొందిన తరువాత, విశ్వాసమువలన ఆత్మలో క్రీస్తుతోకూడ లేపబడియున్న ఒక ఉన్నతమైన జీవితమును చేయుటకు మనము పిలువబడియున్నాము [కొలొస్స 2:12]. క్రీస్తు దేవుని వాక్యమై యున్నాడు.

మనము ఆయనయందును, ఆయన మనయందును ఎడతెగక నిలిచియుండు నప్పుడు, మనము ఆయన వాక్యముచేత పరిశుద్ధపరచబడుచున్నాము.

భూసంబంధమైనవాటిమీద మనస్సు పెట్టుకొనక, పైనున్నవాటినే వెదకుటకు ఆ వాక్యము మనలను జీవింపజేయుచున్నది.

ఈ విధముగా పరిశుద్ధపరచబడిన మనము, నిందారాహితులుగా కాపాడబడి, క్రీస్తు దినముకొరకు నిష్కపటులమును, నిర్దోషులునై యుండవలెను [ఫిలిప్పీ 1:9-11]. దేవుడు మన ఆత్మను, జీవమును, శరీరమును పరిశుద్ధపరచి, మన ప్రభువైన యేసుక్రీస్తుయొక్క రాకడయందు మనలను నిందారహితులనుగా కాపాడుటకు శక్తిమంతుడై యున్నాడు.

VII. <u>నీతిబోధ</u> :- **ప్రతిదినము దేవుని వాక్యమును చదివి, ధ్యానించి అందుమూలముగా పొందు ప్రకటనలకు మనము అప్పగించుకొని, దేవుని చిత్తము అర్థము చేసికొనినవారముగా మనము జీవించవలెను. ఆ విధముగా చేయునప్పుడు, దేవుని వాక్యము మన శరీరమును, జీవమును, ఆత్మను సంపూర్ణముగా పరిశుద్ధపరచును.**

\- - - - - - -

Standard - 10 పాఠము - 16

## దైవిక స్వస్థత [భాగము - I ]

I. **<u>కంఠత వాక్యము</u> :**

**<u>మత్తయి 8:16,17</u> :-** సాయంకాలమైనప్పుడు జనులు దయ్యములను పట్టిన అనేకులను ఆయన యొద్దకు తీసుకొనివచ్చిరి.

ఆయన మాటవలన దయ్యములను వెళ్ళగొట్టి రోగులనెల్లను స్వస్థపరచెను. అందు వలన ఆయనే మన బలహీనతలను వహించుకొని మన రోగములను భరించెనని ప్రవక్తయైన యెషయాద్వారా చెప్పబడినది నెరవేరెను.

II. **<u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము</u>** :.

1. దైవిక స్వస్థత అనగా ఏమి ?

ఎవడైనను తన శరీరమందు రోగియైనయెడల, శరీరమునకును, జీవమునకును ప్రభువుగాయున్న దేవునిమీద తన నిరీక్షణ యంతటిని యుంచి, విశ్వాసముద్వారా పొందు స్వస్థతయే దైవిక స్వస్థత యగును. [సిలబస్].

2. దైవిక స్వస్థతకొరకు కనిపెట్టియున్న ఒక దేవుని బిడ్డకు, ప్రభువు స్వస్థపరచు పనిని ఎచ్చట ప్రారంభించుచున్నాడు ?

మనుష్యుని శరీరము క్షయమైనదిగా యున్నప్పటికిని, అతని ప్రాణము నిత్యమైన దిగా యున్నది. కనుక, తన శరీర స్వస్థత కొరకు దేవునికొరకు కనిపెట్టుకొనియుండు ఒక

మనుష్యునియొక్క అంతర్య పురుషునిలో మొదటిగా ప్రభువు స్వస్థత పని ప్రారంభించు చున్నాడు.

మరియొక మాటలో, దైవిక స్వస్థత ప్రాణము లేక జీవములో ప్రారంభమగుచున్నది. అపొస్తలుడు, "నీ ఆత్మ [ప్రాణము - [soul] వర్ధిల్లుచున్న ప్రకారము నీవు అన్ని విషయము లలోను వర్ధిల్లుచు సౌఖ్యముగా ఉండవలెనని ప్రార్థించుచున్నాను" అని చెప్పినది దీనిని గూర్చియే అని చెప్పవచ్చును [III యోహాను 2]..

3. రోగమునుండి స్వస్థత పొందుటకు మనము మందులను ఉపయోగించుటను పరిశుద్ధ గ్రంథము అంగీకరించుచున్నదా ? ఎందుకు ?

    1. నిర్గమకాండము 15:26 లో, "నిన్ను స్వస్థపరచు యెహోవాను నేనే" అని దేవుడు చెప్పెను. కాబట్టి,, దేవుని బిడ్డల యొక్క స్వస్థత మందులద్వారా యుండకూడదు.
    2. II దినవృత్తాంతములు 16:12 లో, ఆసా తన వ్యాధిలో. "యెహోవాయొద్ద విచారణ చేయక వైద్యులను పట్టుకొనెను" అని వ్రాయబడియున్నది. ఇందునుండి మనము మందులను ఉపయోగించుటను పరిశుద్ధ గ్రంథము అంగీకరించుటలేదని గ్రహించుకొనుచున్నాము.

4. దేవుని బిడ్డలు దైవిక స్వస్థతను పొందు మార్గములు ఏవి ?

    1. తమ పాపములను ఒకనితో నొకడు ఒప్పుకొని, ఒకనికొరకు ఒకడు ప్రార్థన చేయుట [యాకోబు 5:16].
    2. సంఘపు పెద్దలను పిలుచుట [యాకోబు 5:14,15].
    3. కష్టములోయుండు ఇతరుల నిమిత్తము ప్రార్థన చేయుట [యోబు 42:10].

5. దైవిక స్వస్థతకొరకు కాచుకొనిన రోగులుఎల్లప్పుడును తక్షణమే స్వస్థతను పొందుచున్నారా ? ఉదాహరణములతో వ్రాయుము ?

లేదు. దేవుడు ఒక అద్భుతమును జరిగించునప్పుడు వారు తక్షణమే స్వస్థతను పొందవచ్చును, అయితే, అయితే, తక్షణమైన స్వస్థతయనునది ఖచ్చితమైనది కాదు. ఉదాహరణములు :-

1. పరి. పౌలు త్రోఫిము రోగియైనందున అతని మిలేతులో విడిచివచ్చెను [II తిమోతీ 4:20].

2. పరి. పౌలుకు శరీరములో ఒక ముల్లు ఉంచబడెను. అతడు ముమ్మారు వేడుకొనినను అతనికి తక్షణమే విడుదల దొరకలేదు [II కొరింథీ 12:7-9].

6. దైవిక స్వస్థతకొరకు కనిపెట్టుకొనియుండుటవలన కలుగు మేలులు ఏవి ?
    1. విశ్వాసము కట్టబడుచున్నది.
    2. మన పాపములను కనుగొని, మనలను మనము పవిత్రపరచుకొని, ఒకనితో నొకడు సమాధానపడుటకు అది సహాయముగా యున్నది.
    3. దేవుని భయము వృధి పొందుచున్నది. [సిలబస్]
7. దేవిని బిడ్డ రోగముకొరకు మందు తీసుకొనుట దేవుని ఆలోచన కాదు. వివరించుము.

    దేవుడు మనుష్యుని సృష్టించినప్పుడు, మందు ఆయనయొక్క పధకములో లేదు. ఆయన మనుష్యునికి తినుటకు అవసరమైన ఆహారమును, త్రాగుటకు నీటిని మాత్రమే ఇచ్చెను. మనుష్యుడు పాపము చేయుటకు ముందు, అతడు రోగిగా యుండలేదు.. కల్వరీ మూలముగా పాపమునుండి విడుదల దొరుకునట్లుగా, పాపముయొక్క ఫలమైన రోగము స్వస్థపరచబడుటకును ప్రభువుయొక్క కల్వరీ మరణము చాలును. అందువలన, రోగము కొరకు మందులు తీసుకొనుట దేవుని ఆలోచన కాదు.

**III. <u>క్లుప్తముగా జవాబులు వాయుము</u> :**

1. ఒకడు రోగి అగుటకుగల కొన్ని ముఖ్యమైన కారణములు వ్రాయుము ?
    1. పరిశుభ్రత లోపము, తిండిబోతుతనము, చెడు అలవాట్లుకు బానిసలై పొగాకు, మధ్యపానమువంటి మత్తు పధార్ధములను ఉపయోగించుట మరియు ప్రకృతియొక్క నియమములను అతిక్రమించుట.
    2. పాపము, అవిధేయత [ద్వితీ 28: 15,22,27].
    3. అపవాది నేరుగా భాధించుట [యోబు 2:7]
    4. విశ్వాస పరీక్ష [I పేతురు 1:7].
    5. దేవునియొక్క శిక్ష [సంఖ్యా 12:1-10; II రాజు 5:22-27]; I కొరింధీ 11: 29,30].
2. రోగులు స్వస్థత పొందుటను గురించి పరిశుద్ధ గ్రంధములో చెప్పబడిన ఐదు సందర్బములను వ్రాయుము ?
    1. అబీమెలెకు యింటివారు అబ్రాహాముయొక్క ప్రార్ధనవలన బాగుచేయబడిరి [ఆది 20:17,18].
    2. మిర్యాముయొక్క కుష్టరోగము మోషేయొక్క ప్రార్ధనవలన స్వస్థపరచబడెను [సంఖ్యా 12:13-15].

3. తాపకరములైన సర్పములచేత కరువబడినవారు, మోషేచేత చేయబడిన ఇత్తడి సర్పమును నిధానించి చూచి బ్రతికిరి. [సంఖ్యా 21:6-9]

4. యేసు తన యొద్దకు వచ్చిన రోగులను స్వస్థపరచెను [మత్త 8:16,17].

5. అపోస్తలులు రోగులను స్వస్థపరచిరి [అపో. 5:15,16; 14:7-10].

3. దేవుని బిడ్డలు దైవిక స్వస్థతను పొందు మార్గమును, దైవిక స్వస్థత కొరకు కనిపెట్టుకొని యుండు రోగులు ఎల్లప్పుడును తక్షణమే స్వస్థత పొందుచున్నారా ? అనునది వాక్యాధారముతో వ్రాయుము ?

1. తమ పాపములను ఒకనితో నొకడు ఒప్పుకొని, ఒకనికొరకు ఒకడు ప్రార్థన చేయుట [యాకోబు 5:16].

2. సంఘపు పెద్దలను పిలుచుట [యాకోబు 5:14,15].

3. కష్టములోయుండు ఇతరుల నిమిత్తము ప్రార్థన చేయుట [యోబు 42:10]. దైవిక స్వస్థతకొరకు కాచుకొనిన రోగులు ఎల్లప్పుడును తక్షణమే స్వస్థతను పొందుట లేదు. దేవుడు ఒక అద్భుతమును జరిగించునప్పుడు వారు తక్షణమే స్వస్థతను పొందవచ్చును, అయితే, తక్షణమైన స్వస్థతయనునది ఖచ్చితమైనది కాదు. ఉదాహరణములు :-

1. పరి. పౌలు త్రోఫిము రోగియైనందున అతని మిలేతులో విడిచివచ్చెను [II తిమోతీ 4:20].

2. పరి. పౌలుకు శరీరములో ఒక ముల్లు ఉంచబడెను. అతడు ముమ్మారు వేడుకొనినను అతనికి తక్షణమే విడుదల దొరకలేదు [II కొరింథీ 12:7-9].

## IV. <u>**వివరించి జవాబులు వ్రాయుము**</u> :

1. ఒకడు రోగి అగుటకు గల ముఖ్యమైన కొన్ని కారణములను, రోగులు స్వస్థత పొందుటను గురించి పరిశుద్ధ గ్రంధములో చెప్పబడిన ఐదు సందర్బములను వాక్యాధారముతో వ్రాయుము ?

**ఒకడు రోగి అగుటకు ముఖ్యమైన కొన్ని కారణములు** :-

1. పరిశుభ్రత లోపము, తిండిబోతుతనము, చెడు అలవాట్లుకు బానిసలై పొగాకు, మధ్యపానమువంటి మత్తు పధార్థములను ఉపయోగించుట మరియు ప్రకృతియొక్క నియమములను అతిక్రమించుట.

2. పాపము, అవిధేయత [ద్వితీ 28: 15,22,27].

3. అపవాది సేరుగా భాధించుట [యోబు 2:7]

4. విశ్వాస పరీక్ష [I పేతురు 1:7].

5. దేవునియొక్క శిక్ష [సంఖ్యా 12:1-10; II రాజులు 5:22-27]; I కొరింధీ 11: 29,30].

**రోగులు స్వస్థత పొందుటను గురించి పరిశుద్ధ గ్రంథములో చెప్పబడిన ఐదు సందర్భములు** :-

1. అబీమెలెకు యింటివారు అబ్రాహాముయొక్క ప్రార్థనవలన బాగుచేయబడిరి [ఆది 20:17,18].
2. మిర్యాముయొక్క కుష్ఠరోగము మోషేయొక్క ప్రార్థనవలన స్వస్థపరచబడెను [సంఖ్యా 12:13-15].
3. తాపకరములైన సర్పములచేత కరువబడినవారు, మోషేచేత చేయబడిన ఇత్తడి సర్పమును నిధానించి చూచి బ్రతికిరి. [సంఖ్యా 21:6-9]
4. యేసు తన యొద్దకు వచ్చిన రోగులను స్వస్థపరచెను [మత్త 8:16,17].
5. అపోస్తలులు రోగులను స్వస్థపరచిరి [అపొ. 5:15,16; 14:7-10].

**V.** <u>నీతిబోధ</u> :- **దేవుడు మనుష్యుని సృష్టించినప్పుడు, మందు ఆయనయొక్క పధకములో లేదు. ఆయన మనుష్యునికి తినుటకు అవసరమైన ఆహారమును, త్రాగుటకు నీటిని మాత్రమే ఇచ్చెను. మనుష్యుడు పాపము చేయుటకు ముందు, అతడు రోగిగా యుండలేదు.. కల్వరీ మూలముగా పాపమునుండి విడుదల దొరుకునట్లుగా, పాపముయొక్క ఫలమైన రోగము స్వస్థపరచబడుటకును ప్రభువుయొక్క కల్వరీ మరణము చాలును. అందువలన, రోగముకొరకు మందులు తీసుకొనుట దేవుని ఆలోచన కాదు.**

- -- - - - -

Standard -10 పాఠము - 17

## దైవిక స్వస్థత [భాగము II]

**I.** **<u>కంఠత వాక్యము</u> :-**

**<u>I పేతురు 2:24</u>** :- మనము పాపము విషయమై చనిపోయి, నీతి విషయమై జీవించునట్లు ఆయన తానే తన శరీరమందు మన పాపములను మ్రానుమీద మోసికొనెను. ఆయన పొందిన గాయముల చేత మీరు స్వస్థత పొందితిరి.

**రోమా 8:11** :-. మృతులలోనుండి యేసును లేపిన ఆత్మ మీలో నివసించిన యెడల, మృతులలో నుండి క్రీస్తుయేసును లేపినవాడు చావునకు లోనైన మీ శరీరములను కూడా మీలో నివసించుచున్న తన ఆత్మద్వారా జీవింపజేయును.

II. **క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయుము** :.

1. కొందరు రోగులైనప్పుడు, తాము "విడుదల పొందనొల్లక యాతన పెట్టబడిన పరిశుద్ధుల యొక్క గుంపునకు చెందినవారని" తమని గురించి తలంచుట సాతానుయొక్క కుయుక్తి అనునది వివరించుము ?

తాము "విడుదల పొందనొల్లక యాతన పెట్టబడిన " పరిశుద్ధులయొక్క గుంపునకు చెందినవారమని కొందరు చెప్పుచున్నారు [హెబ్రీ 11:35-38]. అయితే వారు సూచించు వేద భాగము - అట్టి పరిశుద్ధులు రోగముచేత బాధింపబడక, శత్రువుచేత యాతనపెట్టబడి రనునది మిక్కిలి తేటగా బయలుపరచుచున్నది.

2. "ప్రభువైన యేసుక్రీస్తు యౌవనుడుగా మరణించిన విధముగా రోగముచేత బాధపడుచున్న నేను ఎందుకు యౌవన ప్రాయములో మరణించకూడదు" అను సాతాను మోసగించు కుయొక్తిని, ఏ విధముగా జయించవచ్చును ?

యేసు యౌవనస్థుడుగా మరణించినది నిజమే; అయితే, ఆయన రోగముచేత మరణించలేదు. ఆయన క్రూర మనుష్యులచేత చంపబడెను. మరియు, యేసు మరణము యొక్క ఉద్దేశము మానవజాతియొక్క విమోచనయైయుండెను. అయితే మనకు, అకాల మరణము సంభవించినయెడల ఎవరినైనను మనము పాపమునుండి విమోచించ బోవుటలేదు. అందుచేత మనము యౌవన ప్రాయములో మరణించుటకు అనుకూలముగా ఎటువంటి తర్కము చేయలేము . [సిలబస్]

3 "హిజ్కియా రాజువలె బ్రతికి వెనుకబడిపోవుటకంటెను రోగిగా మరణించుటయే మంచిది" అని ఎవరైన నీతో చెప్పినయెడల నీవు వారికి ఏమి జవాబు ఇచ్చెదవు ?

ఇది అబద్ధమైన తర్కము. దేవుడు తన కనికరముచేత హిజ్కియాను స్వస్థపరచి నప్పటికిని, దేవుని దృష్టికి అనుకూలమైన వాటిని చేయునట్లుగా అతడు తన మార్గములను సరిదిద్దుకొనలేదు. మనము దైవిక స్వస్థతను హక్కుతో అడుగునప్పుడు, నిజముగా పశ్చాత్తా పపడి మన జీవితములో మిగిలిన దినములన్నియు దేవుని మహిమకొరకు జీవించుటకు తీర్మాణించవలెను. [సిలబస్].

4. "నేను రోగిగానే ఉండవలెనని కోరుచున్నాను; ఏలయనగా నా రోగము మూలముగా నేను పరిశుద్ధపరచబడుచున్నాను" అనునది దైవిక స్వస్థతను హక్కుతో పొందుటకు ఆటంక పరచు సాతానుయొక్క కుయుక్తి మాటలు వివరించుము.

రోగము దేవునియొద్దనుండి వచ్చుటలేదు. అది సాతానుయొద్దనుండి వచ్చు చున్నది. కాబట్టి, అది మనలను పరిశుద్ధపరచుటలేదు. మనలను పరిశుద్ధపరచుటకును, సంపూర్ణతకు తెచ్చుటకును యేసుయొక్క బలి మనకు చాలును. కాబట్టి, యేసుతో సమీపించి జీవించుటకును, ఆయనయొక్క పరిశుద్ధతకు పాలివారమగుటకును, మనకు రోగము అక్కర్లేదు. మనము రోగులుగా యున్నను, ఆరోగ్యముగాగలవారముగాయున్నను, మనలను మనమే పరిశుద్ధపరచుకొనుటకును, మన అతిపరిశుద్ధమైన విశ్వాసముమీద మనలను కట్టుకొనుటకును మనము పిలువబడియున్నాము. [సిలబస్]

5. సాతాను క్రియలను రెండింటిని వ్రాయుము ?

    1. రోగము
    2. అకాల మరణము [సిలబస్].

6. మనము స్వస్థపరచబడుట దేవుని చిత్తము అనుటను రెండు వాక్యాధారములతో వ్రాయుము ?

    1. మత్తయి 8:2,3.
    2. III యోహాను 2. వ.

7. రోగమువలన కలుగు అకాల మరణము మన జీవితములో వేటిని ఆటంకపరచును ?

    1. మన సేవను అర్ధాంతముగా ఆపివేయును.
    2. మన పరుగును అంతమువరకు పరుగెత్తుటకు ఆటంకపరచును.[కొలొస్స 4:17; II తిమోతి 4:7].

**III.** <u>**క్లుప్తముగా జవాబులు వ్రాయుము**</u> :

1. కొన్ని సమయములలో స్వస్థమగుటకు ఆలస్యముకావచ్చును. అట్టి సందర్భములలో స్వస్థపరచుటకు దేవునికి నిర్ణయింపబడిన సమయముగలదని మనము జ్ఞాపకము చేసికొని మనము ఏమి చేయవలెను ?

కొన్ని సమయములలో స్వస్థమగుటకు ఆలస్యముకావచ్చును. అట్టి సందర్భము లలో స్వస్థపరచుటకు దేవునికి నిర్ణయింప బడిన సమయముగలదని మనము జ్ఞాపకము చేసికొని, కొన్ని గుర్తింపబడిన కార్యములను చేయవలెను అవేవనగా :-

1. దేవునియందు విశ్వాసము కట్టుకొనవలెను. ఏలయనగా ఒక ఖచ్చితమైన అద్భుతమును జరిగించుటకు లేక స్వస్థ పరచుటకొరకు దేవుడు క్రియచేయ ప్రారంభించుటకు ముందు మనలో స్థిరమైన విశ్వాస ముండవలెను. [మార్కు 9:17-23; మత్తయి 9:27-30]

2. ఆయన వాగ్ధానము చేసిన దానిని నెరవేర్చుటకు స్వస్థతకొరకు ఎడతెగక దేవుని స్తుతించుచు యుండవలెను [రోమా 4:21,22].

3. మీ పరిస్థిని గురించి తృప్తిచెందక, అధైర్యపడక, దేవుని వాగ్ధానములను గట్టిగా పట్టుకొని, దైవిక స్వస్థతను హక్కుతో అడుగవలెను [హెబ్రీ 6:15].

4. ఆయనయొక్క వాగ్ధానును మీరు సందేహించకుండుటకై, మీ విశ్వాసమును కాపాడుకొనుటకు ఓర్పును, జాగ్రత్తయు చేపట్టవలెను [హెబ్రీ 6:11,12].

**IV. <u>వివరముగా జవాబులు వ్రాయుము</u> :**

1. జనులు దైవీక స్వస్థతను హక్కుతో పొందుటను ఆటంకపరచుటకు సాతాను కొన్ని మోసగించు కుయుక్తులను, తలంపులను తీసుకొనిరావచ్చును, దానికి జవాబు ఇచ్చు రీతిగా వాక్యాధారముతో వివరించివ్రాయుము ?

రోగియైయున్న దేవుని బిడ్డలు కొందరు, తాము దైవీక స్వస్థతను హక్కుతో పొందుటను ఆటంక పరచుటకు సాతాను కొన్ని మోసగించు తలంపులను వారిలోనికి తెచ్చుచున్నాడు. ఆవిధముగా అతడు తెచ్చుమోసకరమైన తలంపులను, ఆ తలంపులు తప్పు, అదే గ్రహింపు దేవుని వాక్యాధారముతో వివరముగా క్రింద చూచెదము :-

1. తాము "విడుదల పొందనొల్లక యాతన పెట్టబడిన " పరిశుద్ధులయొక్క గుంపునకు చెందినవారమని కొందరు చెప్పుచున్నారు [హెబ్రీ 11:35-38]. అయితే వారు సూచించు వేద భాగము - అట్టి పరిశుద్ధులు రోగముచేత బాధింపబడక, శత్రువుచేత యాతనపెట్టబడి రనునది మిక్కిలి తేటగా బయలుపరచుచున్నది.

2. కొందరు, "యేసు యౌవనస్థుడుగా మరణించెను.; నేనెందుకు ఆ విధముగా మరణించకూడదు " అని అడుగుచున్నారు. యేసు యౌవనస్థుడుగా మరణించినది నిజమే; అయితే, ఆయన రోగముచేత మరణించలేదు. ఆయన క్రూర మనుష్యులచేత చంపబడెను. మరియు, యేసు మరణముయొక్క ఉద్దేశము మానవజాతియొక్క విమోచనయైయుండెను. అయితే మనకు, అకాలమరణము సంభవించినయెడల

ఎవరినైనను మనము పాపము నుండి విమోచించ బోవుటలేదు. అందుచేత మనము యౌవన ప్రాయములో మరణించుటకు అనుకూలముగా ఎటువంటి తర్కము చేయలేము.

3. "హిజ్కియా రాజువలె బ్రతికి వెనుకబడిపోవుటకంటెను రోగిగా మరణించుటయే మంచిది" అని కొందరు చెప్పుచున్నారు.

ఇది అబద్ధమైన తర్కము. దేవుడు తన కనికరముచేత హిజ్కియాను స్వస్థపరచి నప్పటికిని, దేవుని దృష్టికి అనుకూలమైన వాటిని చేయునట్లుగా అతడు తన మార్గములను సరిదిద్దుకొనలేదు. మనము దైవిక స్వస్థతను హక్కుతో అడుగునప్పుడు, నిజముగా పశ్చాత్తాపపడి మన జీవితములో మిగిలిన దినములన్నియు దేవుని మహిమ కొరకు జీవించుటకు తీర్మాణించవలెను.

4. "నేను రోగిగానే ఉండవలెనని కోరుచున్నాను; ఏలయనగా నా రోగము మూలముగా నేను పరిశుద్ధపరచబడుచున్నాను" అని కొందరు చెప్పుచున్నారు.

రోగము దేవునియొద్దనుండి వచ్చుటలేదు. అది సాతానుయొద్దనుండి వచ్చు చున్నది. కాబట్టి, అది మనలను పరిశుద్ధపరచుటలేదు. మనలను పరిశుద్ధపరచుటకును, సంపూర్ణతకు తెచ్చుటకును యేసుయొక్క బలి మనకు చాలును. కాబట్టి, యేసుతో సమీపించి జీవించుటకును, ఆయనయొక్క పరిశుద్ధతకు పాలివారమగుటకును, మనకు రోగము అక్కర్లేదు. మనము రోగులుగా యున్నను, ఆరోగ్యముగాగలవారముగాయున్నను, మనలను మనమే పరిశుద్ధపరచుకొనుటకును, మన అతిపరిశుద్ధమైన విశ్వాసముమీద మనలను కట్టుకొనుటకును మనము పిలువబడియున్నాము.

## V. <u>వివరముగాను తేటగాను జవాబులు వ్రాయుము</u> :

1. మనమెందుకు దైవిక స్వస్థను హక్కుతో అడుగవెలెననుటకు హల కారణములను వ్రాయుము ?

   1. యేసు మన పాపములను, రోగములను తనమీద భరించి, వాటిని తీసివేయుటకు వచ్చెను[మత్త 8:16,17; I పేతు 2:24]
   2. రోగము, ధర్మశాస్త్రముయొక్క శాపములలో ఒకటిగా ద్వితియోపదేశకాండము 28 - వ. అధ్యాయములో వ్రాయబడి యున్నది. అయితే యేసుక్రీస్తు మనకోసము శాపమై, అన్ని శాపములనుండి మనలను విడుదల చేసియున్నాడు [గలతీ 3:13,14].

3. యేసు అపవాదియొక్క క్రియలను లయపరచుటకే వచ్చెను [I యోహాను 3:8]. అపవాదియొక్క క్రియలలో రోగమును, అసహజమైన మరణము ఇమిడియున్నవి.

4. దేవుని శక్తి మృతులను సమాదులలోనుండి పునరుత్థానులగునట్లు చేయగలదియు, సజీవులుగాయున్న పరిశుద్ధులు రూపాంతరము పొందునట్లు చేయగలదియునై యున్నయెడల, అదేశక్తి ఎంత అధికముగా నేడు మనలను స్వస్థపరచగలదిగా యుండును [రోమా 8:11].

5. యేసు ఎట్టి మినహాయింపు లేకుండ తన యొద్దకు వచ్చిన వారినందరిని స్వస్థపరచెను. "నిన్ను స్వస్థపరచ వీలులేనంతగా నీ రోగము అంత ఘోరమైనది" అని చెప్పి, ఒక్కరినైనను ఆయన పంపివేయలేదు [మత్త 12:16;లూకా 6:19; అపొ 10:38]. ఆయన నిన్న, నేడు, యుగయుగము లకును ఒక్కటే రీతిగా ఉన్నాడు.

6. మనము స్వస్థపరచబడుట దేవుని చిత్తము[మత్త 8:2,3; IIIయోహా 2. వ.].

7. మనము దేవుని వాగ్ధానములను గట్టిగా పట్టుకొనవలెనని చెప్పబడి యున్నది. స్వస్థమగుట యనునది మనకు అనుగ్రహింపబడిన దేవుని యొక్క వాగ్ధానములలో ఒకటి [హెబ్రీ 6:11,12; నిర్గమ 15:26; 23:25].

8. మనము ఒక్కొక్కరమును ఒక నిర్ణయింపబడిన సేవను నెరవేర్చుటకు పిలువబడియున్నాము. రోగమువలన కలుగు అకాల మరణము , మన సేవను అర్ధంతరముగా ఆపివేయును లేక మన పరుగును మనము అంతమువరకు పరుగెత్తుటను ఆటంకపరచును [కొలొస్స 4:17; II తిమోతీ 4:7].

9. వెయ్యి సంవత్సరముల పరిపాలనలోగాని, పరలోకములోగాని రోగము ఉండదు. ఈ లోకములో కూడ మనము రోగము లేనివారముగా ఉండవలెనని దేవుడు కోరుచున్నాడనుటను ఇది చూపుచున్నది.

**VI.** <u>నీతిబోధ</u> :- **దైవిక స్వస్థత బల్లమీదనుండి పడు వట్టి ముక్కలుకాదు, అది పిల్లల రొట్టెయైయున్నది.. కాబట్టి, మనము దైవిక స్వస్థత సత్యమును శ్రద్ధగా నేర్చుకొని, స్వస్థతను హక్కుతో అడుగుటకు మన విశ్వాసమును కట్టుకొనవలెను.**

- - - - -

# ఇశ్రాయేలు రాజ్యము [భాగము - I]

**I.** **కంఠత వాక్యము :-**

**ద్వితి 4:7,8 :-** ఏలయనగా మనము ఆయనకు మొఱ్ఱపెట్టినప్పుడెల్ల మన దేవుడైన యెహోవా మనకు సహాయముగా యున్నట్టు మరి ఏ గొప్ప జనమునకు ఏ దేవుడు సమీపముగా యున్నాడు

మరియు నేడు నేను మీకు అప్పగించుచున్న ఈ ధర్మశాస్త్ర మంతటిలోనున్న కట్టడలను నీతివిధులునుగల గొప్ప జనమేది ?

**ద్వితి 7:6** :- నీవు నీ దేవుడైన యెహోవాకు ప్రతిష్ఠిత జనము. నీ దేవుడైన యెహోవా భూమిమీదనున్న సమస్త జనులకంటే నిన్ను ఎక్కువగా ఎంచి, నిన్ను తనకు స్వకీయ జనముగా ఏర్పరచుకొనెను.

**II.** **క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయుము** :.

1. ఒక కాలములో కనాను అనియు,తరువాత పాలస్తీనా అనియు పిలువబడిన దేశము ఏది ? అది ఎచ్చట ఉన్నది ?

   ఒక కాలములో కనాను అనియు,తరువాత పాలస్తీనా అనియు పిలువబడిన ఇశ్రాయేలు దేశము. రెండు గొప్ప ఖండములైన ఆసియాయు ఆఫ్రికాయు ఐరోపాను కలిసికొను స్థలములో, పడమర ఆసియాలో. మధ్యధరా సముద్రమునకు తూర్పున ఉన్నది.

2. అబ్రాహామునకును అతని సంతానమునకును ఇవ్వబడిన వాగ్దత్త దేశము ఏది? అందులో ఎన్ని జనములు [జాతులు] ఎన్ని రాజులు ఉండిరి ?

   అబ్రాహామునకును అతని సంతానమునకు ఇవ్వబడిన దేశము ఇశ్రాయేలు దేశము. అందులో ఏడు జనములును [జాతులు] ముప్పదియొక రాజులు ఉండిరి [ఆది 15:18-21; ద్వితి 7:1; యెహోషు 12:8-24].

3. అబ్రాహాముయొక్క మనుమల్లలో ఎవరికి ఇశ్రాయేలు దేశమును వాగ్ధానముగాఇవ్వబడెను ? అతనికి ఎంతమది కుమారులు ? వారిని ఏమని పిలిచిరి ?

   అబ్రాహాముయొక్క మనుమడైన ఇశ్రాయేలు అని పేరు మార్చబడిన యాకోబునకు ఈ వాగ్ధానము ఇవ్వబడెను. అతనికి పండ్రెండుమంది కుమారులు. వారి పిల్లలు ఇశ్రాయేలీయులు లేక ఇశ్రాయేలు జనులు అని పిలువబడిరి. [సిలబస్]

4. ఇశ్రాయేలీయులు దేనికొరకు ఐగుప్తుకు వెళ్లి నివసించిరి ? అచ్చట ఎన్ని సంవత్సరములు దాసత్వములో యుండిరి ?

కనానులో ఒక భారమైన కరవు కలిగినప్పుడు, ఇశ్రాయేలీయులు ఆహారమును వెదకి ఐగుప్తునకు వెళ్లి అక్కడ నివసించిరి.వారు అక్కడ. నాలుగు వందల సంవత్సరములు దాసత్వములో యుండిరి .[సిలబస్].

5. ఐగుప్తు దేశమునుండి ఇశ్రాయేలీయులను దేవుడు ఎవరిద్వారా విడుదల చేసెను ?వారు ఎన్ని సంవత్సరములు అరణ్యములో నడిపింపబడిరి ?

మోషే ద్వారా ఐగుప్తులోనుండి విడుదల చేసెను [నిర్గమ 12:40.41], వారు నవది సంవత్సరములు అరణ్య మార్గమున నడిపింపబడిరి.

6. మోషే మరణించిన తరువాత ఇశ్రాయేలీయులను కనానులోనికి నడిపించినది ఎవరు ? ఆయన అన్ని గోత్రములకు దేశమును ఏ విధముగా పంచిపెట్టెను ?

మోషే మరణించిన తరువాత, యెహోషువా వారిని కనానులోనికి నడిపించెను. యెహోషువా చీట్లువేసి అన్ని గోత్రములకును దేశమును పంచిపెట్టెను [సిలబస్].

7. ఇశ్రాయేలీయుల మొదటి న్యాయాధిపతియైన ఒత్నియేలు కాలము మొదలుకొని రాజైన సౌలు కాలము వరకు ఉన్న సంవత్సరములు ఎన్ని ? అన్ని సంవత్సరములలో ఇశ్రాయేలీయులను ఎంతమంది న్యాయాధిపతులు ఏలిరి ?

ఇంచుమించు నాలుగు **వందల ఏబది [450]** సంవత్సరములు.

ఇశ్రాయేలీయులను **పదుమూడు [13]** మంది న్యాయాధిపతులు ఏలిరి, [సిలబస్]

8. ఇశ్రాయేలీయుల కడపటి న్యాయాధిపతి ఎవరు ? ఆ న్యాయాధిపతియొద్ద ఇశ్రాయేలీయులు తమకు ఒక రాజు కావలెనని ఎందుకు అడిగిరి ?

ఇశ్రాయేలీయుల కడపటి న్యాయాధిపతి సమూయేలు.

ఇశ్రాయేలీయులు, తామును ఇతర జనులవలె యుండునట్లుగా, తమ్మును ఏలుటకును, తమ యుద్ధములను జరిగించుటకును తమకు ఒక రాజు కావలెనని కోరిరి. [సిలబస్]

9. దేవుడు ఇశ్రాయేలీయులను తమకు ఎటువంటి జనముగా ఉండుటకై ఏర్పరచుకొనెను ? ఎందుకు ?

దేవుడు భూమిమీదనున్న ఇతర జనములన్నిటికంటెను ఇశ్రాయేలీయులను తనకు స్వకీయజనముగాను, స్వాస్థ్యముగాను ఏర్పరచుకొనెను [I రాజులు 8:51]. ఎందుకనగా దేవుడు తానే వారిని ఏలవలెనని కోరెను.

10. ఇశ్రాయేలీయులు దేవుని చిత్తమునకు విరోధముగా కోరినది ఏమి ? దానిని దేవుడు ఏమి చేసెను ?

ఇశ్రాయేలీయులు తమకు ఒక రాజు కావలెనని దేవుని చిత్తమునకు విరోధముగా కోరిరి. వారు అడిగినది దేవుడు వారికనుగ్రహించెను [సిలబస్].

11.. ఇశ్రాయేలీయుల మొదటి రాజు ఎవరు ? అతని తరువాత ఇశ్రాయేలీయులను పరిపాలనచేసిన ఇద్దరు రాజులు ఎవరు ?

ఇశ్రాయేలీయుల మొదటి రాజు **సౌలు**. అతని తరువాత **దావీదు, సొలొమోను** ఇశ్రాయేలీయులను పరిపాలనచేసిరి [సిలబస్].

12. ఎవరు వెనుకబడిపోవుటవలన రాజ్యముమీదికి న్యాయతీర్పు వచ్చెను ? ఎవరి దినములయందు రాజ్యము రెండుగా విభజింపబడెను ?

సొలొమోను వెనుకబడిపోవుట వలన రాజ్యముమీదికి దేవుని న్యాయతీర్పు వచ్చెను. సొలొమోను కుమారుడైన రెహబాము దినములలో రాజ్యము రెండుగా విభజింపబడెను [సిలబస్].

13. ఇశ్రాయేలీయుల రాజ్యము విభజింపబడినప్పుడు యూదా రాజ్యములోయున్న గోత్రములు ఎన్ని ? అవి ఏవి ? దానికి రాజు ఎవరు ?

యూదా రాజ్యములో రెండు గోత్రములుండెను. అవియూదా బెన్యామీను గోత్రములు. దానికి రాజు రెహబాము [సిలబస్].

14. ఇశ్రాయేలీయుల రాజ్యము విభజింపబడినప్పుడు, ఇశ్రాయేలు రాజ్యములోనున్న గోత్రములు ఎన్ని ? అవి ఏవి ? దానికి రాజు ఎవరు ?

ఇశ్రాయేలు రాజ్యములో యూదా బెన్యామీను గోత్రములు తప్ప మిగిలిన పది గోత్రములు చేరి ఇశ్రాయేలు రాజ్యమయ్యెను. దానికి యెరోబాము రాజు [సిలబస్].

15. యూదా రాజ్యము, ఇశ్రాయేలు రాజ్యము ఏమని పిలువబడెను ?

యూదా రాజ్యమును దక్షణ రాజ్యమనియు, ఇశ్రాయేలు రాజ్యము ఉత్తర రాజ్యమనియు పిలువబడెను. [సిలబస్]

III. **క్లుప్తముగా జవాబులు వ్రాయుము** :

1. సొలొమోను రాజు వెనుకబడిపోవుటవలన రాజ్యములో ఏర్పడిన మార్పు ఏమి ?

సొలొమోను వెనుకబడిపోవుట వలన రాజ్యముమీదికి దేవుని న్యాయతీర్పు వచ్చెను. సొలొమోను కుమారుడైన రెహబాము దినములలో రాజ్యము రెండుగా విభజింపబడెను. యూదా బెన్యామీను గోత్రములుచేరి యూదా గోత్ర రాజ్యమయ్యెను. రెహబాము దానికి రాజుగా యుండెను. మిగిలిన పది గోత్రములు చేరి ఇశ్రాయేలు రాజ్యమయ్యెను. దానికి యెరోబాము రాజు. యూదా రాజ్యమును దక్షిణ రాజ్యమనియు, ఇశ్రాయేలు రాజ్యము ఉత్తర రాజ్యమనియు పిలువబడెను. [సిలబస్]

**IV. <u>వివరముగా జవాబులు వ్రాయుము</u>:**

1. ఇశ్రాయుయేలీయుల మొదటి న్యాయాధిపతి కాలమునుండి ఇశ్రాయేలు రాజ్యము రెండుగా విభజింపబడిన కాలమువరకున్న చరిత్రను వ్రాయుము ?

ఇశ్రాయేలీయుల మొదటి న్యాయాధిపతియైన ఒత్నీయేలు కాలము మొదలుకొని రాజైన సౌలు కాలము వరకు ఇంచుమించు నాలుగు **వందల ఏబది [450]** సంవత్సరములు. ఇశ్రాయేలీయులను **పదుమూడు [13]** మంది న్యాయాధిపతులు ఏలిరి. [అపొ 13:20]. ఇశ్రాయేలీయులు దేవుని ఆజ్ఞలను విడిచిపెట్టి, తమ చుట్టునున్న జనులయొక్క మార్గములలో నడచినప్పుడు, దేవుడు వారిని తమ శత్రువుల చేతికి అప్పగించెను. అయితే వారు తమ చెడుమార్గములను విడిచిపెట్టి దేవునియొద్దకు తిరిగినప్పుడు, ఆయన తన కనికరము వలన ఆయా సమయములలో ఒక రక్షకుని లేపి, అతనిద్వారా వారిని జయమునకు నడిపించెను. కడపటి న్యాయాధిపతియైన సమూయేలు కాలములో ఇశ్రాయేలీయులు, తామును ఇతర జనులవలె యుండునట్లుగా, తమ్మును ఏలుటకును, తమ యుద్ధము

లను జరిగించుటకును తమకు ఒక రాజు కావలెనని కోరిరి. అయితే, దేవుడు భూమిమీద నున్న ఇతర జనములన్నిటి కంటెను ఇశ్రాయేలీయులను తనకు స్వకీయజనముగాను, స్వాస్థ్యముగాను ఏర్పరచుకొనెను [I రాజులు 8:51].

ఎందుకనగా దేవుడు తానే వారిని ఏలవలెనని కోరెను [I సమూ 8:7]. అయినప్పటికిని, వారు అడిగినది దేవుడు వారికనుగ్రహించెను.

సమూయేలుచేత అభిషేకము చేయబడిన సౌలును దేవుడు వారికి మొదటి రాజుగా ఇచ్చెను. అతని తరువాత దావీదును, సొలొమోనును ఇశ్రాయేలీయులను పరిపాలన చేసిరి. సొలొమోను వెనుకబడిపోవుట వలన రాజ్యముమీదికి దేవుని న్యాయతీర్పు వచ్చెను.

సొలొమోను కుమారుడైన రెహబాము దినములలో రాజ్యము రెండుగా విభజింపబడెను. యూదా, బెన్యామీను గోత్రములుచేరి యూదా రాజ్యమయ్యెను. రెహాబాము దానికి రాజుగా ఉండెను. మిగిలిన పది గోత్రములు చేరి ఇశ్రాయేలు రజ్యమయ్యెను. దానికి యెరోబాము రాజయ్యెను. యూదా రాజ్యమును దక్షణ రాజ్యమనియు, ఇశ్రాయేలు రాజ్యము ఉత్తర రాజ్యమనియు పిలువబడెను.

**V.** **<u>వివరముగాను తేటగాను జవాబులు వ్రాయుము</u>** :

1. అబ్రాహాముయొక్క దినములనుండి రాజ్యము రెండుగా బిభజింపబడు కాలమువరకు ఇశ్రాయేలు దేశముయొక్క చరిత్రను వ్రాయుము.

ఇశ్రాయేలు దేశము అబ్రాహామునకును అతని సంతానమునకు ఇవ్వబడిన వాగ్దత్తదేశము [ఆది 15:18-21].అబ్రాహాముయొక్క మనుమడైన ఇశ్రాయేలు అని పేరు మార్చబడిన యాకోబునకు ఈవాగ్ధానము స్థిరపరచబడెను..అతనికి పండ్రెండుమంది కుమారులు. వారి పిల్లలు ఇశ్రాయేలీయులు లేక ఇశ్రాయేలు జనులు అని పిలువబడిరి.

వాగ్దత్తము చేయబడిన దేశములో ఏడు జనములును [జాతులు] ముప్పదియొక రాజులు నివసించుచుండిరి [ద్వితి 7:1; యోహాను 12:8-24].

యాకోబుకు పండ్రెండుమంది కుమారులుండిరి.. వారి పిల్లలు ఇశ్రాయేలీయులు లేక ఇశ్రాయేలు జనులు అని పిలువబడిరి.

కనానులో ఒక భారమైన కరవు కలిగినప్పుడు, ఇశ్రాయేలీయులు ఆహారమును వెదకి ఐగుప్తునకు వెళ్లి అక్కడ నివసించిరి వారు అక్కడ. నాలుగు వందల సంవత్సరములు దాసత్వములో యుండిరి.

వారియొక్క శ్రమల నిమిత్తము వారు పెట్టిన మొరను యెహోవా విని, తన నిబంధ నను జ్ఞాపకము చేసికొనెను [నిర్గమ 6:4,5], వారిని ఆయన మోషేద్వారా ఐగుప్తులోనుండి విడుదల చేసెను [నిర్గమ12:40.41], వారు నవది సంవత్సరములు అరణ్యమార్గమున నడిపింపబడిరి. .

మోషే మరణించిన తరువాత, యెహోషువా వారిని కనానులోనికి నడిపించెను. వాగ్దత్త దేశములో వారు. ఏడు జనములును [జాతులు] ముప్పదియొక రాజులను జయించిరి. [ఆది 15:18-21; ద్వితి 7:1; యెహోషు 12:8-24]. యెహోషువా చీట్లువేసి అన్ని గోత్రములకును దేశమును పంచిపెట్టెను.

.ఇశ్రాయేలీయుల మొదటి న్యాయాధిపతియైన ఒత్నీయేలు కాలము మొదలుకొని రాజైన సౌలు కాలము వరకు ఇంచుమించు **నాలుగు వందల ఏబది [450]** సంవత్సరములు.ఇశ్రాయేలీయులను **పదుమూడు [13]** మంది న్యాయాధిపతులు ఏలిరి [అపొ 13:20]. .ఇశ్రాయేలీయులు దేవుని ఆజ్ఞలను విడిచిపెట్టి, తమ చుట్టునున్న జనులయొక్క మార్గములలో నడచినప్పుడు, దేవుడు వారిని తమ శత్రువుల చేతికి అప్పగించెను.

అయితే వారు తమ చెడుమార్గములను విడిచిపెట్టి దేవునియొద్దకు తిరిగినప్పుడు, ఆయన తన కనికరమువలన ఆయా సమయములలో ఒక రక్షకుని లేపి, అతనిద్వారా వారిని జయమునకు నడిపించెను.

కడపటి న్యాయాధిపతియైన సమూయేలు కాలములో ఇశ్రాయేలీయులు, తామును ఇతర జనులవలె యుండునట్లుగా, తమ్మును ఏలుటకును, తమ యుద్ధములను జరిగించు టకును తమకు ఒక రాజు కావలెనని కోరిరి.

అయితే, దేవుడు భూమిమీదనున్న ఇతర జనములన్నిటి కంటెను ఇశ్రాయేలీ యులను తనకు స్వకీయజనముగాను, స్వాస్థ్యముగాను ఏర్పరచుకొనెను [I రాజులు 8:51].

ఎందుకనగా దేవుడు తానే వారిని ఏలవలెనని కోరెను [I సమూ 8:7].

అయినప్పటికిని, వారు అడిగినది దేవుడు వారికనుగ్రహించెను.

సమూయేలుచేత అభిషేకము చేయబడిన సౌలును దేవుడు వారికి మొదటి రాజుగా ఇచ్చెను. అతని తరువాత దావీదును, సొలొమోనును ఇశ్రాయేలీయులను పరిపాలన చేసిరి. సొలొమోను వెనుకబడిపోవుట వలన రాజ్యముమీదికి దేవుని న్యాయతీర్పు వచ్చెను.

సొలొమోను కుమారుడైన రెహబాము దినములలో రాజ్యము రెండుగా విభజింపబడెను. యూదా, బెన్యామీను గోత్రములుచేరి యూదా రాజ్యమయ్యెను. రెహాబాము దానికి రాజుగా ఉండెను. మిగిలిన పది గోత్రములు చేరి ఇశ్రాయేలు రాజ్యమయ్యెను. దానికి యెరోబాము రాజయ్యెను.

యూదా రాజ్యమును దక్షిణ రాజ్యమనియు, ఇశ్రాయేలు రాజ్యము ఉత్తర రాజ్యమనియు పిలువబడెను. . [సిలబస్]

VI. **నీతిబోధ :- అన్నిటిలోను మనదేవునికి ప్రథమ స్థానమునిచ్చి, మన జీవితమును ఆయన ఏలుబడి చేయునట్లు ఆయనను రాజుగా అంగీకరించవలెను. మాంససంబంధమైన బాహువును మనము ఆశ్రయించకూడదు.**

- - - - -

Standard -10 పాఠము - 19

## ఇశ్రాయేలు రాజ్యము [భాగము - II]

**I.** **కంఠత వాక్యము :**

**II దినవృత్తాంతములు 16:9 :-** తనయెడల యథార్థ హృదయము గలవారిని బలపరచుటకై యెహోవా కనుదృష్టి లోకమంతటను సంచారము చెయుచున్నది. ఈ విషయమందు నీవు మతి తప్పి ప్రవర్తించితివి. గనుక ఇదిమొదలుకొని నీకు యుద్ధములే కలుగును.

**II.** **క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయుము:**

1. యూదా రాజ్యము ఎప్పటినుండి ఎప్పటివరకుండెను ? ఆ కాలములో ఎంతమంది రాజులు ఏలిరి ?

   యూదా రాజ్యము క్రీ. పూ. 975 నుండి క్రీ, పూ. 597 వరకు ఉండెను. ఈ కాలములో యూదా రాజ్యమును ఇరువది మంది రాజులు ఏలిరి. [సిలబస్]

2. ఇశ్రాయేలు రాజ్యము ఎప్పటినుండి ఎప్పటివరకుండెను ? ఈ కాలమందు ఎంతమంది రాజులు ఏలిరి ?

   ఇశ్రాయేలు రాజ్యము క్రీ. పూ. 975 నుండి క్రీ. పూ. 730 వరకు ఉండెను. ఈ కాలములో తొమ్మిది మంది రాజులు ఏలిరి.

3. యూదాకు విరోధముగా దేవునిచేత లేపబడిన రాజు ఎవరు ? ఎందుకు లేపబడెను ?

   బబులోను రాజైన నెబుకద్నెజరును యూదాకు విరోధముగా దేవుడు లేపెను. యూదావారు దేవుని మార్గములలో నడువకయుండిన ఇశ్రాయేలు రాజులతో స్నేహ బంధము కలిగియుండుటవలన యూదాకూడ దేవునికి విరోధముగా పాపము చేయుటకు ప్రారంభించెను. అప్పుడు దేవుడు బబులోను రాజైన నెబుకద్నెజరును యూదాకు విరోధముగా లేపెను. [సిలబస్].

4. యూదావారు ఎప్పుడు బబులోనుకు చెరగా ఎత్తికొనిపోయిరి ? ఆ కాలము మొదలుకొని యెరుషలేము ఏఏ రాజుల ప్రభుత్వము క్రిందకు వచ్చెను ?

   యూదావారు క్రీ. పూ. 586 లో బబులోనుకు చెరగా ఎత్తికొనిపోబడిరి [II రాజులు 25:21]. ఆ కాలము మొదలుకొని, యెరుషలేము వరుసగా బబులోను, మాదీయ, పారసీక,, గ్రీసు, రోమా మొదలైన అన్యజనుల రాజులయొక్క ప్రభుత్వము క్రిందకు వచ్చెను.

5. మహా హెరోదుచేత కట్టబడిన ఆలయము ఎప్పుడు ? ఎవరిచేత నాశనము చేయబడెను?

మహా హెరోదుచేత రోమా పరిపాలన కాలములో కట్టబడిన ఆలయము క్రీ. శ. 70 లో తీతు కైసరుచేత నాశనము చేయబడెను. [సిలబస్].

6.. "సీయోను సంఘము" అను ఉధ్యమమును ఎప్పుడు ? ఎవరిద్వారా ప్రారంభించబడెను ? ఈ సంఘముయొక్క ఉద్దేశమేమి ?

పంతొమ్మిదవ శతాబ్దముయొక్క అంతమందు యూదులలో ఒక గొప్ప మేల్కొలుపు కలిగెను. **తియోడర్ హర్ జెల్** అను ఒక యూదా న్యాయవాది "సీయోను సంఘము" అను ఒక ఉధ్యమమును ఆరంభించెను, "పాలస్తీనా యూదులకు" అనునది ఈ ఉధ్యమము యొక్క ఉద్దేశమై యుండెను.

7. టి. ఎస్. టి. కనుగొని, యుద్ధములో ఆంగ్లేయులు జయించుటకు సహాయము చేసిన **చెయిమ్ వేయిస్ మేస్** ఆంగ్లేయులకు ముందు యుంచిన కోరిక ఏమి ?.

ఆంగ్లేయులు **చెయిమ్ వేయిస్ మేస్** కు బహుమతులు ఇచ్చుటకు ముందుకు వచ్చిరి; అయితే, వాటిని అతడు పొందుటకు నిరాకరించి అందుకు బదులుగా పాలస్తీనాను యూదుల కివ్వవలెనని అడిగెను. [సిలబస్].

8. పాలస్తీనా ఎప్పుడు స్వాతంత్ర్య దేశముగా ప్రకటింపబడి యూదుల కియ్యబడెను ?

రెండవ ప్రపంచ యుద్ధమునకు తరువాత, పాలస్తీనా స్వాతంత్ర్య దేశముగా ప్రకటనచేయబడి యూదుల కియ్యబడెను.

9. లోకరాజ్యములన్నిటికిని రాజులకు రాజుగా యేసు ప్రత్యక్షమగుననుటకు నాలుగు వాక్యాధారములు వ్రాయుము ?

**1**. యిర్మీయా 23:5; **2.** యెహెజ్కేలు 37:24; **3.** జెకర్యా 14:9; **4**.ప్రకటన 19:16

## III. <u>**క్లుప్తముగా జవాబులు వ్రాయుము**</u> :

1. ఇశ్రాయేలీయులు అష్షూరు దేశమునకు చెరగొనిపోవుటకు కారణమేమి ? వారిని చెరగొనిపోయి ఎచ్చట ఉంచెను ?

ఇశ్రాయేలు రాజులును, జనులును జీవముగల దేవుని విడిచిపెట్టి, విగ్రహములకు నమస్కారము చేసిరి [I రాజు 22:52,53]. వారు దేవుని నియమములకు విరోధముగా జీవించిరి. హోషేయ రాజు ఏలుబడిచేసిన కాలములో అష్షూరు రాజు ఇశ్రాయేలీయులకు విరోధముగా వచ్చెను. హోషేయ అతనికి దాసుడయ్యెను. [II రాజు 17:3]. ఏటేట ఇచ్చుచు వచ్చినట్లు తనకు పన్ను ఇయ్యకపోగా, హోషేయ చేసిన కుట్ర అష్షూరు రాజు తెలుసుకొని,

షోమ్రోనుమీదికి వచ్చి , దానిని ముట్టడించెను. అతడు ఇశ్రాయేలువారిని చెరగొనిపోయి, మాదీయుల రెండు పట్టణములలోను వారిని ఉంచెను. [II రాజు 17:4-6]. ఇది క్రీ. పూ. 722 - లో జరిగెను.

2. యూదా రాజ్యము బబులోనుకు చెరగొనిపోవుటకు కారణమేమి ? తదుపరి యెరుషలేము ఏఏ రాజుల ప్రభుత్వము క్రిందికి వచ్చెను ?

బబులోను రాజైన నెబుకద్నెజరును యూదాకు విరోధముగా దేవుడు లేపెను. యూదావారు దేవుని మార్గములలో నడువకయుండిన ఇశ్రాయేలు రాజులతో స్నేహ బంధము కలిగియుండుటవలన యూదాకూడ దేవునికి విరోధముగా పాపము చేయుటకు ప్రారంభించెను. అప్పుడు దేవుడు బబులోను రాజైన నెబుకద్నెజరును యూదాకు విరోధముగా లేపెను. అతని సైన్యము యూదా రాజ్యమునకు విరోధముగా వచ్చి, యెరుష లేమునందున్న యెహోవా మందిరమును, రాజనఘరును అగ్నిచేత కాల్చివేసెను. యూదావారు క్రీ. పూ. 586 లో బబులోనుకు చెరగా ఎత్తికొనిపోబడిరి [II రాజులు 25:21]. ఆ కాలము మొదలుకొని, యెరుషలేము వరుసగా బబులోను, మాదీయ, పారసీక,, గ్రీసు, రోమా మొదలైన అన్యజనుల రాజులయొక్క ప్రభుత్వము క్రిందకు వచ్చెను.

3. పాలస్తీనా ఏ విధముగా యూదుల కియ్యబడెను ?

మొదటి ప్రపంచ యుద్ధములో, ఆంగ్లేయులు జర్మనీ దేశస్థులచేత అపజయమును ఎదుర్కొనవలసిన పరిస్థితి అప్పుడు **మాస్ చెష్టరులో** పనిచేయుచుండిన **చెయిమ్ వేయిస్ మేస్** అను యూదుల రసాయన శాస్త్రజ్ఞుడు **టి. ఎస్. టి** యను ఒక రసాయమును కను గొనెను. ఆంగ్లేయులు జర్మనీ దేశస్తులను ఓడించుటకు ఇది సహాయము చేసెను. అప్పుడు ఆంగ్లేయులు ఈ యూదా విజ్ఞానికి బహుమతులు ఇచ్చుటకు ముందుకు వచ్చిరి; అయితే, వాటిని అతడు పొందుటకు నిరాకరించి అందుకు బదులుగా పాలస్తీనాను యూదుల కివ్వవ లెనని అడిగెను ఆంగ్లేయులు 1917 - లో టర్కీ దేశస్థులను ఓడించి, పాలస్తీనాను ఏలిరి. రెండవ ప్రపంచ యుద్ధమునకు తరువాత, పాలస్తీనా స్వాతంత్ర్య దేశముగా ప్రకటనచేయబడి యూదుల కియ్యబడెను.

## IV. <u>వివరించి జవాబులు వ్రాయుము</u> :

1. టర్కీ దేశస్థుల పరిపాలనలోయున్న పాలస్తీనా ఏ విధముగా స్వాతంత్ర్య దేశముగా ప్రకటన చేయబడి యూదుల కియ్యబడెనో దానిని గురించి వివరించి వ్రాయుము ?

మహా హేరోదుచేత రోమా పరిపాలన కాలములో కట్టబడిన ఆలయము, మన ప్రభువైన యేసుక్రీస్తుయొక్క ప్రవచనము నెరవేరునట్లుగా [లూకా 19:43,44] క్రీ. శ. 70 లో తీతు కైసరుచేత నాశనము చేయబడెను. క్రీ. శ. 135 - లో యూదులు లోకములోని అనేక భాగములకు చెదరగొట్టబడిరి [లూకా 21:24]. రోమా రాజ్యపరిపాలన తరువాత, పాలస్తీనా అనేక అధికారుల చేతులలోనికి వెళ్లెను.

పంతొమ్మిదవ శతాబ్దముయొక్క అంతమందు యూదులలో ఒక గొప్ప మేల్కొలుపు కలిగెను. **తియోడర్ హర్ జెల్** అను ఒక యూదా న్యాయవాది "సీయోను సంఘము" అను ఒక ఉధ్యమమును ఆరంభించెను, "పాలస్తీనా యూదులకు" అనునది ఈ ఉధ్యమముయొక్క ఉద్దేశమై యుండెను. ఆ కాలములో పాలస్తీనా టర్కీ దేశస్థులయొక్క పరిపాలన క్రింద యుండెను.

మొదటి ప్రపంచ యుద్ధములో, ఆంగ్లేయులు జర్మనీ దేశస్థులచేత అపజయమును ఎదుర్కొనవలసిన పరిస్థితి ఏర్పడెను. అప్పుడు **మాస్ చెష్టరులో** పనిచేయుచుండిన **చెయిమ్ వేయిస్ మేస్** అను యూదుల రసాయన శాస్త్రజ్ఞుడు **టి. ఎస్. టి** యను ఒక రసాయమును కనుగొనెను. ఆంగ్లేయులు జర్మనీ దేశస్తులను ఓడించుటకు ఇది సహాయము చేసెను. అప్పుడు ఆంగ్లేయులు ఈ యూదా విజ్ఞానికి బహుమతులు ఇచ్చుటకు ముందుకు వచ్చిరి; అయితే, వాటిని అతడు పొందుటకు నిరాకరించి అందుకు బదులుగా పాలస్తీనాను యూదుల కివ్వవలెనని అడిగెను ఆంగ్లేయులు 1917 - లో టర్కీ దేశస్థులను ఓడించి, పాలస్తీనాను ఏలిరి. రెండవ ప్రపంచ యుద్ధమునకు తరువాత, పాలస్తీనా స్వాతంత్ర్య దేశముగా ప్రకటనచేయబడి యూదుల కియ్యబడెను.

**V.** <u>నీతిబోధ</u> :- **మనము ఇశ్రాయేలీయులవలె యుండక, దేవుని మార్గములన్నిటిలోను యధార్థముగా నడచి, ఆయనతో మనము చేసిన నిబంధనలో స్థిరముగా యుండి, మనము ఆయనను విడిచి ఎడబాయకుండునట్లు జాగ్రత్తగా యుండవలెను.**

- - - - -

Standard - 10 పాఠము - 20

## ఇశ్రాయేలు రాజ్యము [భాగము III]

**I.** **<u>కంఠత వాక్యము</u> :**

**<u>నిర్గమ 19:5</u> :-** కాగా మీరు నామాట శ్రద్ధగా విని నా నిబంధన ననుసరించి నడచినయెడల మీరు సమస్తదేశ జనులలో నాకు స్వకీయ సంపాద్యమగుదురు.

**<u>నిర్గమ 19:6</u> :-** సమస్త భూమియు నాదేగదా, మీరు నాకు యాజకరూపమైన రాజ్యముగాను పరిశుద్ధమైన జనముగాను ఉందురని చెప్పుము నీవు ఇశ్రాయేలీయులతో పలుకవలసిన మాటలు ఇదే అని చెప్పగా |

**II. <u>క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయుము</u>** :.

1. దేవుడు ఇశ్రాయేలీయులతో వారు ఆయన మాట విని, ఆయన నిబంధన ననుసరించి నడచినయెడల, వారు దేవునికి ఏ విధముగా నుందురని నిబంధన చేసెను ?

   వారు ఆయనకు యాజకరూపమైన రాజ్యముగాను, పరిశుద్ధమైన జనముగాను, సమస్త దేశజనులలో ఆయనకు స్వకీయ సంపాద్యముగాను ఉందురని వారితో నిబంధనచేసెను. [నిర్గమ 19:5,6].

2. ఇశ్రాయేలీయులు పాలస్తీనాకు తిరిగి వచ్చుటను గురించిన ప్రవచన వాక్యమును, అది నెరవేరుటను గూర్చి వ్రాయుము ?

   **ప్రవచనము** : యెహెజ్కేలు 11:16,17.

   **నెరవేరుట** : 1919 - వ సంవత్సరము, **బాల్ ఫర్** ప్రకటన ద్వారా, పాలస్తీనా మాతృదేశముగా స్థిరపరచబడునని వాగ్దానము చేయబడెను. రోమా పరిపాలనకు తరువాత యూదులు మరల ఒక దేశముగా అంగీకరింపబడుట ఇదే మొదటి పర్యాయ మగును.

3. యూదులు ఎప్పుడు హిట్లర్ మూలముగా హింసకు గురియైరి ?

   అరబీయులు యూదులు వలస వచ్చుట ఆక్షేపించి, 1920 - వ సంవత్సర మునకును 1930 - వ సంవత్సరమునకును మధ్యలో యూదుల నివాసములను అనేక పర్యాయములు ముట్టడించిరి. అందులో అనేక యూదులు చంపబడిరి. అటుతరువాత యూదులు హిట్లరు మూలముగా అనేక హింసలకు గురియైరి. అందులో లక్షలకొలది జనులు తమ ప్రాణములను పోగొట్టుకొనిరి.

4. ఇశ్రాయేలీయులు అర్బీయులను ఏ యుద్ధములో పూర్తిగా ఓడించిరి ? ఆ యుద్ధము జరిగిన సంవత్సరము ఏది ?

   1967 - లో అరేబియా దేశములకు విరోధముగా జరిగిన ఆరు దినముల యుద్ధములో, ఇశ్రాయేలీయులు వారిని పూర్తిగా ఓడించిరి [సిలబస్].

**III. <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u>** :

1. దేవుడు ఎందుకు ఇశ్రాయేలీయులను చెరపెట్టబడుటకును, చెదరగగొట్టబడుటకును అనుమతించెను ?

దేవుడు ఇశ్రాయేలీయులతో, వారు ఆయన మాట విని, ఆయన నిబంధన ననుసరించి నడచినయెడల, వారు ఆయనకు యాజకరూపమైన రాజ్యముగాను, పరిశుద్ధమైన జనముగాను, సమస్త దేశజనులలో ఆయనకు స్వకీయ సంపాద్యముగాను ఉందురని వారితో నిబంధనచేసెను. [నిర్గమ 19:5,6]. అయితే, వారు ఈ నిబంధనకు విశ్వాసఘాతకులై, జీవముగల దేవుని విడిచి విగ్రహములకును, దేశములోనుండి ఆయన వెళ్లగొట్టిన జనుల యొక్క హేయక్రియలకును తిన్నగా తిరిగినప్పుడు వారు చెరపట్టబడుటకును, లోకములోని అన్ని భాగములకును చెదరగొట్టబడుటకును దేవుడు అనుమతించెను.

2. ఇశ్రాయేలీయులు జీవముగల దేవుని సైన్యముగా సమకూర్చబడుటను గూర్చి ప్రవచన వాక్యమును, అది నెరవేరుటను వ్రాయుము ?

**ప్రవచన :** : యెహెజ్కేలు 37:10,11; జెకర్యా 12:3.

**నెరవేరుట** : అరబీయులు యూదులు వలస వచ్చుట ఆక్షేపించి, 1920 - వ సంవత్సరమునకును 1930 - వ సంవత్సరమునకును మధ్యలో యూదుల నివాసములను అనేక పర్యాయములు ముట్టడించిరి. అందులో అనేక యూదులు చంపబడిరి.. అటుతరువాత యూదులు హిట్లరు మూలముగా అనేక హింసలకు గురియైరి. అందులో లక్షలకొలదిజనులు తమ ప్రాణములను పోగొట్టుకొనిరి. ఈ రెండు సందర్భములలోను వారు తమ సొంత రక్షణకొరకు సంరక్షణ సంఘములను ఏర్పరచుకొనిరి. 1948 - లో ఇది ఇశ్రాయేలీయుల భద్రతా దళమయ్యెను. ఒక సంవత్సరము లోపుగా, అది అరబీయుల సైన్యములని ఓడించి, అప్పటినుండి ఇప్పటి వరకు, అది ఎవరివలనను ముట్టడివేసి జయింప సాధ్యముగాని సైన్యముగాను, దాని నెధిరించు రాజ్యములన్నిటికిని ఒక బరువైనరాయిగాను ఉన్నది .

3.. దానియేలు ముందుగా చెప్పిన డెబ్బదియవ లేక ఆఖరి వారముయొక్క ముఖ్యమైన సంభవములు వ్రాయుము ?

[i] ఏడు సంవత్సరముల నిబంధన క్రీస్తువిరోధి [అంత్యక్రీస్తు] [చిన్నకొమ్ము] చేత చేయబడును [దాని 7:8; 9:27].

[ii] ఆ వారముయొక్క మధ్యలో, క్రీస్తువిరోధి పరిశుద్ధ స్థలములో "పాడైపోయిన హేయమైన వాటిని ప్రవేశపెట్టి" యూదుల యొక్క ఆరాధనను బలవంతముగా అడ్డగించును.

[iii] క్రీస్తువిరోధి యూదులను హింసించును [II దెస్స 2:4].

[iv] డెబ్బదియవ వారముయొక్క అంతము క్రీస్తువిరోధికి తీర్పును తెచ్చుచున్నది. అదే సమయములో, వెయ్యి సంవత్సరముల పరిపాలన. ప్రారంభమగుటవలన, అది యుగాంతము వరకు ఉండునట్టి నీతిని తెచ్చుచున్నది [దాని 9:24]. డెబ్బదియవ వారము ఇంకను ప్రారంభము కాలేదు.

4. ఇశ్రాయేలీయుల గ్రుడ్డితనమును గూర్చియు, ప్రవచనమును గూర్చియు, అది నెరవేరుటయు వ్రాయుము ?

**ప్రవచనము** : యెషయా 6:9-12; 29:10-14.

**నెరవేరుట** : [రోమా 11:25] - మెస్సీయాయొక్క రాకడను గురించి పరిశుద్ధ గ్రంధములో చెప్పబడియున్న అనేక ప్రవచనములను యూదులు ఎరిగియుండిరి. అయినప్పటికిని, ఈ ప్రవచనములు పూర్ణముగా నెరవేరునట్లుగా యేసు వచ్చినప్పుడు, వారు ఆయనను ద్వేషించి, ఆయనను నిరాకరించిరి. కారణము, ఆయన వారు కోరిన విధముగా

లేక ఎదురుచూచిన విధముగా కనబడలేదు; వారు ఎదురుచూచుచుండిన మెస్సీయాగా వారు ఆయనను చూడలేకపోయిరి. అన్యజనుల ప్రవేశము సంపూర్ణమగువరకు యూదుల యొక్క ఈ గ్రుడ్డితనము ఉండును; అటుతరువాత, తాము పొడిచినవానిని తేరిచూచునట్లుగా వారియొక్క నేత్రములు తెరువబడును.

5 . ఇశ్రాయేలీయుయొక్క మేల్కొలుపును గూర్చిన ప్రవచనమును, అది నెరవేరుటయు వ్రాయుము ?

**ప్రవచనము** : జెకర్యా 12:10..

**నెరవేరుట** [ప్రక 1:7; మత్త 24:29-31] - ఏడు సంవత్సరముల శ్రమల కాలము యొక్క మొదటి మూడున్నర సంవత్సరముల అంతమందు శ్రమల కాలపు హతసాక్షులను సమకూర్చుటకు యేసు మేఘరూఢుడై ప్రత్యక్షమగునప్పుడు, తాము పొడిచిన వానిని తేరిచూచునట్లుగా యూదుల యొక్క నేత్రములు తెరువబడి, ఆయనను తమ మెస్సీయాగా అంగీకరించెదరు. సమస్త గోత్రములవారిమీదను దేవుడు కరుణనొందించు ఆత్మను, విజ్ఞాపనచేయు ఆత్మను కుమ్మరించును. వారు ఆయన కొరకు దు:ఖించెదరు.

6. 1,44,000 యూదులయొక్క శుద్ధీకరణయు, వెయ్యి సంవత్సరముల పరిపాలనలో ఆలయమును మరల పొందుటను గూర్చిన ప్రవచనమును, అది నెలవేరుటయు వ్రాయుము ?

**ప్రవచనము** : జెకర్యా 13:8,9; యెహెజ్కేలు 37:22-28.

**నెరవేరుట** : కరుణనొందించు ఆత్మను, విజ్ఞాపనచేయు ఆత్మ, వీటిద్వారా కలిగిన గ్రహింపువలనను, తాము పొడిచినవానిని దర్శించుటవలనను, ఇద్దరు సాక్షులయొక్క ప్రవచన పరిచర్యవలనను, శ్రమలయొక్క అగ్నివలనను, 1,44,000 యూదులు తమ సమస్త అపవిత్రతలనుండి, హేయమైనవాటినుండి పవిత్రపరచబడి, పరిశుద్ధపరచబడి, దేవుని జనులని పిలువబడుటకు పాత్రులగుచున్నారు. వెయ్యి సంవత్సరముల పరిపాల ప్రారంభ మగునప్పుడు, వారికి ఆరాధన చేయుటకు ఒక ఆలయము ఉండును.దేవుడు వారి మధ్యలో వారి దేవుడుగా నివాసము చేయును.

**IV. <u>వివరించి జవాబులు వ్రాయుము</u> :.**

1. దానియేలు ముందుగా చెప్పిన డెబ్బది వారములను గూర్చిన ప్రవచమును, అది నెరవేరు టయు, డెబ్బదియవ వారముయొక్క ముఖ్యమైన సంభవములను వివరించివ్రాయుము ?

**ప్రవచనము** : దానియేలు 9:24-27

**నెరవేరుట** : "యెరుషలేమును మరల కట్టించవచ్చునని ఆజ్ఞ బయలుదేరిన సమయము మొదలుకొని అభిషక్తుడగు [మెస్సీయా] అధిపతి వచ్చువరకు" [దాని 9:25], లెక్కింపబడిన డెబ్బది వారములను గురించి దానియేలులో మనము చదువుచున్నాము. పట్టణమును దాని ప్రాకారమును తిరిగి కట్టుటకైన చట్టపూర్వకమైన ఆజ్ఞ పరిశుద్ధ గ్రంథములో నెహెమ్యా 2:5,6 -లో వ్రాయబడియున్నది. ఆజ్ఞ బయలుదేరినప్పుడు డెబ్బది వారముల కాలము ఆరంభమై అది ఏడు సంవత్సరముల శ్రమల కాలముతో ముగియును. 69 - వారములు ఒకదాని తరువాత మరియొకటి వరుసగా వచ్చెను. అయితే,యేసుప్రభువు యొక్క రాకడతో ఆరంబ మగు డెబ్బదియవ వారము ఇక రాబోవునదిగాయున్నది. అది 69 - వ వారమునకు తరువాత వెంటనే వచ్చుటలేదు. మనము ఇప్పుడు అరువది తొమ్మిదవ, డెబ్బదియవ వారములకు మధ్యలో నివసించుచున్నాము. మరియొక మాటల చెప్పిన యెడల, అది సంఘముయొక్క కాలమనియు పిలువబడుచున్నది. దానియేలుకు సంఘము యొక్క కాలమును గురించి ఎటువంటి ప్రకటన లేదని తేటగా తెలియుచున్నది.

ఈ ప్రవచనములో ఒక వారము అనునది ఏడు దినములు కాదు, ఏడు సంవత్సరములనే స్పష్టముగా సూచించుచున్నది.

[ఎ] అభిషిక్తుడు [మెస్సీయా] నిర్మూలము చేయబడును - యేసుయొక్క మరణము [మత్త 27:50].

[బి] మరల కట్టబడిన పరిశుద్ధ స్థలము, రాబోవు అధిపతియొక్క ప్రజలచేత నశింపజేయబడును. - హేరోదుయొక్క ఆలయము క్రీ. శ. 70 - లో తీతు కైసరుచేత నశింపజేయబడెను.

**డెబ్బదియవ లేక ఆఖరి వారముయొక్క ముఖ్యమైన సంభవములు :-**

[i] ఏడు సంవత్సరముల నిబంధన క్రీస్తువిరోధి [అంత్యక్రీస్తు] [చిన్నకొమ్ము] చేత చేయబడును [దాని 7:8; 9:27].

[ii] ఆ వారముయొక్క మధ్యలో, క్రీస్తువిరోధి పరిశుద్ధ స్థలములో "పాడైపోయిన హేయమైన వాటిని ప్రవేశపెట్టి" యూదుల యొక్క ఆరాధనను బలవంతముగా అడ్డగించును.

[iii] క్రీస్తువిరోధి యూదులను హింసించును [II దెస్స 2:4].

[iv] డెబ్బదియవ వారముయొక్క అంతము క్రీస్తువిరోధికి తీర్పును తెచ్చుచున్నది అదేసమయములోవెయ్యిసంవత్సరముల పరిపాలన. ప్రారంభమగుటవలన, అది యుగాంతము వరకు ఉండు నట్టి నీతిని తెచ్చుచున్నది. [దాని 9:24]. డెబ్బదియవ వారము ఇంకను ప్రారంభము కాలేదు..

## V. వివరముగాను తేటగాను జవాబులు వ్రాయుము :

1. ఇశ్రాయేలీయులు అక్షరానుసారమైన రాజ్యమును మరల పొందుటను గురించి ప్రవచనములను అవి నెరవేరటను గూర్చి వివరముగా వ్రాయుము ?

   1. **ఇశ్రాయేలీయులు పాలస్తీనాకు తిరిగి వచ్చుట**

      **ప్రవచనము** : యెహెజ్కేలు 11:16,17.

      **నెరవేరుట** : 1919 - వ సంవత్సరము, **బాల్ ఫర్** ప్రకటన ద్వారా యూదులకు పాలస్తీనా మాతృదేశముగా స్థిరపరచబడునని వాగ్ధానము చేయబడెను. రోమా పరిపాలనకు తరువాత యూదులు మరల ఒక దేశముగా అంగీకరింపబడుట ఇదే మొదటి పర్యాయ మగును. .

   2. **ఇశ్రాయేలీయులు జీవముగల దేవుని సైన్యముగా సమకూర్చబడుట**

**ప్రవచన వాక్యము** : యెహెజ్కేలు 37:10,11; జెకర్యా 12:3.

**నెరవేరుట** : అరబీయులు యూదులు వలస వచ్చుట ఆక్షేపించి, 1920 - వ సంవత్సరమునకును 1930- వ సంవత్సరమునకును మధ్యలో యూదుల నివాసములను అనేక పర్యాయములు ముట్టడించిరి. అందులో అనేక యూదులు చంపబడిరి.. అటుతరువాత యూదులు హిట్లరు మూలముగా అనేక హింసలకు గురియైరి. అందులో లక్షలకొలది జనులు తమ ప్రాణములను పోగొట్టుకొనిరి. ఈ రెండు సందర్భములలోను వారు తమ సొంత రక్షణకొరకు సంరక్షణ సంఘములను ఏర్పరచుకొనిరి. 1948 - లో ఇది ఇశ్రాయేలీయుల భద్రతా దళమయ్యెను. ఒక సంవత్సరము లోపుగా, అది అరబీయుల సైన్యములని ఓడించి, అప్పటినుండి ఇప్పటి వరకు, అది ఎవరివలనను ముట్టడిపేసి జయింప సాధ్యముగాని సైన్యము గాను, దాని నెధిరించు రాజ్యములన్నిటికిని ఒక బరువైన రాయిగాను ఉన్నది. .

1967 - లో అరేబియా దేశములకు విరోధముగా జరిగిన ఆరు దినముల యుద్ధములో, ఇశ్రాయేలీయులు వారిని పూర్తిగా ఓడించిరి. దేవుడు ఇశ్రాయేలీయుల కొరకు యుద్ధములో విశేషమైన మహత్కార్యములను చేసెను..

3. **దానియేలు ముందుగా చెప్పిన డెబ్బది వారములు**

**ప్రవచనము** : దానియేలు 9:24-27

**నెరవేరుట** : "యెరుషలేమును మరల కట్టించవచ్చునని ఆజ్ఞ బయలుదేరిన సమయము మొదలుకొని అభిషక్తుడగు [మెస్సీయా] అధిపతి వచ్చువరకు" [దాని 9:25], లెక్కింపబడిన డెబ్బది వారములను గురించి దానియేలులో మనము చదువు చున్నాము. పట్టణమును దాని ప్రాకారమును తిరిగి కట్టుటకైన చట్టపూర్వ కమైన ఆజ్ఞ పరిశుద్ధ గ్రంధములో నెహెమ్యా 2:5,6 -లో వ్రాయబడి యున్నది. ఆజ్ఞ బయలుదేరినప్పుడు డెబ్బది వారముల కాలము ఆరంభమై అది ఏడు సంవత్సర ముల శ్రమల కాలముతో ముగియును. 69 - వారములు ఒకదాని తరువాత మరి యొకటి వరుసగా వచ్చెను. అయితే, యేసుప్రభువుయొక్క రాకడతో ఆరంబమగు డెబ్బదియవ వారము ఇక రాబోవునదిగాయున్నది. అది 69 - వ వారమునకు తరువాత వెంటనే వచ్చుటలేదు. మనముఇప్పుడు అరువది తొమ్మిదవ డెబ్బదియవ వారములకు మధ్యలో నివసించుచున్నాము. మరియొక మాటలో చెప్పినయెడల, అది సంఘముయొక్క కాలమనియు పిలువబడుచున్నది.

దానియేలుకు సంఘు ముయొక్క కాలమును గురించి ఎటువంటి ప్రకటన లేదని తేటగా తెలియు చున్నది. ఈ ప్రవచనములో ఒక వారము అనునది ఏడు దినములు కాదు, ఏడు సంవత్సర ములనే స్పష్టముగా సూచించుచున్నది.

[ఎ] అభిషిక్తుడు [మెస్సీయా] నిర్మూలము చేయబడును - యేసుయొక్క మరణము [మత్త 27:50].

[బి] మరల కట్టబడిన పరిశుద్ధ స్థలము, రాబోవు అధిపతియొక్క ప్రజలచేత నశింపజేయబడును. - హేరోదుయొక్క ఆలయము క్రీ. శ. 70 - లో తీతు కైసరుచేత నశింపజేయబడెను.

**<u>డెబ్బదియవ లేక ఆఖరి వారముయొక్క ముఖ్యమైన సంభవములు</u> :-**

[i] ఏడు సంవత్సరముల నిబంధన క్రీస్తువిరోధి [అంత్యక్రీస్తు] [చిన్నకొమ్ము] చేత చేయబడును [దాని 7:8; 9:27].

[ii] ఆ వారముయొక్క మధ్యలో, క్రీస్తువిరోధి పరిశుద్ధ స్థలములో "పాడైపోయిన హేయమైన వాటిని ప్రవేశపెట్టి" యూదుల యొక్క ఆరాధనను బలవంతముగా అడ్డగించును.

[iii] క్రీస్తువిరోధి యూదులను హింసించును [II దెస్స 2:4].

[iv] డెబ్బదియవ వారముయొక్క అంతము క్రీస్తువిరోధికి తీర్పును తెచ్చుచున్నది అదేసమయములో వెయ్యిసంవత్సరముల పరిపాలన. ప్రారంభమగుటవలన, అది యుగాంతము వరకు ఉండునట్టి నీతిని తెచ్చుచున్నది. [దాని 9:24].

డెబ్బదియవ వారము ఇంకను ప్రారంభము కాలేదు..

4. **<u>పండ్రెండు గోత్రములు ఒకే రాజ్యమగుట</u>** :

**ప్రవచనము** : యెహెజ్కేలు 37:15-23

**నెరవేరుట** : చెదరిపోయిన గోత్రములలో పది గోత్రముల వారు నశించిపోయిరని సాదారణముగా నమ్మబడుచున్నది. అయితే. అష్షూరీయుల చెఅలోనికి పోయిన గోత్రములవారు, బాల్ ఫర్ ప్రకటనతో యూదా, బెన్యామీను మొదలైన రెండు గోత్రములతోను తిరిగి వచ్చుటకు ప్రారంభించిరి. ఈ విధముగా యూదులందరును, ఇశ్రాయేలు అను ఒకే స్వాతంత్ర్యదేశమయిరి..

**[బి]** **<u>ఇశ్రాయేలీయుల ఆత్మీయ ఉజ్జీవము</u> :**

1. **<u>వారియొక్క గ్రుడ్డితనము</u> :**

**ప్రవచనము** : యెషయా 6:9-12; 29:10-14.

**నెరవేరుట** : [రోమా 11:25] - మెస్సీయాయొక్క రాకడను గురించి పరిశుద్ధ గ్రంధములో చెప్పబడియున్న అనేక ప్రవచనములను యూదులు ఎరిగియుండిరి. అయినప్పటికిని, ఈ ప్రవచనములు పూర్ణముగా నెరవేరునట్లుగా యేసు వచ్చినప్పుడు, వారు ఆయనను ద్వేషించి, ఆయనను నిరాకరించిరి. కారణము, ఆయన వారు కోరిన విధముగా లేక ఎదురుచూచిన విధముగా కనబడలేదు; వారు ఎదురుచూచుచుండిన మెస్సీయాగా వారు ఆయనను ఛూడలేకపోయిరి. అన్య జనుల ప్రవేశము సంపూర్ణమగువరకు యూదులయొక్క ఈ గ్రుడ్డితనము ఉండును; అటుతరువాత, తాము పొడిచినవానిని తేరిచూచునట్లుగా వారియొక్క నేత్రములు తెరువబడును .

2. **<u>మేల్కొలుపు</u>**

**ప్రవచనము** : జెకర్యా 12:10..

**నెరవేరుట** [ప్రక 1:7; మత్త 24:29-31] - ఏడు సంవత్సరముల శ్రమల కాలము యొక్క మొదటి మూడున్నర సంవత్సరముల అంతమందు శ్రమల కాలపు హత సాక్షులను సమకూర్చుటకు యేసు మేఘరూడుడై ప్రత్యక్షమగునప్పుడు, తాము పొడిచిన వానిని తేరిచూచునట్లుగా యూదుల యొక్క నేత్రములు తెరువబడి, ఆయనను తమ మెస్సీయాగా అంగీకరించెదరు. సమస్త గోత్రముల వారిమీదను దేవుడు కరుణనొందించు ఆత్మను, విజ్ఞాపనచేయు ఆత్మను కుమ్మరించును. వారు ఆయన కొరకు దు:ఖించెదరు.

3. **<u>1,44,000 యూదులయొక్క శుద్ధీకరణయు, వెయ్యి సంవత్సరముల పరిపాలనలో ఆయనను మరల పొందుటయు</u>**

:**ప్రవచనము** : జెకర్యా 13:8,9; యెహెజ్కేలు 37:22-28.

**నెరవేరుట** : కరుణనొందించు ఆత్మను, విజ్ఞాపనచేయు ఆత్మ, వీటిద్వారా కలిగిన గ్రహింపువలనను, తాము పొడిచినవానిని దర్శించుటవలనను, ఇద్దరు సాక్షుల యొక్క ప్రవచన పరిచర్యవలనను, శ్రమలయొక్క అగ్నివలనను, 1,44,000 యూదులు తమ సమస్త అపవిత్రతలనుండి, హేయమైనవాటినుండి పవిత్రపరచబడి, పరిశుద్ధపరచబడి, దేవుని జనులని పిలువబడుటకు పాత్రులగుచున్నారు. వెయ్యి

సంవత్సరముల పరిపాలన ప్రారంభమగునప్పుడు, వారికి ఆరాధన చేయుటకు ఒక ఆలయము ఉండును. దేవుడు వారి మధ్యలో వారి దేవుడుగా నివాసము చేయును.

VI. <u>నీతిబోధ</u> :- **ఇశ్రాయేలీయులను గూర్చిన ప్రవచనములన్నియు దేవుడు నెరవేర్చుచున్నారు. ఆయన మనకనుగ్రహించిన వాగ్ధానము లన్నియు క్రీస్తుయేసునందు అవును అనియు ఆమెన్ అనియు ఉన్నవి. కాబట్టి, మనము విశ్వాసముచేతను, ఓర్పుచేతను దేవుని వాగ్ధానములను స్వతంత్రించుకొనువారిని వెంబడించెదముగాక.**

\- - - - -